Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 7 Issue No :7 | గురువారం Thursday | డిసెంబర్ 4, 2025 4 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# విద్యుత్ ఛార్జీలు పెంచబోం



## » గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు

- » ఖజానా ఖాళీ చేశారు » వ్యవసాయం లాభసాటికి పంచసూత్రాలు
- » ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి
- » వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి
- » అంతర పంటలతో అధిక ఆదాయం
- » రైతన్నా..మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2 లో

ప్రజాభూమి, ప్రతినిధి,నల్లజర్ల : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అంతకముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే

# నష్టపోతాయి

### • జైశంకర్ హెచ్చరిక

» అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్ » ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య » నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్

ఢిల్లీ : పశ్చిమ దేశాల లోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు.



చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు,

2 పేజీలో..



## ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, జవాను మృతి

బీజాపూర్ : అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాలయ్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

- మిగతా 2లో..

## నామినేటెడ్ పదవుల భర్తీపై పవన్

# కీలక సూచనలు



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. తాజాగా మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు.

జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

2 లో

## డిప్యూటీ సీఎంగా మీకు

# ఇది సబబు కాదు

### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల నష్టానికి "తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది" అని చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తాజాగా పవన్ వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతాయని, ఉప ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతారాహిత్యాన్ని చూపుతున్నాయని పేర్కొన్నారు.



⏭ వివరాలు 2లో..




## ప్రతిపక్షాల ఆందోళనలతో

# సంచార్ సాథీ పై కేంద్రం 'యూటర్న్'

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల ఆందోళనలతో 'సంచార్ సాథీ' యాప్‌పై కేంద్రం వెనక్కి తగ్గింది. అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. టెలికాం భద్రతకు ముప్పు కలిగించే నకిలీ లేదా తప్పుడు ఐఎంఇఐ నెంబర్‌లతో కూడిన హ్యాండ్‌సెట్‌ల గురించి వెల్లడిస్తూ..

2 పేజీలో..


## ముఖ్యమంత్రిపై కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ

# చరిత్రలోనే లేదు

### చంద్రబాబుపై బొత్స విమర్శలు

» జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్న బొత్స » ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించామని వెల్లడి » సీఎంపై కేసుల ఉపసంహరణపై గవర్నర్‌కు, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్న బొత్స

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై శాసనమండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో ఐదు ఇప్పటికే పనిచేస్తున్నాయని బొత్స గుర్తుచేశారు.



## పైలెట్ల కొరతతో

# పలు ఇండిగో విమానాలు రద్దు

ముంబయి : పైలెట్ల కొరతతో పలు ఇండిగో విమానాలు రద్దయ్యాయి. మరికొన్ని విమానాలు ఏడుగంటలకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. క్యాబిన్ సిబ్బంది హాజరుకాకపోవడంతో బుధవారం పరిస్థితి మరింత తీవ్రమైనట్లు ఇండిగో ఒక ప్రకటనలో తెలిపింది. నవంబర్ 1 నుండి అమల్లోకి వచ్చిన కఠినమైన విశ్రాంతి మరియు విధుల నిబంధనలను పూర్తిగా అమలు చేయడంతో పైలెట్ల కొరత ఏర్పడినట్లు సమాచారం.

- మిగతా 2లో..

## రైతులు దేశానికి

# వెన్నుముక

» ఎన్డీయే ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత » రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది » కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హోం మంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి,యస్ రాయవరం: రైతన్న మీకోసం-రైతు వారోత్సవాలలో భాగంగా హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం యస్ రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలు, అవసరాలు, సాగు పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా అధికారులతో మంత్రి అనిత చర్చించారు. గ్రామంలో ఏర్పా టు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, అధికారులు హోం మంత్రిని ఘనంగా సన్మానించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకని పేర్కొన్నారు. రైతులకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వాలి అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

2 పేజీలో..

# విద్యుత్ ఛార్జీలు పెంచబోం

'వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి**

మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. తెలంగాణలో 60 శాతం సర్వీస్ సెక్టార్ ఉంది. అక్కడ వ్యవసాయంలో వచ్చే ఆదాయం 14 శాతంగా ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు మన రాష్ట్ర %+ూణ్ణూ% లో 34 శాతం వాటా కలిగి ఉన్నాయి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200 టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదని సీఎం అన్నారు.

**కృష్ణా-గోదావరి అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు**

భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం రైట్ కెనాల్ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే కారణం. కరువు ఎక్కువగా ఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు ఉంది. 700 టీఎంసీల వరకూ భూగర్భ జలాలు ఉన్నాయి. 20 లక్షల పంప్ సెట్లు ఉన్నాయి. సాగు, తాగుతో పాటు పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం**

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తాం. యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఆనాడు పామాయిల్ సాగును ఎన్టీఆర్ ప్రోత్సహించారు.

సాగు కోసం మొదటిసారిగా మలేషియా నుంచి మొక్కలు తెప్పించారు. నేడు ప్రపంచీకరణతో మొత్తం మారింది. ఎక్కడో ఉక్రెయిన్ లో జరిగిన యుద్ధం మన పంటలపై ప్రభావం చూపుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు కోపం వస్తే మన రొయ్యి ఎగిరిపోయే పరిస్థితి వచ్చింది. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటే ఖర్చు పెరిగిపోతుంది. చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు పురుగు పట్టకుండా కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం పదిలం**

టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్ కు వెళితే ఆదాయం పెరుగుతుంది. నియోజకవర్గానికి ఒక ఎంఎస్ ఎంఈ పార్కు పెడుతున్నాం. రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారునికి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాం. నేడు రైస్ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలి. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తున్నాం. సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయి. ఎడారిలో పండే ఖర్జూరాలనూ వాళ్లు పండిస్తున్నారు. కాఫీ నుంచి కోకో వరకు, బత్తాయి నుంచి బొప్పాయి వరకు, పట్టు నుంచి పసుపు వరకు...పామాయిల్ నుంచి శనగ వరకు, అగ్రికల్చర్ నుంచి ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వరకు....మన దగ్గర పండని పంటలేదు, మన దగ్గర దొరకని ఫలం లేదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలి. డైరీ, పౌల్ట్రీ...మీట్ లో రూ.2 లక్షల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. హార్టికల్చర్ లో రూ.లక్షా 85 వేల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. చేపలు, రొయ్యల సాగుతో రూ.లక్షా 45 వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కేవలం రూ.50 వేల ఆదాయమే వస్తుంది. ఒకప్పుడు అరకు కాఫీ ఎవరికీ పెద్దగా తెలీదు. మనం ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీ రైతు తెలివైనవాడు. నీళ్లు ఎక్కడుంటే అక్కడ మన రైతు ఉంటారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు ఆఫ్రికా వంటి దేశాల్లోనూ వ్యవసాయం చేస్తున్నారని సీఎం అన్నారు.

**గత పాలకులు ఖజానా ఖాళీ చేశారు**

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో మనం చూశాం. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. ఖజానా ఖాళీ చేశాడు. కనీసం అప్పు దొరకని పరిస్థితి. తాము దక్కించుకోవాల్సిన భూమిని దక్కించుకోలేకపోతే... ఆ భూములను లిటిగేషన్లో పెట్టేవారు. అలాంటి భూములను 22-ఎ జాబితాలో చేర్చే వారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అద్భుత విజయం అందించారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం. సూపర్ సిక్స్ తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పౌర సేవలు అందిస్తున్నాం. కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నాం. వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే ప్రాజెక్టును తీసుకొచ్చామని సీఎం తెలిపారు.

**విమర్శలు సహజమే**

పాలనలో సంస్కరణలు తీసుకొస్తున్న క్రమంలో అడ్డంకులు సహజం. నాడు నేను ఐటీని ప్రోత్సహించినప్పుడు విమర్శలు చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు హేళన చేశారు. కానీ నేడు వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు కట్టుబడి ఉన్నాం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సంపాదకీయం

### ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమీలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పలకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టంచేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనుల ందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

# డిప్యూటీ సీఎంగా మీకు ఇది సబబు కాదు



పవన్ కళ్యాణ్ వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.
అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్లీ ప్రాంతీయ విద్వేషాలను నింపే ప్రయత్నం అంగీకారయోగ్యం కాదని ఆమె అన్నారు. సముద్రం నుంచి పైకివస్తున్న ఉప్పునీటి ప్రవాహం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడం, దీర్ఘకాలిక శ్రద్ధ లేకపోవడం వల్ల లక్షల సంఖ్యలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని ఆమె ఆరోపించారు. అయితే, ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదు అన్నారు. కొబ్బరి రైతులకు వెంటనే ఉపశమనం కల్పించాలి. కోనసీమ రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని.. ఉప్పునీటి ముప్పును నివారించేందుకు అత్యవసర చర్యలు తీసుకోవాలి. ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలి. రూ.3,500 కోట్లు కేటాయించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కోనసీమ కొబ్బరి చెట్లపై కూటమి ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి అని షర్మిల పేర్కొన్నారు.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.
గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, జవాను మృతి

రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా ( కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్ ) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

## నామినేటెడ్ పదవుల భర్తీపై పవన్ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి



పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశం చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

## ముఖ్యమంత్రిపై కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదు

మొదటి పేజీ తరువాయి



ఇప్పుడు ఆ కాలేజీలను పీపీపీ మోడల్‌లో ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించామని, త్వరలోనే గవర్నర్‌ను కలిసి వాటిని అందజేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి తనపై ఉన్న కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదని బొత్స అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసుల నుంచి బయటపడటం సరికాదని, నిజాయతీపరుడైతే కోర్టుల ద్వారా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ విషయంపై గవర్నర్, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపోరాటానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. ఇటీవల వచ్చిన తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని బొత్స మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా రైతులకు గిట్టుబాటు ధర లభించదని, ఎరువుల కొరత ఏర్పడుతుందని విమర్శించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడి అప్పుల్లో మాత్రం ముందుందని ఆరోపించారు. పవన్ కల్యాణ్ 15 ఏళ్లు కలిసి ఉండాలని కోరుకుంటే సరిపోదని, ప్రజలు కోరుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి 15 నెలలు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదని బొత్స వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని దండగ అనే చంద్రబాబుతో రైతులకు మేలు జరగదని, ఆయన సూట్‌బూట్ ధనవంతులకే ప్రాధాన్యతనిస్తారని ఆరోపించారు.

## పైలెట్ల కొరతతో పలు ఇండిగో విమానాలు రద్దు

పైలెట్‌లను సిక్‌లీవ్‌ల నుండి త్వరగా విధుల్లోకి చేరాలని, ఇతరులను వారి ప్రివిలేజ్ లీవ్‌లను వదులుకోవాలని ఇండిగో కార్యకలాపాల బృందం గత కొన్ని వారాలుగా సిబ్బందిపై ఒత్తిడి తెస్తోంది. డిసెంబర్ 2న ఎయిర్‌లైన్ విమానాల్లో 35శాతం మాత్రమే సకాలంలో నడిచాయని, డిసెంబర్ 1న 49.5శాతం సకాలంలో నడిచినట్లు ప్రభుత్వ డేటా వెల్లడించింది. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ముంబయి-మాల్దీవుల సర్వీస్‌తో సహా అనేక విమానాలు ఆలస్యమయ్యాయని ఇండిగో పేర్కొంది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో వరుసగా రెండవ రోజు అనేక ఇండిగో విమానాలు రద్దయ్యాయి. హైదరాబాద్‌లో సుమారు 19 ఇండిగో విమానాలు రద్దు చేయబడ్డాయి.

## ప్రతిపక్షాల ఆందోళనలతో సంచార్ సాథీ పై కేంద్రం 'యూటర్న్'

2026 మార్చి నుండి ఫోన్ తయారీ దారులు అన్ని పరికరాల్లో సైబర్ సెక్యూరిటీ యాప్‌ను ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్ల శాఖ (డిఒటి) సోమవారం ఆదేశాన్ని జారీ చేసిన సంగతి తెలిసిందే.గోప్యత, నిఘా సమస్యలపై ప్రతిపక్షాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి ప్రీ ఇన్‌స్టాలేషన్ అవసరాన్ని ఇకపై అమలు చేయబోమని ప్రకటించింది. "సంచార్ సాథీకి పెరుగుతున్న ఆమోదం దృష్ట్యా, మొబైల్ తయారీదారులకు ప్రీ-ఇన్‌స్టాలేషన్‌ను తప్పనిసరి చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది" అని ప్రకటనలో పేర్కొంది.



## రైతులు దేశానికి వెన్నుముక

రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఏడాదిలో కనీసం 50 శాతం సేంద్రీయ వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమలపాకుల రైతులకు అధికంగా నష్టపరిహారం అందజేశామని గుర్తు చేశారు. తరువాత బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా మహిళా సహకార సంఘ సభ్యులకు రూ. 2,54,000 చెక్కును హోం మంత్రి అనిత అందజేశారు.



ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
గురువారం, డిసెంబరు 04, 2025


# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి..

## - అధికారులతో జేసీ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ బుధవారం విజయవాడ రూరల్ నున్నలో పర్యటి ంచారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు మద్దతుధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని.. దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. వాతావరణం మబ్బు పట్టి ఉన్నందున కల్లాల్లో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలుతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ స్థానిక చౌక ధరల దుకాణాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరుకుల పంపిణీ రికార్డులను పరిశీలించారు.



నేలకోట గ్రామంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

### మంత్రి సత్య కుమార్ ఆశీస్సులతో 225 మందికి ఆరోగ్య సేవలు

### నేలకోటలో వైదేహి హాస్పిటల్-సంస్కృతి సేవా సమితి సంయుక్త వైద్య శిబిరం



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మండలం, నేలకోట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మరియు బెంగళూరు వైట్‌ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయగా, మొత్తం 225 మంది—మహిళలు 110 మంది, పురుషులు 115 మంది—ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ నిపుణ వైద్యుల ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె వ్యాధులు, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు–ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. తదితర విభాగాలకు చెందిన వైద్య సేవలు అందించడమే కాకుండా ఈసీజీ, ఎకో, బిపి, ఆర్ బి ఎస్ వంటి అనేక పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రజలకు అందించిన వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ— .... ఆరోగ్యం ప్రతి



కుటుంబానికి మౌలిక హక్కు. వైద్య సేవలు ఖరీదవుతున్న ఈ కాలంలో పేదవారు చికిత్స భారాన్ని తెగనే భరించలేక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని మార్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పనిచేస్తున్నారు. ఆయన ఆదేశాల మేరకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను గ్రామాల్లోనే ఉచితంగా అందించడం ఈ సంస్కృతి సేవా సమితి యొక్క ప్రత్యేకత అని అన్నారు. పేదరికం, అవగాహన లోపం, చికిత్సకు అధిక వ్యయం వంటి సమస్యల వల్ల గ్రామీణ ప్రజలు అవసరమైన సమయంలో వైద్యం తీసుకోలేకపోతున్నారని, అటువంటి కుటుంబాలకు సేవలను వారి వద్దకే తీసుకెళ్లాలన్న ఆలోచనతోనే నేలకోట గ్రామంలో ఈ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంస్కృతి సేవా సమితి మరియు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎంతో సంయుక్తతతో పనిచేసి ప్రజలకు గొప్ప సేవ అందించారని అభినందించారు. అలాగే, ఈ శిబిరంలో చికిత్స అవసరమయ్యే రోగులకు డా.ఎన్.టి.ఆర్. ఆరోగ్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ – పి ఎం జె ఏ వై పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు, వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని హరీష్ బాబు వివరించారు. గ్రామీణ ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి వైద్య శిబిరాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం ఆరోగ్య పరంగా మరింత బలోపేతంగా మారుతోందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివమ్మ, ఎం.ఎల్.హెచ్ పి పుష్పలత, ఏఎన్ఎం హేమలత, ఆశా వర్కర్లు, వైదేహి హాస్పిటల్ లోకేష్ భరణి బృందం, సచివాలయ సిబ్బంది, బీజేపీ మండల అధ్యక్షులు చంద్ర, నేలకోట రాము, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, దర్శనముల ధనుంజయ, అదెప్ప, భక్తవత్సలా నాయుడు, నడిమిగడపల్లి నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలు వేగవంతం కోసం కౌంటింగ్ యంత్రాలు

## -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో సేవలను సులభతరం, వేగవంతం చేయడానికి కోసం కరెన్సీ కౌంటింగ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. వారం ఎందుకు సంబంధించిన కౌంటింగ్ యంత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ రెవెన్యూ, ఖజానా విభాగాల్లో కౌంటింగ్ మిషన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పురపాలక సంఘంలో నూతనంగా డబ్బులు లెక్కించే యంత్రాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. చేశారు. పట్టణవాసులు ప్రతిరోజు చెల్లించాల్సిన ఇంటి, నీటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులతో పాటు పురపాలక సంఘ ఆధీనంలో ఉన్న వాణిజ్య భవనాల అద్దెలు చెల్లించడానికి వస్తున్న వారికి మెరుగైన సేవలు అందించడానికి సాధ్యమవుతుందన్నారు. దీంతోపాటు నకిలీ నోట్ల గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు వేగంగా సేవలందించాలన్న ఉద్దేశంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు కమిషనర్ వివరించారు.

# వైకాపా బలోపేతానికి ఐక్యంగా కృషి చేద్దాం

## -కోటి సంతకాల పుస్తకాలను అందజేసిన ఇన్చార్జిలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేద్దామని ఆ పార్టీ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. బుధవారం వివిధ వార్డులకు చెందిన ఇన్చార్జులు కోటి సంతకాల పుస్తకాలను పార్టీ కార్యాలయంలో వేణురెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేసేందుకు చేస్తున్న చర్యలను తిప్పికొట్టేందుకు వైకాపా అధిష్టానం పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందన్నారు.

హిందూపురం నియోజకవర్గంలో ఈ కోటి సంతకాల సేకరణ ఎంతో విజయవంతమైందన్నారు. ఈ మేరకు పట్టణంలోని 32వ వార్డుకు సంబంధించి కోటి సంతకాల పుస్తకాలను అందించారు. అలాగే 3, 7, 31వ వార్డులకు సంబంధించి కౌన్సిలర్ మహేష్ గౌడ్, వార్డు ఇంచార్జ్ లు అయూబ్ బేగ్, శ్రీరాములు తదితర నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల పుస్తకాలను వేణు రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదు!

## పులమతి ఉన్నత పాఠశాలలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి

ఆత్మ విశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి సుబ్బారావు పేర్కొన్నారు. ఎంతో మంది దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలిచారన్నారు. బుధవారం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, బాబా విద్యా అకాడమీ నిర్వాహకులు పఠాన్ బాబాధిన్ అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా హెచ్ఎం మాట్లాడుతూ, దివ్యాంగులు మానసికంగా కృంగి పోకుండా పోకుండా మనోధైర్యం, ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని, ప్రభుత్వాలు కూడా ఎన్నో పథకాలు అమలు పరుస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటా తమకు ఇష్టమైన రంగంలో రాణించి ఆదర్శం కావాలని సూచించారు. సదరన్ సర్టిఫికెట్ యొక్క ప్రాధాన్యత గురించి బాబా వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు చేసిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# గుత్తేదారులు వేగవంతంగా అభివృద్ధి పనులు చేయాలి

## -నాణ్యతలో రాజీ పడవద్దు

## -బిల్లుల విషయంలో పూర్తి సహకారంమున్సిపల్ చైర్మన్, కమిషనర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ రకాలుగా నిధులు మంజూరు చేయించారని, ఆ నిధులతో సక్రమంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గుత్తేదారులకు సూచించారు. బుధవారం గుత్తేదారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో ప్రజలకు అవసరమైన రహదారులు, కాలువ నిర్మాణంలో పనులు వేగవంతంగా చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల 15 ఆర్థిక సంఘం నుండి రూ.2 కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ రూ.2 కోట్లు, ఇతర సాధారణ నిధులతో పాటు రెండవ విడత లో 15 ఆర్థిక సంధించిన మరో రూ.2 కోట్లు అదనంగా రానున్నట్లు చెప్పారు. ఆయా పనులను త్వరరితన పూర్తి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇటీవల ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేకంగా మంజూరు చేయించిన రూ. 15 కోట్ల పనులు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా గుత్తేదారులు మాట్లాడుతూ, ఇప్పటికే తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో ఉన్నతాధికారుల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని, వారి సమస్యలు లేవనెత్తారు. శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి పూర్తిగా న్యాయం చేస్తామని, ఇప్పటికే చాలా ఆలస్యమైనాయని, పనులు వెంటనే చేపట్టాలని గుత్తేదారులు ను చైర్మన్, కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, ఇంజనీర్లు వాణి, మదన్, లోకేష్, శంకర్, రాజేంద్ర మున్సిపల్ కాంట్రాక్టర్లు వైసి ప్రభాకర్, రంగనాథ్, చంద్రశేఖర్, బాలాజీ, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బ మండలంలో "రైతన్నా మీకోసం" బాటలో విప్లవాత్మక అడుగులు

## జొన్నలకొత్తపల్లిలో జోరుగా ప్రత్యేక వర్క్‌షాప్

ప్రజాభూమి, ముదిగుబ్బ

రైతు సమస్యల్ని వారి ఇంటి ముందే విని పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమం ముదిగుబ్బ మండలంలో వేగంగా సాగింది. నవంబర్ 24 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు పంట పొలాలను సందర్శిస్తూ రైతుల కష్టాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. సమస్యలు తక్షణ నమోదు...24 నుండి 29 వరకు అధికార యంత్రాంగం గ్రామాలే ప్రధాన కార్యాలయాలుగా మారాయి. పంట నష్టం, సాగునీటి కొరత, మార్కెట్ ఎంఎస్పి సమస్యలు, బీమా ఇబ్బందులు, సబ్సిడీల ఆలస్యం... రైతులు ఏం చెప్పిన అక్కడే (సైట్‌లోనే) ఫిర్యాదులు నమోదు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఈ పర్యటనలు రైతుల్లో నమ్మకాన్ని పెంచాయి.జొన్నలకొత్తపల్లిలో ప్రత్యేక వర్క్‌షాప్... బుధవారం జొన్నలకొత్తపల్లి రైతు సేవా కేంద్రం చర్చలతో సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమణప్ప, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి, నాయకులు కొలసాని చంద్ర, నాగిరెడ్డి, జానీతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అదే విధంగా మొలక వేమల సచివాలయంలో బండి మల్లికార్జున, గుత్తా సురేందర్ నాయుడు, మదాసు గంగాధర నేతృత్వంలో జరిగిన సమీక్షలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మండలంలోని 21 సచివాలయాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ, హార్టికల్చర్, బీమా, ఇరిగేషన్ శాఖాల సహాయకులు కూటమి నాయకులతో కలిసి రైతులకు సేవలు అందించారు.వర్క్‌షాప్‌లో వ్యవసాయ వ్యక్తిగత ఫిర్యాదుల పరిష్కారం, సాగునీటి కేటాయింపు, మోటార్ కనెక్షన్లుపంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు, అగ్రిటెక్ వినియోగ మార్గాలు, మైక్రో ఇరిగేషన్, నీటి సంరక్షణపై స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు రైతులకు వివరించారు. ప్రతి ఫిర్యాదును డిజిటల్‌గా నమోదు చేసి సంబంధిత విభాగాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు."రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా 17 లక్షల మంది రైతులు, 46.50 లక్షల ఎకరాల సాగుభూమి ప్రయోజనం పొందనుంది" అని తుమ్మల మనోహర్ వెల్లడించారు. వ్యవసాయ అధికారి రవీంద్ర మాట్లాడుతూ "గ్రామ స్థాయిలో సమస్యలు గుర్తించి శాశ్వత పరిష్కారాలు తీసుకురావడమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.వ్యవసాయ అధికారులు చెబుతున్నదేమిటంటే...పంట యాజమాన్యం, నీటి వినియోగం, ఆధునిక సాంకేతికత, మార్కెట్ వ్యవస్థ... ప్రతి అంశంలో రైతుల్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు.






# సాగు సిరులకు పంచసూత్రాలు..

- **ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి**
- **పంట మార్పిడి, ఉద్యాన పంటలపై దృష్టిపెట్టండి**
- **సాంకేతికతనూ వ్యవసాయ పనులకు జోడించండి**
- **అన్నదాతలతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని.. రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం నందిగామ మండలం, ఐతవరంలోని రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతుసేవా కేంద్రంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రి టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పల్లె పాలనలో.. సంస్కరణలు

## – అనంతపురం జిల్లాలో మూడు డిడిఓ కార్యాలయాలు

## – నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతులమీదుగా పర్చువల్ గా ఈ డిడిఓ కార్యాలయాల ప్రారంభోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి,గుంతకల్లు:

గ్రామ పాలనలో కీలకపాత్ర వహించే పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుంది. ఇందుకు అవసరమైన సంస్కరణలపై దృష్టి సారించింది. గ్రామపంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు అమలుతో పాటు నిరంతర పర్యవేక్షణకు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) వ్యవస్థను తీసుకొచ్చింది. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియను జిల్లా పరిషత్ అధికారులు దాదాపు పూర్తి చేశారు. డిడిఓ కార్యాలయాల ద్వారా గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, డ్వామా, డిఆర్ డిఎ, హౌసింగ్ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించనున్నారు. పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ కీలక పాత్ర పోషించనున్నాయి. అభివృద్ధికి సంబంధించి అన్ని పనులు చేయనున్నాయి.

**అదనపు విభాగాలు:**

డిడిఓ కార్యాలయ పరిధిలోనే డివిజనల్ పంచాయతీ అధికారి (డివిఎల్ డిఓ), డ్వా మా ఏపీడి విభాగాలు పనిచేస్తాయి. కార్యాలయ పాలనా వ్యవహారాలు చూసేందుకు సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ సహాయకులు, అటెండర్ పోస్టులను కేటాయించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ హోదా కలిగిన డిడిఓ లకు ప్రత్యేక అధికారాలు అప్పగిస్తారు.

**ఎక్కడెక్కడ ఏర్పాటంటే:**

అనంతపురం జిల్లాలో అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఈ డి డి ఓ కార్యాలయాలను ఏర్పాటు చేశారు.

**నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పర్చువల్ గా ప్రారంభోత్సవం:**

కూటమి ప్రభుత్వం పంచాయతీ పాలనలో సంస్కరణలు తేవడంలో భాగంగా రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో డిడిఓ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ నెల 4వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఈ డిడిఓ కార్యాలయాలను పర్చువల్ గా ప్రారంభిస్తున్నారు.

**ప్రజలకు ఉత్తమ సేవలు:**

కూటమి ప్రభుత్వం డిడిఓ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపడుతోందని గుంతకల్లు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి (డిడిఓ) విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లా డారు. ఈ డిడిఓ కార్యాలయాలు పంచాయతీల పాలనలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.

# రైతు సేవలో రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాభూమి, లేపాక్షి :



రైతుల అభివృద్ధి కోసమే రైతన్న మీకోసం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరిగిందని కొండూరు తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ తిరుమలేష్ మాజీ సర్పంచ్ శివప్పలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలతో పాటు డిమాండ్ ఉన్న పంటలు పండించాలన్నారు. అందుకు రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు సహకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్ధ లింగప్ప, వెంకటేశులు, అనిల్ కుమార్, ఉదయ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ల్యాబ్ టెక్నీషియల్ సమీక్ష సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ పి జె అమృతం అన్నారు. బుధవారం ఏలూరు వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి పిజి అమృతం మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు రోగులపట్ల ప్రేమతోనూ మర్యాదతో వ్యవహరించాలని, సమయానికి విధులకు హాజరై ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర చాలా కీలకమని వారు చేసే పరీక్షల ద్వారా రోగి ఏ వ్యాధితో బాధపడుతున్నాడో గుర్తించవచ్చునని తెలియజేశారు. ల్యాబ్ టెక్నీషియన్స్ అంకిత భావంతో పనిచేసి ప్రాథమిక ఆరోగ్యంద్రాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎక్కువ



రక్త, మూత్ర పరీక్ష చేసి రోగులకు ఉత్తమ సేవలు అందించాలని, సూచించారు. అలాగే బోదకాలు వ్యాధి నివారణ నిమిత్తం రాత్రిపూట రక్త పరీక్షలు నిర్వహించాలని నిర్దేశించిన లక్ష్యాలలో పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్క్రాబ్ టైపస్ వ్యాధి లేదని ఎవరైనా దురద దద్దుర్లు జ్వరం ఇతర సమస్యలతో బాధపడుతుంటే అశ్రద్ధ చేయకుండా వైద్యుల సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారి పి ఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ రోగుల పట్ల ప్రేమానురాగాలను చూపించాలని పరీక్షలో అశ్రద్ధ చూపించకుండా ఖచ్చితమైన పరీక్షలు నిర్వహించి ఖచ్చితమైన రిజల్ట్ ఇవ్వాలని అప్పుడే రోగి భయపడకుండా ధైర్యంగా ఉండగలుగుతాడని, ల్యా బ్ టెక్నీషియన్స్ రోగులను భయపెట్టకుండా ధైర్యపరచాలని ,మలేరియా డెంగు నిర్మూలనలో ల్యాబ్ టెక్నీషియన్ పాత్ర చాలా కీలకమని కాబట్టి డెంగ్యూ మలేరియా పరీక్షలు ఎక్కువగా చేసి లక్ష్యాలను చేరుకోవాలని ఫైలేరియా నిర్మూల నిమిత్తం ప్రతి ఒక్కరు బోదకాలు పరీక్ష నిర్వహించాలని సూచించారు. బోదకాలు పరీక్ష నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ గంగాభవాని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు పందిరి శ్రీనివాసరావు హెల్త్ సూపర్వైజర్ , హెల్త్ అసిస్టెంట్స్,. ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు

## పెదపాడు హైస్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలంజిల్లా పరిషత్ హై స్కూల్, పెదపాడు లో గల భవిత కేంద్రం నందు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల విజయ కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్య కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మండల పరిధిలో గల ఆయా పాఠశాలల్లో నమోదు కాబడిన ఉన్న దివ్యాంగులు అందరూ, ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అందించబడే అన్నీ వనరులని భవిత కేంద్రం ద్వారా ఉపయోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు, భవిత ఉపాధ్యాయులు జీ. మధు, డేవిడ్, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, దివ్యాంగ పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.దివ్యాంగ విద్యార్థులకు ఉపకారణాలు పంపిణి చేశారు.

## అప్పనవీడులో రైతన్న మీకోసం వర్క్ షాప్

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో 'రైతన్న మీకోసం.' వర్క్ షాప్ లో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పనవీడు రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనతో ' రైతులకు అవగాహన కలిగించడం రైతన్న మీకోసం.' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మరింత విస్తీర్ణంలో ప్రకృతి సాగుచేసేలా రైతులలో అవగాహన పెంచాలని వ్యవసాయాధికారులు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పొలంపిలుస్తోంది, పొలంబడి కార్యక్రమాలు నిర్వహించి సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై



అందించడమే కాక 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రెండు విడతలలో లక్షా 60 వేల 968 మంది రైతులకు 213. 31 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. సాగులో యాంత్రీకరణను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, జిల్లాలో 60 డ్రోన్లను రైతులకు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు. పాడి రైతులకు అండ వంటి పంచ సూత్రాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, వాటిని



ప్రతీ రైతు వినియోగించుకునే విధానాలపై రైతుల ఇంటివద్దకు వెళ్లి ప్రతీ రైతుకు వ్యవసాయ, అనుబంధాల రంగాల సిబ్బంది 15 రోజులపాటు తెలియజేశారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రైతులను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులతో పాటు అధికారులు తిలగించారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ కె.కృష్ణజ్యోతి, ఎంపిడిఓ, ఏ డిఏ అనిల కుమారి, ఎంఏ ఓ షేక్ ఇమామిఖాసిమ్, ఏరువాక కేంద్రం ఏలూరు శాస్త్రవేత్త ఎన్ నాగేంద్రబాబు , పెదపాడు మండల నాయకులు తెలుగుదేశం పెదపాడు మండల అధ్యక్షుడు మరడాని రవి , గుప్తా అనిల్, వ్యవసాయం, అనుబంధ రంగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బ్లైండ్ క్రికెటర్ కరుణ కుమారికి ప్రోత్సాహక నగదు ..
### శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. ఆదివాసి బిడ్డకు అభినందనలు..



ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

మొట్ట మొదటి బ్లైండ్ మహిళా ప్రపంచ క్రికెట్ కప్ పోటీలలో భారత మహిళా బ్లైండ్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకోవడం దేశానికి గర్వకారణమని ఆంధ్ర రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.బ్లైండ్ మహిళా ప్రపంచ క్రికెట్ కప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన తెలుగు కిరణం ఆదివాసి బిడ్డ కరుణ కుమారి ని ప్రపంచ దివ్యంగుల దినోత్సవం రోజు ఆంధ్ర రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ఆదివాసి బిడ్డ కొవ్వాసు జగదీశ్వరి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కరుణ కుమారి ని సన్మానించి తన ప్రతిభను ప్రోత్సహించాలానే ఉద్దేశంతో ఆమెకు 20వేల రూపాయలు ప్రోత్సాహక నగదును అందజేశారు.

## ఎంపీపీ స్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీపీస్ స్కూల్ కే .కోట నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ డి.సుబ్బారావు 2 అయినటువంటి చిన్నం ప్రశాంత్ కుమార్ అలాగే పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు స్వర్ణలత పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డి.సుబ్బారావు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రేమ చూపించాలని వారు అన్ని రంగాల్లో విజయం విజయాలు సాధిస్తారని వారికి రావాల్సిన రాయితీలు అన్ని ప్రభుత్వం సకాలంలో అందిస్తుందని తెలియజేశారు. ఎంఈఓ 2 ప్రశాంత్ మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మెయిన్ స్కూల్ లో జరుగుతున్నటువంటి ఫిజియోథెరపీ సేవలు దివ్యాంగుల గురించి వివరించడం జరిగింది. అనంతరం హెచ్ఎం అయినటువంటి స్వర్ణలత పిల్లలతో కేక్ కట్ చేసి వారికి ప్రైసులు మరియు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇడ్స్ శ్రీహరి, యిర్ట్ బి. వెంకటేశ్వరరావు బి.నరేష్ విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

కుక్కునూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం బుధవారం నాడు ప్రాథమిక పాఠశాల రామసింగారంలో భవిత సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఐ ఇ ఆర్ ఎఫ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కృష్ణ ప్రసాద్ గిరి భగవాన్ దాస్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం వారు వీరికి భవితా సెంటర్ ద్వారా ప్రత్యేక విద్య అందిస్తున్నారు ప్రత్యేకమైన క్యాంపు ల ద్వారా వీరికి అవసరమైన వివిధ రకాల ఉపకరణాలు అందిస్తున్నారు అలాగే వీరికి ఎస్కార్ట్ ట్రాన్స్పోర్ట్ గర్ల్స్ స్టైఫండ్ హోమ్ బెస్ట్ అలవెన్స్ కూడా వస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కం రామకృష్ణ ఐ ఈ ఆర్ టి టీచర్ లక్ష్మీ దుర్గ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### ఏ ఎం సి చైర్మన్ విజయ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రైతన్న మీకోసం మండల యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ ప్రోగ్రాం ఎలమంచిలి మండలం నార్నిమేరక రైతు సేవ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని దానిలో భాగంగా రైతన్న మీకోసం కార్యక్రమం అనేది రైతులకు ఎంతో లాభదాయకమైనదని రైతులకు కావలసినటువంటి వ్యవసాయ పనిముట్లు మరియు మూడు సంవత్సరాల యాక్షన్ ప్లాన్ వలన రైతులకు ఏ సీజన్లో ఏ క్రాప్ అనేది పండించుకోవాలో అలాగే మార్కెట్లో లాభదాయకమైన పంటలను ఏమి సాగు చేయాలి అనేది తెలియజేశారు. ఈ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఎంతో దురదృష్టితో ఆలోచించి రైతులకు ఈ రైతన్న మీకోసమే యాక్షన్ ప్లాన్ ని రూపొందించడం జరిగిందని, ప్రతి రైతు కూడా టెక్నాలజీని ఉపయోగించుకొని దానికి అనుగుణంగా ముందడుగులు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మండలం పార్టీ అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు మాట్లాడుతూ ఈ రైతన్న మీకోసం కార్యక్రమం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న గొప్ప ఆలోచన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత మరియు డిమాండ్ ఆధారిత పంటల ,వ్యవసాయ పనిముట్లు గురించి, రైతుకు ప్రభుత్వం నుండి ఎటువంటి మద్దతు లభిస్తుందో మొదలైన అంశాలను తెలియజేస్తూ వారం రోజులు పాటు రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు ఇంటింటికి వెళ్లి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్నిమేరక సొసైటీ ప్రెసిడెంట్ దేగల సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు విషయం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైతులకు నచ్చినటువంటి మిల్లుకు పంపుకునే సదుపాయాన్ని కల్పించడం జరిగిందని అలాగే ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో దాన్యం సొమ్మును రైతులు ఖాతాల్లో జమ



చేయడం జరుగుతుందని తెలియచేశారు . నీటి సంఘం అధ్యక్షులు పెన్మత్స రామభద్ర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందేలాగా మరియు అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ఈ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని,రైతుకు మేలు చేసే విషయంలో ఈ ప్రభుత్వం అనేది ఎప్పుడు ముందంజలో ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ పీతల శ్రీనివాస్ అలాగే పార్లమెంట్ మెయిన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి రామాంజనేయులు మండల రైతు అధ్యక్షులు అంజిబాబు నార్నిమేరక సర్పంచ్ బాలాజీ నరసాపురం డివిజన్ ఏ డిఏ ప్రసాద్ ,ఎలమంచిలి మండల వ్యవసాయ అధికారి డి బాలత్రిపుర సుందరి మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## పెదపాడు మండలంలో ఎదేర్చిగా రాత్రి సమయంలో కోడిపందాలు

### మండలంలో కోరబడిన నిఘా వ్యవస్థ
### చీకటి పడితే చలవేగిపోతున్న పందెం రాయుళ్లు



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

పెదపాడు మండల పరిధిలో అనేక గ్రామాల్లో పగలు రాత్రి తేడా లేకుండా కోడిపందాలు యదేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. మండల పరిధిలోని కొనికి. అప్పన వీడు తదితర ప్రాంతాలు పందెపు రాయుళ్లు గుట్టు చప్పుడు కాకుండా కోడి పందాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ పందాలు సందర్భంగా కాసులు చేతులు మారుతూనే ఉన్నాయి. మండలంలో నిఘా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. ముందుగా గుర్తించాల్సిన అధికారులు అంత బాధ్యతగా వ్యవహరించట్లేదుగా చెప్పాలి. తాజాగా మండలంలోని కొనికి గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పెదవేగి సీఐ రాజశేఖర్ తన సిబ్బందితో మంగళవారం అర్ధరాత్రి కోడి పందాల స్థావరంపై దాడి చేశారు. అక్కడ కోడిపందాలు నిర్వహిస్తున్న 15 మంది కోడి పందెం రాయుళ్లను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి 8 కోడిపుంజులను, 20 కోడి కత్తులను, 3 కార్లను, 65,200 నగదును స్వాధీనం చేసుకున, వారిని పెదపాడు పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు.

## కొత్త ఆలోచనలు పంచుకుంటూ రైతులకు మార్పు రావాలి

### వేలేరుపాడు కూటమి నేతలు

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

రైతు పండించే ప్రతి పంట మన రాష్ట్రానికి బలమని ఈ రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు రైతులే అని వేలేరుపాడు కూటమి నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని మేడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అధికారులతో నిర్వహించిన రైతుల వర్క్ షాప్ లో భాగంగా కూటమి నాయకులు కొవ్వాల క్రాంతికుమార్ , చాపర్ల శ్రీనివాసరావు ,కుంజా లక్ష్మయ్య,,మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్థానం వ్యవసాయ రంగమేమి అని, వ్యవసాయం ఉద్యాన పశు సంవర్ధక, మత్స్యశాఖ రంగాలు రాష్ట్రంలో 35% వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుంది అందువల్ల ఈ రంగాన్ని పరిపుష్టం చేయడం ప్రథమ కర్తవ్యం అని అన్నారు. స్వర్ణాంధ్ర విజయం 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308 కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలుగా చేయాలని మన కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది



అన్నారు. రానున్న రోజుల్లో రైతును రాజును చేసేందుకు కూటమి ప్రభుత్వం 5 రకాల విధివిధానాలను తయారు చేసిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టును పూర్తి చేయడం, అదేవిధంగా సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్లుకు అనుగుణంగా అన్నదాతలు పంటలు మార్పులు చేసుకోవాలి పద్ధతులు కూడా పాటించాలి అని ప్రకృతిలో వచ్చే మార్పులను తట్టుకొని పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున ప్రారంభించాలి, చిరుధాన్యాలు సాగు మరింత పెరగాలి, రైతుల వ్యవసాయానికి కావలసిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందజేస్తుందని ప్రతి రైతుకు కూడా "ఏపీ ఫార్మర్" లో రిజిస్ట్రేషన్ అయిన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నాము. అని అన్నారు. సబ్సిడీ ద్వారా రైతులకు యంత్రాలు టెక్నాలజీ వాడకంలో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతుంది. కిసాన్ డ్రోన్ ల ద్వారా పురుగుమందులు, పంటల ఆరోగ్య స్థితి అంచనా వేయడానికి శాటిలైట్ టెక్నాలజీ ప్రభుత్వాలు వాడుతున్నాయని తెలిపారు. రైతులు పండించిన పంటలకు విలువలు పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీనికోసం ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిలతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఐ సదస్సులో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినది. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ఇప్పటివరకు రెండు విడతల్లో 14000 రూపాయలు చొప్పున రైతులకు అందజేయడం జరిగింది.ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఉపసమనంగా ప్రధాన పంటలకు కూడా ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎఫ్ పి ఓ లు మరియు సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల ద్వారా బిగ్ రిటైలర్ కంపెనీలతో అనుసంధానించిన సమర్థవంతమైన మార్కెట్ లింకేజీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు వద్ద నుంచి పంటను కొరుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుకు సొమ్ము జమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ మరియు పీఎం నరేంద్ర మోడీ సారధ్యంలో రైతులకు కొత్త ఆలోచనలు పంచుకుంటూ మార్పుకు నాంది పలకడానికి అన్నదాతలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు మండల అగ్రికల్చర్ అధికారిని సమీరజ మరియు ప్రకృతి వ్యవసాయ అధికారులు కిషోర్ అదేవిధంగా కూటమి నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరుకి తిరిగి వాహన ఫిట్‌నెస్ కేంద్రం కేటాయించండి

- సీఎం చంద్రబాబు నాయుడును కోరిన మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్
- తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల ఆటో కార్మికుల సమస్యపై ముఖ్యమంత్రికి వినతి
- హర్షం వ్యక్తం చేసిన ఆటో కార్మికులు



ప్రజా భూమి ప్రతినిధి-కొవ్వూరు

వాహన ఫిట్‌నెస్ కేంద్రాన్ని మళ్లీ కొవ్వూరుకే తరలించాలని నిడదవోలు నియోజకవర్గం ఆటో కార్మికులు చేసిన అభ్యర్థనను మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి దుర్గేష్ ఈ విషయంపై వినతిపత్రాన్ని సమర్పించారు. నిడదవోలు నియోజకవర్గంలో సుమారు 1700 ఆటోలు నడుస్తున్నాయి. గతంలో ఈ ఫిట్‌నెస్ కేంద్రం కొవ్వూరులో ఉండటం వలన కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల ఆటో డ్రైవర్లకు చాలా సౌకర్యంగా ఉండేది. సంబంధిత కేంద్రాన్ని ఇటీవల రాజానగరం మండలం పరిధిలోని కావలచెర్ల గ్రామానికి మార్చారు. ఇది ఆటో కార్మికులకు చాలా దూరం అవుతోంది. దూరం పెరగడం వల్ల పాత ఆటోలకు వార్షిక ఫిట్‌నెస్ మరియు కొత్త ఆటోలకు రెండేళ్ల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి సౌలభ్యం కోసం ఫిట్‌నెస్ కేంద్రాన్ని కావలచెర్ల గ్రామం నుండి తిరిగి కొవ్వూరుకు మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంత్రి కందుల దుర్గేష్ వినయపూర్వకంగా కోరారు. మంత్రి దుర్గేష్ స్పందన పట్ల ఆటో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## ధర్మవరం అభయ ఆంజనేయ స్వామి అన్నదానానికి 15 వేల రూపాయలు వితరణగా ఇచ్చిన ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి నాయకుడు ముదునూరి మురళి కృష్ణం రాజు



ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంలో జువ్వల వారి రామాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి ని దర్శనం చేసుకుని అన్నదానానికి 15 వేల రూపాయలు రూపాయలు విరాళం అందజేసారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు తో పాటు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి జువ్వల దొరబాబు మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ బొల్లు నాగేశ్వరరావు ముచ్చర్ల దాసు పోకనాటి వెంకటేశ్వరరావు దొడ్డిపట్ల కృష్ణ ,జువ్వల శివ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ మరియు కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

-వై టి సి మేనేజర్ దుర్గా ప్రసాద్.



ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక

మండలంలో భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న డి డి యు జి కె వై ప్రోగ్రాం సీడాప్ ఆధ్వర్యంలో బి యం జి ఎస్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతి యువకులకు ఎలెక్ట్రానిక్ హార్డ్ వేర్ అసెంబ్లీ ఆపరేషన్ మల్టీ స్కిల్ టాస్కింగ్ కోర్సుల యందు 90 రోజులు పాటు ఉచిత శిక్షణ గల ఉచిత ట్రైనింగ్ తో స్టైయిఫండ్ , ఉచిత భోజనం , ఉచిత వసతులతో కూడిన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని , పూర్తి వివరములకోసం 8466938262 నంబర్ ను సంప్రదించలని వై టి సి మేనేజర్ అలవాల దుర్గా ప్రసాద్ తెలియజేసారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### కొత్తపేట నియోజకవర్గ మాల నాయకులు పిలుపు.



ప్రజా భూమిప్రతినిధి- కొత్తపేట

రావులపాలెం - ఈనెల 13వ తేదీన డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జిల్లా మాల సామాజికవర్గం నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కొత్తపేట నియోజకవర్గ మాల సామాజికవర్గం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం రావులపాలెం ఇందిరా కాలనీ కమ్యూనిటీ భవనంలో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ సబ్-డివిజన్ కమిటీ సభ్యులు పాలంగి రవిచంద్ర అధ్యక్షతన జరిగిన మాలల ముఖ్యనాయకుల సమావేశంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మాసాబత్తుల ఆనందరావు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పల్లి యేసు, బూసి భాస్కరరావు, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లవెంకటరమణ, చీకరమిల్లి లోవరాజు పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గం లోని కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లోని అన్ని గ్రామాల ఎస్సీ నాయకులతో చర్చించారు. అనంతరం ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి భారీ సంఖ్యలో జనాన్ని సమీకరించాలన్నారు. మాలలంతా ఐకమత్యానికి నిదర్శనంగా ప్రతీ గ్రామం నుండి రికార్డు స్థాయిలో తరలిరావాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది వరకు హాజరవుతారని అంచనా వేసారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మాల నాయకులు వడ్లమూడి రామారావు, నెల్లి చిన్న, బద్దా యేసు, కోనాల వెంకట్రావు, చిత్రపు ఆనందరావు, చిల్లి ప్రసాద్, పమ్మి శ్రీరామమూర్తి, కుసుమే సుబ్బారావు అధికసంఖ్యలో ఎస్సీ మాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 56 హిందూ సమ్మేళనాలు

హిందూమత విశిష్టత పెంపొందిస్తాము

కాకినాడ సమితి అధ్యక్షుడు నారాయణ మురళి



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ళ వార్షిక వేడుకల పురస్కరించుకొని కాకినాడ పట్టణం లో ఉన్న 50 డివిజన్లతో పాటు రూరల్ ప్రాంతంలో ఉన్న ఆరు డివిజన్లతో కలిపి మొత్తం 56 హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నాయకులు బుధవారం స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకినాడ హిందు సమ్మేళన నిర్వహణ సమితి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను కాకినాడ నగర హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి అధ్యక్షులు నారాయణ మురళి కాకినాడ లోని నరసన్ననగర్లో ఉన్న వ్యాస భవనంలో విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ హిందూ ఆచారాలు పండగలు నిర్వహించి హిందూ మత విశిష్టతను పెంపొందిస్తామన్నారు. హిందువుల ఐక్యతను ఈ సమ్మేళనం ద్వారా తీసుకొస్తామని చెప్పారు. దేశ శ్రేయస్సు కోసం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని పంచ పరివర్తన పేరుతో ఈ కార్యక్రమాలను ఈ నెల ఆఖరి వరకు నిర్వహిస్తామని మురళి చెప్పారు. నగర అధ్యక్షుడు టిఎస్వి ఆదిత్య శర్మ మాట్లాడుతూ హిందూ మతాన్ని కాపాడుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శర్మ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ జిల్లా సంఘ్ చాలక్ సిహెచ్ విజయ ప్రకాష్, నగర కార్యవాహ వి బాలాజీ, ఆర్ఎస్ గోదావరి విభాగం సహ సంపర్క్ కే అప్పాజీ, రాష్ట్ర సంఘ చాలక్ వివి సుబ్బారావులతోపాటు సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం

- సైనిక కుటుంబాలకి అండగా ఉంటాం..
- శత్రువుల నుంచి దేశాన్ని రక్షిస్తూ వారు చేస్తున్న త్యాగాలను గుర్తిద్దాం....
- ఇంచార్జి కలెక్టర్ మనీషా



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 వ తేదీన జరుపుకుంటాము కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాల ననుసరించి 1949 వ సమత్సరము నుండి పతాక దినోత్సవం జరుగుతుంది. ఈ సంవత్సరము డిసెంబర్ 7 వ తేదీ ఆదివారం అయిన కారణంగా కాకినాడ జిల్లాలో కలెక్టర్ జిల్లా సైనిక బోర్డు చైర్మన్ వారి అధ్యక్షతన పతాక దినోత్సవం జరుపుకుంటున్నాము. దేశ రక్షణ కోసం సాయుధ దళాలు అహర్నిశలు చేస్తున్న కృషి, శత్రువుల నుంచి దేశాన్ని రక్షిస్తూ వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు అండగా ఉన్నామని తెలియ జేయడమే దీని ఉద్దేశం. ఇంచార్జ్ కలక్టర్ మనీషా (కాకినాడ జిల్లా) తన మొదటి విరాళాన్ని అందచేయుచూ ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. సాయుధ దళాల పతాక నిధికి ఉద్యోగులు, వివిధ సంస్థలు, ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పతాక నిధిని యుద్ధంలో గాయపడినవారికి పునరావాసం కల్పించటం, సర్వీసులోవున్న సిబ్బంది యొక్క కుటుంబీకుల సంక్షేమం, మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం, పునరావసం కల్పించడం, అమరవీరుల కుటుంబాలు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్.కె. నవాబ్ జాన్, కార్యాలయ సిబ్బంది, కాకినాడ జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్ష కార్య దర్శులు పలువురు మాజీ సైనికులు, ఎస్ కె నవాబ్ జాన్ జిల్లా సైనిక సంక్షేమాధికారి కాకినాడ జిల్లా,తూర్పు గోదావరి జిల్లా, డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ల అసోసియేషన్, అడపా శంకర్, కెనడీ, విక్టర్, త్రినాధ్, ఈశ్వరుడు,జి.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సినీ తారల సందడి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో ,తిల, నూతన చిత్రంలోని సన్నివేశాలు విద్యార్థులుకు,ఉపాధ్యాయులకు మధ్య జరిగే సన్నివేశాలకు గత రెండు రోజులుగా చిత్రీకరిస్తున్నారు. నటుడు .ఎం జై ,కుమార్,నటి లక్ష్మి, ఉపాధ్యాయురాలుగా ఎన్, రత్నవాని, కరాటం ప్రవీణ్, త్రిమూర్తులు, ఆయా పాత్ర లో నటించారు. పలు విద్యార్థులు పలు సన్నివేశాల్లో నటించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ నరసింహారావు, ప్రిన్సిపాల్ కే ,మనోహర్ ,ఏలంగీ వం ప్రసాద్, చోడే జాన్ పాల్,శ్రీనివాస్, వెంకట్, సంసోన్, భవాని , దివ్యా, డైరెక్టర్ రాజశేఖర్, జై కుమార్, చిత్ర బృందం పాల్గొన్నారు.

## సృజనకు కొత్త రూపం యువ కళాకారుల 'త్రెడ్ ఆర్ట్'



ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - సాధారణ నూలును ఆధారంగా చేసుకుని కళను అద్భుతంగా ప్రతిబింబించే త్రెడ్ ఆర్ట్' నలుగురు యువకుల ప్రతిభ వెలుగులోకి వచ్చింది. ఉర్రింకల వంశి మురళి, పున్నాన లీలనాగసాయి మనికంఠ, పట్టపగల చిన్న యేసు, కాయల లీల వర ప్రకాశ్ లు కలిసి ఏర్పాటు చేసిన జవారీ ప్రతీమున ఖతీ బృందం తమ ప్రత్యేక శైలితో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఒక వైట్ బోర్డును సర్కిల్ ఆకారంలో మార్చి 260 నుంచి 300 వరకు మేకులు అమర్చడం, అనంతరం ప్రతి మేకును నూలుతో అనుసంధానిస్తూ చిత్రం రూపంలో తీర్చిదిద్దడమే ఈ కళ ప్రత్యేకత. ఒక్క చిత్రాన్ని పూర్తి చేయడానికి 5000 నుంచి 6000 నూలు గీతలు అవసరం అవుతాయని కళాకారులు తెలిపారు. అంతేకాక, ఒక కళాఖండం సిద్ధం కావడానికి సగటున 5 నుంచి 7 రోజులు సమయం పడుతుందని చెప్పారు. సాధారణ సాధనాలతో, అపారమైన ఓర్పుతో చేసే ఈ కళలో గణితం, అంకెల లెక్కలు, జ్యామితీయ సమతుల్యాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. త్రెడ్ ఆర్ట్ ద్వారా ప్రత్యేకమైన డిజైన్లను రూపొందించడం, కళను ఆధునికతతో మిళితం చేయడం తమ లక్ష్యమని ఈ యువ కళాకారులు చెప్పారు. స్థానిక సమాజం నుండి ప్రోత్సాహం లభిస్తే మరిన్ని కొత్త డిజైన్లు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. యువ ప్రతిభను ప్రోత్సహించేలా జవా త్రెడ్ ఆర్ట్' (సంపాదించు నంబర్ 6301709483) యువకుల సృజనాత్మకతకు అందరూ తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.

## కోనసీమ యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోండి

-377 ద్వారా లోకసభలో కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి 377 ద్వారా లోకసభలో కోరారు. జిల్లా యువత ఆకాంక్షలకు మద్దతుగా, నైపుణ్యాభివృద్ధి సౌకర్యా లను విస్తరించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత డిజిటల్ సేవలు, అధునాతన తయారీ,హాస్పిటాలిటీ మరియు కొత్త సాంకేతికతలు వంటి రంగాలలో,ప్రస్తుత పరిశ్రమలకు అవసరమైన కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అయితే జిల్లా స్థాయిలో అందుకు తగిన శిక్షణా కేంద్రాలు లేకపోవడంతో, చాలా మంది విద్యార్థులు సుదూర ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వస్తుంద న్నారు. సుదూర ప్రాంతాలు వెళ్లలేని యువత నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పూర్తిగా వదులుకోవలసి వస్తోందని ఆయన అన్నారు. ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, జిల్లాలో నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా యువతకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమలో ప్రతి యువకు డికి నైపుణ్యాభివృద్ధి అందుబాటులో ఉండేలా చూడాలని, అటువంటి సంస్థలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ బాలయోగి కోరారు.

# గోల్డెన్ జూబ్లీ పౌండర్ డాక్టర్ రావు ఆనాడు చేసిన ఆలోచన నేడు అద్భుతమైన రోటరీ బ్లడ్ బ్యాంక్

- రోటరీ లో డాక్టర్ రావు సేవలు దిక్సూచి గా ఉంటుంది
- డాక్టర్ గోపీనాథ్



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఫౌండర్ సభ్యునిగా, రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్గా సుధా యూరాలజీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఎస్ వి ఎస్ రావు సేవలు దిక్సూచిగా ఉంటాయని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అన్నారు. డాక్టర్ రావు బుధవారం జన్మదిన వేడుకలు సుధా యూరాలజీ ఛాంబర్ లో డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో సభ్యుల బృందం డాక్టర్ రావు ను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఫౌండర్ సభ్యునిగా డాక్టర్ రావు ఆనాడు చేసిన ఆలోచనల ఫలితంగా నేడు అద్భుతమైన రోటరీ బ్లడ్ బ్యాంకు నిరంతరం సేవలందిస్తోందని కొనియాడారు. క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ రావు బాధ్యత నిర్వహించడమే కాక సామాజిక సేవా కార్యక్రమాలలో వినూత్న రీతిలో అనేక కార్యక్రమాలను చేపట్టి క్లబ్ యొక్క ఇమేజ్ ని పెంచారని ప్రశంసించారు. వైద్య వృత్తిలో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహణకు ప్లానింగ్ చేయడంలో డాక్టర్ రావు ఆలోచన విధానం సమయపాలన వైద్యులకు మార్గదర్శకంగా ఉంటుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్గా బాధ్యతలు చేపట్టి రోటరీ ఫౌండేషన్కు విరాళాలను సమకూర్చడంతో పాటు నిర్వహించిన సేవా కార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో రోటరీ డిస్ట్రిక్ట్ 3020 కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని డాక్టర్ గోపీనాథ్ అన్నారు. వైద్య సేవలకు వెనుకబడి ఉన్న నైజీరియా వంటి దేశంలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహణ నిష్ణాతులైన వైద్యుల బృందాన్ని పంపిన ఘనత డాక్టర్ రావు కే దక్కుతుందన్నారు. నేడు నైజీరియాలో శాశ్వత వైద్య సేవలు అందించడానికి అంతర్జాతీయ రోటరీ ప్రత్యేక దృష్టి పెట్టిందని ఫలితంగా ఆ ప్రాంత ప్రజలుకు నిరంతరం వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిందని డాక్టర్ గోపీనాథ్ గుర్తు చేశారు .డాక్టర్ రావు చేపట్టిన బాధ్యతలకు పూర్తిగా న్యాయం చేయడమే కాక రానున్న వారికి సర్వీస్ గైడ్ గా ఉన్నారని ఆయన వివరించారు. వైద్య వృత్తి నిర్వహిస్తున్న తమ వంటి వారికి డాక్టర్ రావు ఒక ఐకానిక్ పర్సన్ గా ఎల్లప్పుడూ ఉంటారని ఆ స్ఫూర్తితో సమాజానికి ఆయన చేసిన కార్యక్రమాలను తాము కూడా చేపడుతున్నామని డాక్టర్ గోపీనాథ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ రామకృష్ణ, క్లబ్ కార్యద ర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ చక్రవర్తి, సత్తి రవి రెడ్డి, జి కే శ్రీనివాస్, కోట గిరి నాని, మాజేటి పవన్, టేకుమూడి సూర్య నారాయణ తో పాటు వివిధ రోటరీ క్లబ్ సభ్య లు పలువురు వైద్యులు నగర ప్రముఖులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో డాక్టర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## పొడగట్లపల్లి పంచాయతీ పరిధిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎంపీడీవో

ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం - మండల అభివృద్ధి అధికారి సిహెచ్ సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా పొడగట్లపల్లి గ్రామం పర్యటించారు. ఈసందర్భంగా లక్ష్మీపాలెం ప్రారంభంలో ఉన్న చెత్తను తొలగించాలని కార్యదర్శి టి.శుభాకర్ కు ఆదేశాలిచ్చారు. అనంతరం 191నెంబర్ అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసి కేంద్రం పనితీరు, రిజిస్టర్లు మెయింటెనెన్స్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతాల వేడుకలో ఎంపిడివో సుబ్రహ్మణ్యం పాల్గొని గర్భిణీలకు పండ్లు, స్వీట్లుతో పాటు సీమంత కిట్టు అందచేసారు. ఈకార్యక్రమం లో మండల పరిషత్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 04 డిసెంబర్ 2025

# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

## -ప్రత్యేక అలంకరణలు, హెూమాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సత్యసాయి నగర్ లో వెలసిన పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి దేవాలయంలో సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేవాలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణలో నడుమ



హెూమాలు నిర్వహించారు. అనంతరం మూలవిరాట్ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాం గ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులం దరికీ తీర్థ, ప్రసాద వినియోగం, అన్నదానం నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది భక్తులు దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొని మొక్కుబడును తీర్చుకున్నారు.

# విభిన్నప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యం నింపాలి

## -తల్లిదండ్రులు మరింత ప్రేమాభిమానాలు చూపాలి

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విభిన్న ప్రతిభావంతుల్లో అటు కుటుంబ సభ్యులు ఇటు ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కృషి చేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి వికలాంగుడిలో ఏదో ఒక విధమైన విభిన్నమైన ప్రతిభ ఉంటుందన్నారు. ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అంధుడైన లూయిా బ్రెయిలీ ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా కృషి, పట్టుదలతో శ్రమించి అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించాలని

# ఘనంగా జరుపుకున్న దివ్యంగుల దినోత్సవం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం నందు స్థానిక భవిత సెంటర్ నందు దివ్యాంగుల దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం



జరిగింది. ఇందులో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.. పిల్లలతో కేక్ కట్ చేయించి వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సారెడ్డి పుల్లారెడ్డి(బంకు పుల్లారెడ్డి) భోజనాలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వలి , మండల విద్యాధికారులు శ్రీదేవి, ప్రేమకుమార్ , కేజీబీవి ఎస్ఓ మాధవి , ఐఈఆర్పి లు సుదర్శన్ రెడ్డి, చాముండేశ్వరి, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసమే రైతన్న మీకోసం కార్యక్రమం

## రాయితీలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ సౌజన్య లక్ష్మి

ప్రజా భూమి, లేపాక్షి



ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసమే రైతన్న మీకోసం కార్యక్రమం చేస్తున్నట్లు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రీలత పేర్కొన్నారు. బుధవారం లేపాక్షి లో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులను రాజులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి ఐదు సూత్రాలను అమలు చేస్తోందన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు వేయడం, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, పాడి పరిశ్రమలు అభివృద్ధి పరచడం వంటి వాటిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే మండలంలో ఇంటింటా సర్వే నిర్వహించి రైతు సేవా సిబ్బంది ఈ ఐదు సూత్రాలను వివరించడం జరిగిందన్నారు. ఆర్ ఎస్ కే సిబ్బంది కార్యాచరణ ప్రణాళిక ప్రకారమే రైతులను నూతన వ్యవసాయ పద్ధతులపై చైతన్య పరచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొండూరు సింగిల్ విండో అధ్యక్షులు నరసింహులు, నాయకులు సూర్య ప్రకాష్, సింహారెడ్డి, గంగిరెడ్డి, డైరీ శ్రీరామప్ప, గలిబి పల్లి శివశంకర్ లతో పాటు పలువు రైతులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రానికి సమీపంలోని 544 జాతీయ రహదారిపై బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో నారాయణప్ప అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుర్లపల్లి కి చెందిన నారాయణప్ప లేపాక్షి నుండి కాలినడకన కుర్లపల్లి కి వెళుతున్నారు. జాతీయ రహదారిని దాటుతున్న సమయంలో చిలమత్తూరు నుండి పావగడ వెళుతున్న బొలెరో వాహనం నారాయణప్ప ను ఢీకొంది. ఈ సంఘటనలో నారాయణప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో వాహనం కాస్త దూరానికి వెళ్లి ఆగిపోయింది. విషయం తెలిసిన వెంటనే లేపాక్షి ఏ ఎస్ ఐ నారాయణస్వామి పోలీసులతో సంఘటనా స్థలానికి చేరుకుని బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. నారాయణప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ నారాయణస్వామి తెలిపారు.

# కౌలు రైతులఆత్మ హత్తెల నివారణకై ప్రభుత్వం చర్యలు తీసుకో వాలి

## - ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు

ప్రజాభూమి, పుట్లూరు.



కౌలు రైతుల ఆత్మహత్యల నివారణకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా సమితి ఆద్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. బుదవారం అనంత పురం జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖరరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి. టి. రామాంజనేయులు కార్యదర్శి నీళ్లు పాల రామకృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాము లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కౌలు కు భూములు తీసుకొని పంటలు సాగుచేసే కౌలు రైతులు అత్యదికం ఉన్నారని కానీ భూములు కౌలుకు చేయాలంటే భూ యజమానికీ పంటలు పండక ముందే కౌలు గుత్త డబ్బులు వేలకు వేలు ముందే చెలించాలి .అప్పులు చేసి తిప్పలు పడుతూ పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు లేక తెచ్చిన అప్పుల, వడ్డీలు అధికమై అనేకమంది కౌలు రైతులు జిల్లా వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసు కున్నా కూడా ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి కౌలురైతులను ఆదుకునే విషయంలో సహాయ సహకారాలు ఇవ్వకుండా చోద్యం చూస్తూ ఉండడం చాలా బాధాకరం ఇప్పటికైనా స్పందించాలి రైతాంగాన్ని ఆదుకునే విషయంలో ప్రభుత్వం వెంటనే 1) నిబంధనలు సడలించి ధాన్యం,మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలి 2) భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ,ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలుచేయాలి. 3)మార్కెట్ లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి,నిమ్మ,బత్తాయి రైతులను ఆదుకోవాలి. 4)మొంథా తుపాను, అధిక వర్షాలు,వరదలు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు, కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలి. 4) రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలన్నిటికి ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలి. 5) కేంద్ర ప్రభుత్వంఒక పర్యాయము వ్యవసాయ రుణాలు అన్నిటిని మాఫీ చేసి రైతులను,కౌలు రైతులను ఆదుకోవాలి. 6) వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు,కౌలు రైతు కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాము, ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం శింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు. మదుయాదవ్,రైతు సంఘం పుట్లూరు మండల అద్యక్షుడు. ఎన్. గోపాకృష్ణ, రైతు సంఘం నార్పల మండల అధ్యక్షులు. లలితమ్మ కౌలు రైతుల సంఘం నాయకులు. రామాంజనేయులు, నారప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అన్ని విధాలా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

## -వ్యవసాయాన్ని సులభతరం చేస్తాం -రాయితీలను అన్నదాతల సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రైతులను అన్ని విధాలా ఆదుకొని ఆర్థికంగా ఎదగడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వక్తలు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రాయితీ పథకాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం రైతన్నా మీకోసం కార్యచరణ గ్రామసభ కిరికెర రైతు సేవా కేంద్రం పరిధిలోని మిట్టమీదపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, మండల టిడిపి కన్వీనర్ రాము, సింగల్ విండో చైర్మన్ శంకరప్ప, వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ కుమార్, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులను రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు సూత్రాల అమలు చేయడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అని తెలిపారు. పాడి రైతులకు అండగా పెట్టుబడులు, పరిశ్రమలు, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.రైతన్నా మీకోసం గ్రామసభలు హిందూపురం డివిజన్ పరిధిలో అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. హిందూపురం మండలంలోని 7751 మంది రైతులకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే చేసి ప్రభుత్వం ఆదేశించిన ఐదు సూత్రాలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని ఆర్.ఎస్.కె.లో కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆదిశేషులు, పశుసంవర్ధక శాఖ అధికారి సుబ్బరాయుడు, రైతు సేవ కేంద్రం నవ్య శ్రీ, కిరికెర సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలి

## -ఎన్నికల హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలి -న్యాయవాదుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అన్ని అర్హతలు ఉన్న హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇచ్చిన హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్ మాట్లాడుతూ, హిందూపురం ప్రజలు బాలకృష్ణను వరుసగా మూడు సార్లు బాలకృష్ణను గెలిపించి అపారమైన ప్రేమ, నమ్మకం చూపించారని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రజల రుణం తీర్చేందుకు సువర్ణావకాశం ఎమ్మెల్యే ముందుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముందుకు వచ్చి హిందూపురాన్ని జిల్లాగా ప్రకటించమని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా ఎమ్మెల్యే అభ్యర్థనను గౌరవిస్తారని, మాకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు. హిందూపురం జిల్లాగా ప్రకటించడానికి సుమారు 3 లక్షల జనాభా, పట్టణాన్ని చుట్టుముట్టే జాతీయ రహదారులు, పలు పారిశ్రామిక వాడలు, సౌకర్యవంతమైన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, అనేక ప్రైవేట్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, ఆసియాలోనే అతిపెద్ద చింతపండు, మిర్చి యార్డులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య, విద్య, రవాణా సదుపాయాలు వంటి అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పారు. ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హిందూపురం ప్రజలు ప్రశ్నించడమే కాకుండా నిలదీయడం కూడా జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అధికారమని, వెంటనే హిందూపురం ప్రజల చిరకాల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హిందూపురం జిల్లా ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విజ్ఞప్తిని పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులు, యువకులు, మేధావులు, మహిళా సంఘాలు, వ్యాపారవేత్తలు, అన్ని ప్రజాసంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ప్రారంభించాల్సిన పరిస్థితులు వస్తాయని తెలిపారు. ఇది పూర్తిగా హిందూపురం హక్కు కోసం చేసే న్యాయమైన ఉద్యమమే అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, రత్నకుమార్, ఉదయ సింహారెడ్డి, మురళి ,అతిక్ వేణుగోపాల్, వర్షారెడ్డి, అబ్దుల్ రెహ్మాన్, చంద్ర, కదిరిష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే హై స్కూల్ లో బెంచీల కొరకు పూర్వ విద్యార్థులు సహకరించండి.. కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజా భూమి , ధర్మవరం




ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ పిన్ను చంద్రాయిడప్ప శెట్టి మున్సిపల్ హై స్కూల్ (రైల్వే స్కూల్) నందు గత కొన్ని సంవత్సరాలుగా పదో తరగతి పరీక్షలు సెంటర్ గా నిర్వహిస్తూ ఉండేవారని 36వ వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. రైల్వే స్కూల్ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలను సెంటర్ గా నిర్వహించలేదన్నారు. దానికి కారణం విద్యార్థులు





పరీక్ష రాసేందుకు బెంచీలు లేకపోవడంతో ఎగ్జామ్స్ సెంటర్ ను తొలగించారు ఇది చాలా బాధాకరం. పాఠశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి పదవ తరగతి ఎగ్జామ్స్ సెంటర్ ఉండేది అన్నారు. ధర్మవరం పట్టణంలోనే ఎంతో పేరుగాంచిన రైల్వే స్కూల్ చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఎదిగారు, కానీ ఇప్పుడు పాఠశాలలో ఎగ్జామ్స్ సెంటర్ లేకపోవడంతో చాలా బాధాకరమన్నారు. దాదాపుగా పాఠశాలకు 150 బెంచీలు అవసరమని పాఠశాల హెడ్మాస్టర్ తెలిపారు. దానిలో భాగంగా నేను 30 బెంచీలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాను. రైల్వే స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి పాఠశాలకు కావలసిన బెంచీల కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు బెంచీలను అందజేయాలని కోరుకుంటున్నాను. పూర్వ విద్యార్థులు కానీ పట్టణ ప్రజలు గాని డబ్బులను ఇవ్వవలసినవారు ఈ మొబైల్ నెంబర్ కోటిరెడ్డి రాజారెడ్డి 9885071889, రంగం బాల 9441124398 సంప్రదించండి.

# ధర్మవరంలో పైప్‌లైన్ లీకేజీ గంటల వ్యవధిలో పరిష్కారం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలో తుంపర్తి కాలనీ నీట్ పాయింట్ (పి టి-1615) వద్ద ఏర్పడిన తీవ్ర గుంట, పైప్ లీకేజీ సమస్యపై ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి వచ్చిన వెంటనే, మంత్రి అత్యంత ప్రాధాన్యతతో స్పందించారు. మంత్రి సంబంధిత మున్సిపల్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి పర్యవేక్షణ చేపట్టారు. అక్కడే మున్సిపల్ అధికారులు, టెక్నికల్ సిబ్బందితో కలిసి పైప్ లీకేజీని సరి చేయించి, గుంతను పూడ్చేందుకు తక్షణ చర్యలు ప్రారంభించారు. రహదారి పక్కన నివసిస్తున్న కుటుంబాలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా భద్రతా చర్యలు చేపట్టడం వంటి పనులను వెంటనే ప్రారంభించారు. ప్రజలకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన పర్యవేక్షణ ఉండాలని మంత్రి ఆదేశించారు.

# దివ్యాంగులకు మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ నరసింహులు




ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని సాయి భారతి సేవా సమితి మానసిక వికలాంగుల పాఠశాలలో"ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం" సందర్భంగా రిటైర్డ్ కంటి వైద్యాధికారి సంకారపు నర్సింలు దివ్యాంగ విద్యార్థులకు మెటీరియల్స్ ను పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు డాక్టర్ సత్య నిర్ధారణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ధర్మవరం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. దివ్యాంగులకు క్లోజ్ చేయించడానికి మెటీరియల్స్ తో పాటు డ్రై ఫ్రూట్స్ ఇవ్వడం పట్ల డాక్టర్ నరసింహులు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ఎదగలేని పిల్లల కోసం ఎదిగిన మనసత్వంతో వీరిని అక్కున చేర్చుకున్న ఉపాధ్యాయులకు నా తరపున ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలతో చర్చించి వీరికి అవసరమైన సహాయ సహకారాలను ప్రణాళికాబద్ధంగా అందజేస్తామని తెలిపారు. తదుపరి డాక్టర్ సత్య నిర్ధారణ దివ్యాంగుల కోసం ప్రత్యేకమైన గానం"ఎగిరిపోదామా.. పిప్పి అనే గేయాలను ఆలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ నరసింహులు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ స్వాతి పాల్గొన్నారు.

# రైతన్నా ! మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమం

## ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం సందేశంలో పాల్గొన్న రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలంలోని ఎర్రబెల్లి 2 మరియు ఇ.కొత్తపల్లి గ్రామాల రైతు సేవ కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించి సందేశాన్ని సంపూర్ణంగా వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పులివెం దుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాం గానికి ఆర్థిక భరోసా కల్పించే దిశగా రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా గత వారం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు గడపగడపకు ప్రత్యక్షంగా రైతాంగాన్ని కలిసి రైతులు పండించే విధానాలను అమలు చేస్తున్న వ్యవసాయ పద్ధతు లను గమనించి రైతాంగానికి అవసరమైన వివిధ రకాల అవసరాలను గుర్తించి రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా ఐదు విధానాలతో కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా రైతాంగా నికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నీటి భద్రతను కల్పిస్తు న్నారు అదేవిధంగా మారుతున్న పరిస్థితులకు మారుతున్న ఆహార అలవాటులకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవడానికి డిమాండ్ ఆధారిత పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నది. అదే విధంగా రైతాంగానికి సాగు టెక్నాలజీని జోడిస్తూ అగ్రిటెక్ ను ప్రోత్సహిస్తున్నది అదేవిధంగా పంటల విస్తీర్ణం తెలుసుకోవడానికి పంటల ఆరోగ్య స్థితి అంచనా వేయడానికి శాటిలైట్ టెక్నాలజీ ప్రవేశపెట్టినది. అదేవిధంగా రైతుల పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని రాష్ట్ర ప్రభుత్వం విలువ ఆధారిత పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. అదేవిధంగా రైతులకు ప్రభుత్వం నుంచి మద్దతు ధర కల్పించే దిశగా కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తూ వివిధ పంటలకు సరైన సమయంలో సరైన మద్దతు ధర లభించే దిశగా చర్యలు తీసుకుంటున్నది. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షలు తప్పనిసరి అని భూమి సారవంతంగా ఉన్నప్పుడు తద్వారా పండించే ఉత్పత్తుల ద్వారా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటార ని కావున తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకో వాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి, రసాయానికి ఎరువులు క్రిమిసంహా రక మందులు వాడకాన్ని తగ్గించాలని అదేవిధంగా జింకు ,జిప్సం, ట్రైకోడెర్మా లాంటి మందులు ద్వారా తక్కువ ఖర్చుతో ఉత్తమమైన ఫలితాలు సాధించ వచ్చని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి రైతు సేవా కేంద్రాల సిబ్బంది శ్రీలత,ఇంతియాజ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దర్శనానికి భక్తిశ్రద్ధలతో పయనమయిన అయ్యప్ప భక్తులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండ లంలోని అయ్యప్ప స్వామి భక్తులు స్వామి దర్శనానికి కొంతమంది స్వాములు తరలి వెళ్లారు. సోమవారం అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాన్ని పులివెందులలో ఘనంగా నిర్వహిం చారు. అయ్యప్ప స్వామి మండల పూజ అనంత రం అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు కొంతమంది 41 రోజులు పూర్తి కావడంతో స్వామిని దర్శించుకునేందుకు బుధవారం రిషికేశవరెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు. మరి కొంతమంది స్వాములు సంక్రాంతి మకర జ్యోతిని దర్శించుకు నేందుకు వెళ్తారు. స్వాములు శబరిమలై కి వెళ్తూ ఉంటే వారి బంధువులు, స్నేహితులు వారి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి తినుబండారాల అందజేసి స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామి శరణా ల పలుకుతూ దర్శనానికి వారు ఏర్పాటు చేసుకు న్న వాహనాలలో తరలి వెళ్లారు. మరి కొంతమంది స్వాములు పాదయాత్రగా శబరిమలైకి వెళ్తూ ఉన్నారు. పాదయాత్రగా వచ్చే స్వాములకు ఆయా గ్రామాలలో ప్రజలు వారిని ఘన స్వాగతం పలుకు తూ వారికి బిక్ష కూడా ఏర్పాటు చేస్తూ, తినుబండా రాలు కూడా అందజేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ స్వాములు సంతోషంగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని క్షేమంగా తిరిగి రావాలని కోరుకుం దాం. ఈ కార్యక్రమంలో దాసరి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## భవిత దివ్యాంగుల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**- మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్.యోగీశ్వర బాబు**

ప్రజాభూమి, వేంపల్లె



పిల్లలు దేశ భవిష్యత్తు అని, వారి ప్రతిభను వెలికితీసి సమాజంలో నిలదొక్కుకునేలా చేయడం మనందరి భాధ్యత అని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం లోని చిన్నారులకు నిర్వాహకులు పండ్లు, స్వీట్లు పంపిణీ చేస్తూ వారిలో ఆనందాన్ని నింపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, మార్గదర్శకత అందించడం తమ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టి యశోద, రంగారెడ్డి, రంగయ్య, బాలాజీ , సుభాష్ , శంకర్, బాబు, విశ్వనాథ్, సుష్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అమూల్యమైన సలహాతోని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం టిడిపి బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం పులివీడు పంచాయతీ పులివీడు గ్రామంలోని ఆర్ఎస్కే కార్యాలయంలో రైతులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి రితేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా భావిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, నియోజకవర్గంలోని ఆర్ఎస్కేలలో రైతులతో నాయకులు ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. రైతుల అమూల్యమైన సహకారంతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వారి అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి అత్యంత దిశానిర్దేశకమని పేర్కొన్నారు. రైతుల అవసరాలు, సమస్యలు, పంటల పరిస్థితులు, ప్రభుత్వం అందిస్తున్న సేవలపై గ్రామ స్థాయిలో జరిగే ఈ ఇంటరాక్షన్ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి అవగాహన ఏర్పడి, రైతులకు మరింత బలమైన తోడ్పాటు అందుతుందని రితేష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వంపై రైతులు చూపిస్తున్న విశ్వాసం భవిష్యత్తులో మరింత రైతు సంక్షేమ కార్యక్రమాలకు దోహదం చేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండా రామకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సీతా వెంకటసుబ్బయ్య, పుల్లపు నాయుడు, బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శెట్టెం ప్రతాప్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఆస్పత్రికి వీల్ చైర్ వితరణ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న సర్వజన ఆస్పత్రికి జూనియర్ అసిస్టెంట్ స్టాఫ్ వీరేంద్ర, సాయి నాయుడు లు నడవలేని వృద్ధుల కోసం, వికలాంగుల కోసం సొంత నిధులతో వీల్ చైర్ ను వితరణగా బుధవారం అందజేశారు. ఈ వీల్ చైర్ ను సదరన్ క్యాంపుకు పరిశీలించేందుకు వచ్చిన డిసి హెచ్ఎస్ డాక్టర్ హిమాదేవి, సూపరిం డెంట్ శ్రీనివాసరావు ల చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాం గులు వృద్ధుల కోసం ఈ వీల్ చైర్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## వైకాపా నాయకుడు రవి ని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల పట్టణం నగిరిగుట్టకు చెందిన వైకాపా నాయకుడు రవి ఇటీవల కాలంలో గుండెకు సంబంధించిన చికిత్స చేయించుకొని ఆస్పత్రి నుండి వచ్చి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రవి ని బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, పద్మనాభ రెడ్డి లు ఆయన నివాసానికి వెళ్లి పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థి తులు అడిగి తెలుసుకొని అధైర్య పడవద్దని వైకా పా పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం- పాఠశాల అభివృద్ధికి చెక్కులు అందజేత

ప్రజా భూమి తొండూరు :




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పట్ల పూర్వ విద్యార్థులు చిత్తశుద్ధితో ముం దుకు వచ్చారు. ఇటీవల 1997-1998 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యా ర్థులు ఆత్మీయ సమ్మేళనంలో ప్రోగు చేసిన రూ.40,000 చెక్కును బుధవారం రోజు పాఠ శాల ప్రధా నోపాధ్యాయులు కెవి సుబ్బారెడ్డి కి అందజే శారు. ఈ సందర్భంగా 1997-1998 బ్యాచ్కు చెందిన బూచుపల్లి చిన్న నారాయణరెడ్డి,వెటర్నరీ డాక్టర్ గా పనిచేస్తున్నారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఈ పాఠశాలే నా జీవితానికి పునాది వేసింది. నా ఎదుగుదలకు గురువుల ఆశీస్సులే కారణం. విద్యార్థి దశలో నేర్చుకున్న విలువలే నా నేటి స్థితికి దారితీశాయి, అని భావోద్వేగంగా అన్నారు. అలాగే, అదే పాఠశాలకు పూర్వ విద్యార్థిగా, ప్రస్తుతం పాఠశాల కమిటీ ఛైర్మెన్గా సేవలు అందిస్తున్న లోకేశ్వర రెడ్డి మాట్లాడుతూ..తమ పాఠశాలకు తిరిగి సహాయం చేయడం అంటే గురువుల పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేయడం. ఇది ఒక స్ఫూర్తిదాయక చర్య. విద్యార్థులు తమ మూలాలను మరువకుండా, పాఠశాల అభివృద్ధి కోసం చేయూతనిస్తే, అది విద్యకు ఇచ్చే అత్యున్నత గౌరవం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వర్గం పూర్వ విద్యార్థుల ఔదార్యాన్ని అభినందిస్తూ ఇలాంటి విద్యార్థులు పాఠశాలకు గర్వకారణం. ఈ తరహా సేవా మనసుతో పాఠశాల అభివృద్ధి వేగంగా సాగుతుంది అని అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధి పట్ల సానుకూల వాతావరణం నెలకొంది. గురువుల త్యాగం, విద్యార్థుల కృతజ్ఞత కలగలసి స్ఫూర్తిదాయకమైన అధ్యాయాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుప్పం వెంకటరమణాచారి,మునయ్య, కవిత, ప్రభావతి, సూర్యగంగిరెడ్డి, వినీలా, భాగ్య, విజయలక్ష్మిలు పాల్గొన్నారు. పీవిఎల్ సన్మానం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

## విజయవంతమైన జేఏసీ ర్యాలీ

**- అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలి!**

**- జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు**

ప్రజాభూమి, రాజంపేట






అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు కలిగిన రాజంపేట ను ప్రకటించాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం పాత బస్టాండ్ సర్కిల్ నుంచి పెద్ద ఎత్తున రాజంపేట, కోడూరు ని యోజకవర్గాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, జేఏసీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం అనంతరం రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమె ల్యే అరవ శ్రీధర్ తో కలిసి జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జీ యల్లటూరు శ్రీనివాస రాజు సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ రోడ్డు, రైల్వే, విమాన సౌకర్యాలు కలిగినటువంటి మరియు రాజంపేటకు అతి సమీపంలో అన్నమయ్య నడయాడిన తాళ్లపాక గ్రామం ఉంది. అంతే కాకుండా సువిశాలమైన సబ్ కలెక్టర్ కార్యాలయం రాజంపేట పార్లమెంటు కేంద్రం గా ఉన్నటువంటి రాజంపేటను గతంలో పాలకులు వారిస్వార్థం కోసం అశాస్త్రీయంగా వేరే ప్రాంతాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని సకల సౌకర్యాలు కలిగినటువంటి రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని శ్రీనివాస రాజు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు, విద్యాసంస్థల అధినేతలు, వ్యాపారస్తులు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ జాతీయ మహాసభలకు విశాఖ వేదిక

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపుని చ్చారు. ఒంటిమిట్టలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో మహాసభల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య మాట్లాడుతూ 1991 నుంచి కేంద్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న నూతన ఆర్థిక సంస్కరణలు కార్మిక-ప్రజా వ్యతిరేకమని విమర్శించారు కార్మిక చట్టాలను 29 నుంచి 4 లేబర్ కోడ్లుగా మార్చడం, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ అమలు చేయకపోవడం, స్కీమ్ వర్కర్ల జీతాలు పెంచకపోవడం తీవ్ర అన్యాయమని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 5,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను నోటీసు లేకుండా తొలగించడం ప్రభుత్వ-యాజమాన్యాల కలసి చేసిన దుర్వినియోగమన్నారు సిఐటియు 1974 రైల్వే పోరాటం నుండి ఇప్పటివరకు అన్ని రంగాల కార్మిక సమస్యలపై నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టు వదలని సంకల్పమే గెలుపు: పోలియోనూ జయించి ఉపాధ్యాయుడైన హరినాథ రెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట మండలం పోలు బుచ్చయ్యగారిపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు నల్లగొండు హరినాథ రెడ్డి జీవితం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. చిన్నత నంలో పోలియో బారిన పడి రెండు కాళ్లు పనిచేయ కపోయినా, చదువు పట్లున్న అచంచల నమ్మకంతో కష్టాలను జయించి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ఆత్మవి శ్వాసం, లక్ష్యబుద్ధి నూరిపోస్తున్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలను మరువకుండా వికలాంగ విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం అందించడం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనడం ఆయన వృత్తిలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. సేవాభావాన్ని గుర్తించిన ఆకేపాటి అమర్నాథరెడ్డి ఫౌండేషన్ “ఉత్తమ ఉపాధ్యాయుడు” పురస్కారం ప్రదానం చేయడంతో ఆయన సేవలు మరింత వెలుగులోకి వచ్చాయి శరీర వైకల్యం మనోబలాన్ని దెబ్బతీయకూడదని, సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని హరినాథ రెడ్డి జీవితం యువతకు-విద్యార్థులకు-వికలాంగులకు బలమైన సందేశంగా మారింది.

## అన్నమాచార్య కళాశాల అక్రమాలపై విద్యార్థుల విజయం - యాజమాన్యం రిఫండ్ జమ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట అన్నమాచార్య కళాశాలలో జరిగిన అక్రమాలపై విద్యార్థులు వ్యక్తం చేసిన ఆందోళన ఫలితమిచ్చింది. విద్యార్థుల సమస్యలను ముందుకు తెచ్చిన విద్యార్థి సంఘాల మద్దతుతో విషయం వెలుగులోకి రావడంతో, యాజమాన్యం తప్పును ఒప్పుకుని విద్యార్థులకు చెందాల్సిన మొత్తాన్ని పది రోజులు గడవకముందే వారి ఖాతాల్లో జమ చేసింది విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుండే విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులపై అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనలో విద్యార్థుల ఏకతైక్యం, సంఘాల ధైర్యవంతమైన పోరాటం స్పష్టంగా ప్రతిఫలించిందని పేర్కొన్నారు కళాశాలలో ఉన్న మరిన్ని అక్రమాలను కూడా వెలికితీయడానికి సిద్ధంగా ఉన్నామని సంఘ నాయకులు వెల్లడించారు. ఏ విద్యార్థికి సమస్య ఎదురైనా వెంటనే విద్యార్థి సంఘాలను సంప్రదించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం ఇతర విద్యాసంస్థలకు కూడా హెచ్చరికగా నిలిచింది.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల లోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో వైసీపీ నాయకుడు నాదెండ్ల అబ్దుల్ ఖుద్దూస్ మేనకోడ లు వివాహ వేడుకల్లోఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ , పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్ లు బుధవారంహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించా రు. ఈ కార్యక్రమంలో వైచైర్మన్ హాఫీజుల్లా, సర్వోత్తమ్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవం -2025 లో అద్భుత ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు- 20 విభాగాల్లో ఘన విజయం

ప్రజాభూమి, వేంపల్లె



కడప నగరం మరియాపురం లోని సెయింట్ జోసెఫ్స్ బాలికల పాఠశాల వేదికగా నవంబర్ 29 మరియు 30 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలోత్సవం - 2025 పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. అకాడమిక్ మరియు సాంస్కృతిక విభాగాల్లో తమ ప్రతిభను చాటుకొని పలు విభాగాల్లో మెరిసి పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 6000మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలకు తమ పాఠశాల నుండి 120మంది విద్యార్థులు 24 విభాగాల్లో పోటీ చేయగా, వారిలో 20 విభాగాల్లో అద్భుత విజయాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్, దేశభక్తి గీతా లు, డ్రాయింగ్, మట్టితో బొమ్మలు, స్టోరీ టెల్లింగ్, రైమ్స్, క్లాసికల్ డాన్స్, ఫాన్సీ డ్రెస్, వ్యాస రచన, బెస్ట్ ఫ్రం వేస్ట్, కార్టూన్ డ్రాయింగ్, మెమొరీ టెస్ట్ తదితర విభాగాల్లో విద్యార్థులు తమ కళా నైపుణ్యాలను చాటుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విజయాల కోసం శ్రమించిన విద్యార్థులను, మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను ఆయన అభినందిస్తూ భవిష్యత్తులో కూడా తమ పాఠశాల విద్యార్థులు చదువులో, క్రీడల్లో, సాంస్కృతిక విభాగాల్లో రాష్ట్ర స్థాయి - జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధిస్తారని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 8

గురువారం 04 డిసెంబర్ 2025


## చంద్రగిరి పట్టణంలో 'గంగమ్మ జాతర' మహా ఘట్టం ప్రారంభం

### మేళతాళాలు, కోలాహలం మధ్య నాలుగు గంగమ్మల వైభవ ప్రవేశం- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగే ప్రసిద్ధ గంగమ్మ జాతర మహోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం - నాలుగు గంగమ్మల ప్రతిమలు పట్టణంలోకి ప్రవేశించడం - భక్తి పూర్వక వాతావరణంలో జరిగింది. నాలుగు గంగమ్మల ప్రతిమలు అత్యంత వైభవ ప్రవేశం. బుధవారం ఉదయం 4 గంటలకు నాలుగు గంగమ్మల ప్రతిమల మూర్తులు మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాహలమైన ఆటపాటల నడుమ పట్టణం వైపు బయలుదేరాయి. నాలుగు గంగమ్మల ప్రతిమలు వందలాది మంది భక్తుల నడుమ ఊరేగింపుగా బయలుదేరాయి. ఆయా గంగమ్మల పిన పెద్దలు మరియు బలి భక్తులు వారి వారి గంగమ్మలను భక్తిశ్రద్ధలతో..అత్యంత కోలాహలంగా వారి వారి బలి వద్దకు తీసుకొని బయలుదేరారు. దారి పొడవునా..భక్తులు అమ్మవారికి భక్తితో పంచెను పరచి వాటి పై అరటి ఆకులను పరచి వాటి పై కుంభాలను ఉంచి పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ కోడి, పొట్టేళ్లను రక్త తర్పణం చేసి అమ్మ వారిని ప్రసన్నం చేసుకున్నారు. ఎటువంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా నాలుగు గంగమ్మలు విజయవంతంగా వారి వారి స్థానాలకు చేరుకోవడం జరిగింది. నాలుగు గంగమ్మల జాతర ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. ఆయన ఈ ప్రారంభ ఉత్సవాలలో అత్యంత ఉత్సాహంగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జాతర ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చిన ఈ అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాలను తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల ప్రజలు, భక్తులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## స్విమ్స్ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్సిటీలో ఫిజియోథెరపి విభాగం నందు పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని డా.జి.కామేశ్వరికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పి.హెచ్.డి పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థిని డా.జి.కామేశ్వరికి ఫ్యాకల్టీ ఆఫ్ ఫిజియోథెరపి విభాగం నందు కంపారిసన్ ఆఫ్ ది ఎఫికసి ఆఫ్‌లో లెవెల్ లేసర్ థెరపి వర్సెస్ అల్ట్రాసౌండ్ థెరపి ఆన్ పెరిక్రేనియన్ మయోఫెషియల్ ట్రిగ్గర్ పాయింట్స్ ఇన్ సబ్జెక్ట్స్ విత్ క్రానిక్ టెన్షన్ హెడ్‌ఎక్ అనే అంశము పై పరిశోధనను నిర్వహించారు. చీఫ్ గైడ్ అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి.శ్రీ కుమారి పర్యవేక్షణలో విద్యార్థిని డా.జి.కామేశ్వరి సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. శిల్పా కడియాల అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థిని డా. జి.కామేశ్వరిని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, డీన్ డా.అలోక్ సచన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, ఆర్.ఎం.ఓ. డా.కోటిరెడ్డి మరియు వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, అభినందనలు తెలియచేసారు...

## రైతన్న - మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకుడిగా తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం గాజుల మండ్యం పంచాయతీలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కలిసి రైతన్న- మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అన్నదాత సుఖీభవ పథక లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి స్థానిక రైతులకు ప్రభుత్వంచే అందిస్తున్న సబ్సిడీ పశువుల దాన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు...

## చంద్రగిరి పట్టణంలో వైభవంగా గంగమ్మ జాతర

### జాతర సందర్భంగా తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారె తీసుకు వచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుపతి జిల్లా తుమ్మలగుంట నందు జాతర సందర్భంగా తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారె తీసుకు వచ్చిన



చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. ప్రతి ఏటా గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ చేయడం ఆనవాయితీ. నాలుగు ప్రాంతాల్లో కొలువైన గంగమ్మ ప్రతిమలు. నాలుగు గంగమ్మలకు సారెను సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. దాసరి వీధి, జమండ్ల వీధి, ఆకు తోట వీధి, దిగువ వీధి కూడళ్లలో కొలువైన గంగమ్మ ప్రతిమలు. నాలుగు చోట్ల ఘన స్వాగతం పలికి అమ్మ వారి దర్శనం చేయించిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పిన పెద్దలు. నాలుగు ప్రాంతాల్లో కొలువైన గంగమ్మలకు లక్ష రూపాయలు అందజేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి. ఒక్కో చోట రూ.25 వేలు చొప్పున పిన పెద్దలకు అందజేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి...

## దిత్వ తుఫాను ముసురు కాస్త పలచబడింది

### మూడు రోజుల అరాచక వర్షాలకు బుధవారం ఐదు గంటల విరామం
### ఉపశమనంలోనైనా అప్రమత్తత మరిచొద్దని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



దిత్వ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురిసిన ఎడతెరపి లేని వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి గురయ్యాయి ముఖ్యంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారు జాము వరకు వర్షపాతం మరింత పెరగడంతో పలు ప్రాంతాలు నీట మునిగాయి. నగరంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం గణనీయంగా పెరగడంతో ప్రజలు ఇళ్లలోనే ఇరుక్కుపోయారు. అత్యవసర సేవల సిబ్బంది రాత్రంతా పహారా



కొనసాగించారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు వర్షానికి తాత్కాలిక విరామం లభించడం కొంత ఉపశమనాన్ని కలిగించింది. వర్షం ఆగిన వెంటనే రహదారులపై ట్రాఫిక్ చురుగ్గా మారింది. మూడు రోజులుగా ఇంటికే పరిమితమైన ప్రజలు అత్యవసర పనుల నిమిత్తం బయటకు బయలుదేరారు. అయితే అనేక రహదారుల పై గుంతలు, చెరువుల్లాంటి నీటి కుండాలు ఏర్పడటంతో ప్రయాణం కష్టసాధ్యమయ్యింది. అధికారులు తాత్కాలికంగా నీటి నిల్వలను పంపింగ్ చేసి తొలగించే చర్యలు ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ మూసుకుపోవడంతో



మురుగువెళ్లిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు అధిక జన సంచారం ఉన్న కూడళ్ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. వాతావరణ శాఖ అధికారులు దిత్వ తుఫాను ఇంకా పూర్తిగా బలహీనపడలేదని సముద్రం దాటే ప్రక్రియలో ఇంకా కొన్ని ప్రభావాలు కనిపించే అవకాశముందని తెలిపారు. బుధవారం రాత్రి మరియు గురువారం పలు చోట్ల మళ్లీ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేశారు. అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని అనవసర ప్రయాణాలు మానుకోవాలని ప్రజలకు సూచించారు. మొత్తం మీద ఐదు గంటల విరామం ప్రజలకు చల్లని గాలి తీసుకువచ్చినా..తుఫాను ప్రభావం పూర్తిగా తీరే వరకూ అప్రమత్తత తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు...

## వర్షం వస్తే అంగన్వాడీకి మా పిల్లలును పంపము..

- వర్షం వస్తే నీరు ఉరుస్తున్న ఎన్.బిటి కాలనీ అంగన్వాడీ కేంద్రం
- భయంతో కేంద్రానికి పిల్లలును ఎలా పంపించామంటారు అంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్న తల్లి దండ్రులు.
- ఎన్ని సార్లు పత్రిక కథనాలు వచ్చినా ఏ మార్పు లేని వైనం. ● భవనంలో ఎటు చూసినా నీటి ధారలే.
- ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ భవనం మారదు అంటున్న ప్రజలు.
- ఐ.సి.డి.ఎస్ మోడల్ కేంద్రముగా..పోషణ అభియాన్ కూడా ఎంపిక అయిన అంగన్వాడీ కేంద్రం..
- నిర్వహణలో గొప్ప భవనం చూస్తే అద్వానం.." పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందానా ఉంది.




ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామంలోని ఎన్.బి.టి కాలనీ అంగన్వాడీ కేంద్రం వర్షం వస్తే చాలు నీటి ధారలే కనిపిస్తాయి. గత 40 సంవత్సరాల క్రితం నల్లపురెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మరియు శ్రీనివాసుల రెడ్డిల పుణ్యమా అని ఇక్కడ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేశారు. గత 10 సంవత్సరాల నుండి వర్షానికి నీరు ఉరుస్తున్న అధికారులు వస్తున్నారు, చూస్తున్నారు, పోతున్నారు, తప్ప భవనంలో ఎటువంటి మార్పు లేదు. ప్రయోజనం కూడా లేదు అని గ్రామంలో పసి పిల్లల తల్లి దండ్రులు వాపోతున్నారు. నిర్వహణలో బాగున్నప్పటికీ భవనం పరిస్థితి చూస్తేనే తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రం మోడల్ హబ్ కేంద్రంగా..పోషణ అభియాన్ కేంద్రంగా కూడా ఎన్నిక కాబడింది. ఇప్పటి వరకు ఎన్నో సార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఎటువంటి మార్పు లేదని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వాలు మారిన భవనం తీరైతే మారట్లేదు అని గ్రామస్తులు అంటున్నారు. వర్షం వచ్చిన ప్రతి సారి తల్లిదండ్రులే పిల్లలను కేంద్రానికి పంపించడం మానేస్తున్నారు. ఈ తంతు ప్రతి సారి జరిగేదని తల్లిదండ్రులు గుర్తు చేస్తున్నారు. భవనం పరిస్థితి చూస్తే ఎటు చూసినా గోడ పగుళ్లు, నీటి ధారలు, భవనం పై మొక్కలు కనిపిస్తాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వం కొత్త భవనం నిర్మించవలసిందిగా గ్రామస్తుల కోరుతున్నారు...

## వరద ముంపు ప్రాంతాల్లో వైసీపీ యువ నాయకుడు విస్తృత పర్యటన

### అధైర్యపడొద్దు నేనున్నా.. సాయం అందిస్తా : యువనేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి దళితవాడ మరియు గిరిజన కాలనిలో గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకుడు నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గత రెండు మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దళితవాడ గిరిజన కాలని పూర్తిగా నీటమునిగాయి. నెల్లూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో మోకాలి లోతు వర్షపు నీరు చేరి విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకుని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. పాఠశాల ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీటిని చిన్నపాటి కాలువలు ఏర్పాటు చేసి వరద నీటిని బయటకుపంపారు. విద్యార్థులకు ధైర్యం చెప్పారు. గ్రామంలో నీట మునిగిన కుటుంబాలను పరామర్శించారు. గ్రామంలో నేలమట్టమైన పూరిళ్ళను పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో చర్చించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని అధికారులను కోరారు. పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. కాలనీల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలు కూడా పంచాయతీ అధికారులకు సిబ్బంది సహకరించాలని ప్రజలను కోరారు. మురుగు నీరు నిల్వ ఉండడం వలన ప్రజలు రోగాల భారినపడే ప్రమాదం ఉందని తెలియజేశారు. దెబ్బతిన్న దళిత గిరిజన ఇళ్లకు తమ వంతు సాయం అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో దళిత గిరిజనులు పలు సమస్యలను హరీష్ చంద్రా రెడ్డి దృష్టికి తెలిపారు. ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని ప్రజలెవరూ అధైర్య పడొద్దని అత్యవసర పరిస్థితుల్లో అధికారులను లేదా వారి సిబ్బందిని సంప్రదించి సహాయం పొందవచ్చునని తెలిపారు. ఈ వర్షాల కారణంగా నారుమడులు పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామంలోని పలువురు రైతులతో కలిసి గ్రామం చుట్టు పక్కల ఉన్న వాగులు, కాలువలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ పర్యవేక్షణలో ఉన్నారని ఎవరు ఆందోళన చెందవద్దని పలు సూచనలు ఇచ్చారు. ఎవరికి ఏసమస్య సంభవించినా నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు స్వచ్ఛంద సేవకులు పి.వి.ఎస్. నారాయణరావు, బొర్రా ఏడుకొండలు, రవికిరణ్, పిగిలం.హరీష్, తదితరులు ఉన్నారు...

## మీ భద్రతే... మా ప్రాధాన్యత

## - చిట్టమూరు తాసిల్దార్ నరేష్

**-లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్టి కాలనీకి చెందిన 12 కుటుంబాలకు అండగా - చిట్టమూరు మండల తాసిల్దార్**

**-12 కుటుంబాలను సురక్షితంగా రిలీఫ్ సెంటర్ కు తరలింపు.**

**-భోజన వసతి, మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే మెడికల్ క్యాంప్**

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టుమూరు

తిరుపతి జిల్లా చిట్టుమూరు మండలం లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్టి కాలనీకి చెందిన 12 కుటుంబాలకు అండగా చిట్టమూరు మండల తాసిల్దార్ 12 కుటుంబాలను సురక్షితంగా రిలీఫ్ సెంటర్ కు తరలించారు. భోజన వసతి, మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. చిట్టుమూరు తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ..ద్విత్వ తుఫాన్ ప్రభావంతో మండలంలో భారీ వర్షంలు పడడంతో లోతట్టు ప్రాంతమైన గుణపాడు రెవిన్యూ పరిధిలో గల ఎస్టీ కాలనీకి చెందిన 12 కుటుంబాలు నీట మునగడంతో ఆ కుటుంబాలను చిట్టమురు తాసిల్దార్ నరేష్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలను గుణపాడు బీసీ హాస్టల్ నందు రిలీఫ్ సెంటర్లో పెట్టడం జరిగిందని తెలిపారు. వెంటనే వారికి మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు అనంతరం భోజన వసతి కల్పిస్తున్నట్లు తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు ఎంపీడీవో ఉమామహేశ్వర రావు, సబ్ ఇన్స్పెక్టర్ చిన్న బలరామయ్య, డిప్యూటీ తాసిల్దార్ నిరంజన్, మరియు మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...



## ద్విత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి - తడ



దిత్వా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తుపాన్ ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ పరిశీలించి ప్రత్యక్షంగా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాటెంబెడు గ్రామం మరియు వాటంబేడు కుప్పం, కారిజాత, కాదలూరు పరిసర ప్రాంత ప్రజలను కలసి వారి సమస్యలను



అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో డ్రైన్, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి సంబంధిత అధికారులను జరిగిన పంట నష్టం పై సర్వే చేసి సమగ్ర నివేదిక అందజేయాలని అధికారులకు తెలియజేశారు. కాదలూరు గ్రామంలో



బ్రిడ్జ్ పైగా ప్రవహిస్తున్న నీరు ప్రజలకు ప్రమాదకరంగా మారుతోందని ఈ ప్రాంతానికి హై-లెవల్ బ్రిడ్జ్ అవసరమని సంబంధిత



శాఖకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ శ్రీధర్, సెల్వం, పలణి, సుదర్శన్, ఏకాంబరం, జయపాల్, సుధా, మాజీ సర్పంచ్ చంద్రయ్య, తాసిల్దార్ యన్.శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు...

# గత ఎన్నికలల్లో టీడీపీ బలహీనంగా ఉన్న పంచాయితీల పై సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత ఎన్నికలల్లో టీడీపీ బలహీనంగా ఉన్న పంచాయితీల పై సమీక్షించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు సమగ్ర సమీక్ష నిర్వహించిన తుడా చైర్మన్, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ బూత్ ల పరిశీలకుడిగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని నియమించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం. గత సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి తక్కువ ఓట్లు నమోదు అయిన పంచాయతీలను గుర్తించి పార్టీ బలోపేత చర్యలు చేపడుతున్న తెలుగు దేశం పార్టీ. ఈ సమీక్షలో భాగంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డితో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పలు పంచాయితీలను సందర్శించారు. స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి టీడీపీ ఓటు శాతాన్ని తగ్గడానికి గల కారణాలను లోతుగా పరిశీలించారు. గ్రామాల్లో పార్టీ బలం, బూత్ స్థాయి లోపాలు, గ్రౌండ్ లెవెల్ లో నాయకుల అభిప్రాయాలను విభేదాల వంటి అంశాలను వ్యక్తిగతంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకుడిగా ప్రతి పంచాయితీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో మాట్లాడి అంతర్గత వివాదాల పరిష్కారం దిశగా ముందుకు వెళతామని తెలిపారు. పంచాయతిలో నాయకులు, కార్యకర్తలతో విడి విడిగా మాట్లాడి సమగ్ర అధ్యయనం చేసి రిపోర్ట్ ను పార్టీ అధిష్టానానికి సమర్పిస్తామని తెలిపారు. పంచాయతీలలో చేపట్టవలసిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పన వంటి అంశాలపై స్థానిక నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీని విజయం కోసం కృషి చేయాలని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఎమ్మెల్యే గా బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ గా తాను ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్నామని పార్టీ నాయకులు కార్యకర్తలు ఎదుర్కుంటున్న సమస్యలు, పంచాయతీలో చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ నివేదికను త్వరలోనే పార్టీ అధిష్టానానికి సమర్పిస్తామని వ్యూహాత్మక చర్యలు, సూచనలను పార్టీ అధిష్టానానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు...

# రోడ్డు సమస్య పరిష్కరించాలి

- **మౌలిక వసతులు కల్పించాలని రోడ్డు ఎక్కిన మహిలు**
- **సంఘీభావం ప్రకటించిన సిపిఐ పార్టీ - నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా**

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



మున్సిపాలిటీలోని ఇందిరమ్మ వార్డులో రోడ్డు సమస్య పరిష్కరించాలని మౌలిక వసతులు కల్పించాలని రోడ్డు ఎక్కిన మహిళలు సంఘీభావ ప్రకటించినట్టు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా తెలిపారు. నగరి సిఐ, మున్సిపల్ అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్యను పరిష్కరించారు. గతంలో మున్సిపాలిటీ ప్రారంభించినప్పుడు ఇందిరమ్మకాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని,సుమారు 450 మందికి ఇంటి పట్టాలి ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికీ అక్కడ 300 కుటుంబాలు నివసించడం జరుగుతోందన్నారు.కానీ ఆ కాలనీకి సంబంధించి మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మారుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.అనేక సందర్భాల్లో అధికారులకు సమస్య పరిష్కరించమని కోరుకున్నా అధికారులు సమస్య పరిష్కరించలేదని మహిళలు రోడ్డు సమస్య తీవ్రమైన సమస్యగా పరిగణించి బుధవారం ఇందిరమ్మ కాలనీ రోడ్డు కోసం నిరసన తెలిపారు. రోడ్డు సమస్యను పరిష్కరించాలని, ఈ వర్షాలకు పూర్తిగా బురదమయమైన రోడ్డుని బాగు చేయాలని మహిళలు రోడ్డుపైన కూర్చొని నిరసన తెలియపరిచారు. ఈ సందర్భంగా వీరికి అండగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మవాడలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, రోడ్డు సమస్యలు, లైట్లు సమస్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో అధికారులు దృష్టికి,రాజకీయ నాయకులు తీసుకువెళ్లినా కనీసం స్పందించడం లేదన్నారు. ఓట్లేసి గెలిపించిన వార్డు కౌన్సిలర్ కూడా వారి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు రావడం లేదన్నారు. అనేక సందర్భాల్లో వారు ఇబ్బంది పడుతూ వేరే గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డుపైకి రావడానికి ప్రధాన కారణం అధికారులే అన్నారు. అందువల్ల ఇప్పటికైనా రోడ్డు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, అధికారులు, పోలీసు అధికారులు ప్రధానంగా నగరి సిఐ ఆందోళనకారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి బాధలను చూసిన వెంటనే రోడ్డు పరిష్కారానికి అప్పటికప్పుడే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువలన ఆందోళనకారులతో మాట్లాడి అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు సిరాఉద్దీన్,ఇందిరమ్మ వార్డు నాయకులు వేలు, నాగరాజు, ఆర్ముగం, బాబు, హేమలత,బుజ్జి, కళ, నిర్మల, గజలక్ష్మి, సుమతి రాధమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

**- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మరోసారి వైసీపీ ఎంపీలు గురుమూర్తి, మేడా రఘునాథ రెడ్డి వినతి**

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లాలో రైల్వే సేవల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌తో వైసీపీ లోక్‌సభ ఎంపీ మద్దిల గురుమూర్తి, రాజ్యసభ ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ మెంబర్ మేడా రఘునాధ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అభ్యర్థనలు చేశారు. తిరుపతి ప్రాంత రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయనకి వివరించారు. ముఖ్యంగా కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న బాలాజీ రైల్వే డివిజన్‌ను తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. దేశంలోనే తిరుపతి అత్యంత రద్దీ ఉన్న పుణ్యక్షేత్రం అని రైల్వే మంత్రికి వివరించారు. కాగా ప్రస్తుతానికి రైల్వే లైన్లు పలు డివిజన్లలో విభజించబడడంతో పరిపాలనా సమస్యలు, పనుల అనుమతుల కోసం జాప్యం, వెరసి సేవల నాణ్యతలో లోపాలు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రైల్వే స్టేషన్ కూడా రూ.300 కోట్లతో అప్‌గ్రేడేషన్ చేస్తుండడంతో బాలాజీ డివిజన్ ఏర్పాటు అవసరాన్ని మరింత బలపరుస్తుందని ఆయనకి స్పష్టం చేశారు. బాలాజీ డివిజన్ ఏర్పాటు అంశంపై ఎంపీ గురుమూర్తి గతంలో రెండు దఫాలు పార్లమెంటులో ప్రస్తావించిన విషయం విదితమే. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని అత్యవసరంగా ఆమోదించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. వెస్ట్ రైల్వే స్టేషన్‌లో దక్షిణం వైపు దారి మూసివేతతో ఎమ్మార్ పల్లి, పద్మావతి నగర్, ఎస్వీ నగర్, ఉల్లిపట్టెడ ప్రాంతాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, వారు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అత్యంత కీలకమని మంత్రికి వివరించారు. అలాగే నగరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి మేరకు పుత్తూరు యార్డ్ కిమీ 111/800-900 స్థానిక ధర్మరాజుల గుడి ఎదురుగా రైల్వే ట్రాక్ సమస్యను అధిగమించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ర్యాంపు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అదేవిధంగా, ప్రజలడిమాండ్ మేరకు వెందోడు,నాయుడుపేట రైల్వే స్టేషన్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని ఎంపీలుఆయనని కోరారు. నవజీవన్ ఎక్స్‌ప్రెస్, భగత్ కి కోఠి, ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లకు నాయుడుపేటలో స్టాపేజీ ఇవ్వడం, అలాగే కృష్ణా ఎక్స్‌ప్రెస్, తిరుపతి-పూరీ ఎక్స్‌ప్రెస్, తిరుమల ఎక్స్‌ప్రెస్ తోపాటుగా తిరుపతి, గూడూరు ప్యాసింజరు రైళ్లను పునరుద్ధరణ చేయాలని వారు అభ్యర్థించారు. తిరుపతి పరిసర ప్రాంతాల అభివృద్ధికి అత్యవసరమైన ఈ అంశాలను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీలు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.

# వర్క్ బోర్డ్ ఇన్సిపెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఏర్పాటు చేసిన జామియా మసీదు కొత్త కమిటీని రద్దు చేయాలి

## జామియా మసీదు పెద్దల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

నగరి ప్రకాశం రోడ్ లో ఉన్న జామియా మసీదు జమాత్ వాళ్లు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వర్క్ బోర్డు ఇన్సిపెక్టర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ జామియా మసీదు కొత్త కమిటీలు వేశారు. కొంత మందితో దొంగ కమిటీ వేసి అధికారులు అండదండలతో జామియా మసీదు ను స్వాదీనం చేసున్నారు. ఇది చట్టాన్ని రిత్యా నేరం. జామియా మసీదులో ఎలాంటి సంబందం లేని, పుత్తూరు మసీదుకు చెందిన వ్యక్తులకు కమిటీ సభ్యులుగా ఎలా అవకాశం కల్పిస్తారని ప్రశ్నచింఛ్చారు. రామ్నగర్ లో ఉన్న మదీనా మసీద్ చెందిన అధ్యక్షులుగా ఉన్న వ్యక్తిని నగరి జామియా మసీద్ అధ్యక్షులుగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. వర్క్ బోర్డు ఇన్సిపెక్టర్ తమకు కొత్త కమిటీ ఏర్పాటు గురించి జామియా మసీదు పెద్దలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా , రసీదులు ఇవ్వకుండా కమిటీ ఏర్పాటు చేయడం ఎంతవరకు సబబు అన్నారు.జామియా మసీదు జమాత్ వాళ్లకు తెలియకుండా కొత్త కమిటీలో జరిగిన నియామకాలు రద్దు చేయాలని, ఏళ్ల తరబడి మసీదుకు చందాలు చెల్లిస్తున్న జామియా మసీదు జమాత్ వాళ్లకు తెలియకుండా రాత్రికి రాత్రే కొత్త కమిటీలు వేసి మసీదును స్వాధీనం చేసుకోవడం నిబద్దనలకుపూర్తిగా వ్యతిరేకమని జాబియా మసీద్ పెద్దలు తెలిపారు. ఇదే విషయాన్ని ఆర్డీవో అనుపమ తెలియజేసి వినతిపత్రం అందజేయాలంటే ఆర్డీఓ అందుబాటులో లేరని, గురువారం జామియా మసీదు పెద్దలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఎస్పి, సిఐ లను కలిసి జరిగిన విషయం తెలియజేస్తామని తెలిపారు. ఇప్పటికైనా వర్క్ బోర్డ్ కమిటీ ఇన్సిపెక్టర్ పునరాలోచించి ఏకపక్షంగా ఏర్పాటు చేసిన జామియా మసీద్ కొత్త కమిటీని రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలుచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోజామియా మసీదు పెద్దలు పాల్గొన్నారు



# తిరుచానూరు నేతాజీ వీధిలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అసహ్యకర దృశ్యాలు

**- మలమూత్ర విసర్జన, మందుబాబుల అడ్డాగా మారిన ప్రమాదకర ప్రదేశం**

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు




తిరుచానూరు మెయిన్‌రోడ్ నుంచి నేతాజీ వీధికి మలుపులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రాంతం పూర్తిగా ప్రజలకు ఇబ్బందుల కేంద్రంగా మారి పోయింది. రక్షణ గేట్ లేకపోవడం, చుట్టూ ఎలాంటి భద్రతా చర్యలు లేకపోవడం వల్ల, ఈ ప్రదేశం ఇప్పుడు మలమూత్ర విసర్జన కేంద్రంగా, అలాగే మందుబాబుల అడ్డాగా మారింది. రోజూ రాకపోకలతో కిక్కిరిసే ఈ ప్రదేశంలో పక్కనే దుకాణాలు, చిన్నపిల్లలు వెళ్లే స్కూల్ మార్గం, మహిళల రాకపోకలున్నా పరిస్థితిని సరిచేయడానికి విద్యుత్ శాఖ, పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. ట్రాన్స్‌ఫార్మర్‌కు గేట్, కంచె లేకపోవడంతో కొందరు అక్కడే కూర్చొని మద్యం సేవించడం, ఆపై అక్కడే మూత్ర విసర్జన చేయడం, మరింతగా మల విసర్జన చేయడం జరుగుతుండటం వల్ల ప్రదేశం దుర్వాసనతో నిండిపోయి, పూర్తిగా అపరిశుభ్రంగా మారింది. రోజూ చిన్నపిల్లలు, మహిళలు ఈ దుర్గంధం మధ్యగా వెళ్లాల్సి వస్తోంది. పగలు ఏదో, రాత్రి అయితే పూర్తిగా మందుబాబుల అడ్డాగా మారిపోతుంది. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఇలా వదిలేస్తే ఎప్పుడైనా ప్రమాదం జరుగుతుంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ఫెక్షన్లు, దోమల పెరుగుదల, వ్యాధుల వ్యాప్తి, అలాగే విద్యుత్ ప్రమాదాలు అన్ని రకాల రిస్కులు ఒకేచోట నెలకొన్నా, సంబంధిత శాఖలు మాత్రం ఎలాంటి స్పందన చూపడం లేదు అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే రక్షణ గేట్, కంచె ఏర్పాటు చేయాలి పరిసరాలను శుభ్రపరచాలి ఈ ప్రాంతాన్ని పర్యవేక్షణలోకి తీసుకోవాలి అని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతలు ప్రమాదంలో ఉన్నా , అధికారులు మౌనం వహిస్తున్నారంటే బాధాకరం అని స్థానికులు అంటున్నారు.

# వర్షాలకు ప్రజలు అప్రమతంగా ఉండాలి

**వైస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరుజిల్లా యస్సి సెల్ ఉపాధ్యక్షులు ఎలావురు రమణయ్య**

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం నియోజకవర్గ ప్రజలు బంగాళాకతంలో బలహీన పడిన వాయుగుండం ప్రభావంతో దిత్వా తుపాన్ కారణంగా మరో రెండు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్ష సూచన ప్రకటించిన నేపథ్యంలో తీరం వెంబడి బలమైన ఇదురు గాలులు విస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమతంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దని తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తున్న పరిస్థితుల్లో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమతంగా ఉంటూ వాగులు వంకాల వద్దకు వెళ్ళారాదని చిన్న పిల్లల విషయంలో జాగ్రత్త పాటించాలని విధ్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే విధ్యుత్ అధికారులకి సమాచారం ఇవ్వాలని రెండు రోజులు భారీ వర్షానికి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తుపాన్ ప్రభావితం తగ్గుముఖం పడేవరకు ప్రజలుఅప్రమతంగా ఉండాలని ఉమ్మడి సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం చెందిన తిరుపతి జిల్లా వైస్సార్సీపీ పార్టీ యస్సి సెల్ ఉపాధ్యక్షులు ఎలావురు.రమణయ్య జాగ్రత్తగా ఉండాలని కోరారు...

# అంబేద్కర్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**సమానత్వం-విద్యా విస్తరణపై మహనీయుల ఆలోచనలు యువతకు చేరాలి**
**మాజీ మంత్రి పరసా వెంకటరత్నం**

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి ప్రెస్ క్లబ్



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విలువలను సామాజిక జీవితంలో మరింత బలంగా నెలకొల్పే లక్ష్యంతో, ఈనెల 6న ఉదయం 10 గంటలకు కచపి ఆడిటోరియంలో జరగనున్న అంబేద్కర్ వర్ధంతి సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజి మంత్రి డాక్టర్ పరసారత్నం పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో అసమానతలను తొలగించి ప్రతి పౌరుడికి న్యాయం, విద్య, అవకాశాలు అందించాలని కలలుగన్న మహనీయులు అంబేద్కర్, పూలే అని ఆయన గుర్తుచేశారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం చూపిన ధైర్యసాహాలు ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. అలాగే భారతదేశంలో బాలికా విద్యను ప్రోత్సహించి, వెనుకబడిన వర్గాలకు విద్యా హక్కును అందించిన మహాత్మ పూలే సేవలు ఈ రోజుకీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. విద్యే మానవుని ఆయుధం అని చెప్పిన అంబేద్కర్ -పూలే సిద్ధాంతాలను తరతరాలకు చేరే బాధ్యత మనందరిది. సమాజంలో వెనుకబడిన వర్గాలు, పేదలు, విద్య లేని కుటుంబాలు ఎదగాలంటే ఈ మహనీయుల ఆలోచనలు జీవన విధానంగా మారాలి" అని ఆయన పేర్కొన్నారు.తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. త్వరలో పేదవారికి ఉచిత వైద్య సహాయం అందించే 'అంబేద్కర్ %-% పూలే హెల్త్ మిషన్' ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు.విద్యకు అవకాశాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో జ్యోతిరావు పూలే పేరుతో లైబ్రరీలు, అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ కార్యక్రమాలకు ప్రజల సహకారం అత్యవసరమని కోరారు. "యువత సమాజ మార్పుకు పునాది. వారు అంబేద్కర్, పూలేల బోధనలను ఆచరణలో పెట్టితేనే అసలు మార్పు వస్తుంది" అని అభిప్రాయం వ్యక్తం చేశారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలపై నిపుణుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్టు డాక్టర్ పరసారత్నం తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో డీఎస్సీ నారాయణ, సతీష్ చంద్ర, జగదీష్, కుమార్ రెడ్డి, రాజేంద్ర, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సుధా రామకృష్ణన్ కి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్



ఏఐసీసీ పరిశీలకులు, పార్లమెంట్ సభ్యులు సుధారామకృష్ణన్, పిసిసి పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి, వెంకటగిరి నియో జకవర్గ సమీక్ష సమావేశం నిమిత్తం విచ్చేసిన సందర్భంగా రేణిగుంట ఎయిర్పో ర్ట్ నందు ఆమెకు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ చాకచక్యంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

**- ఆర్టీసి బస్‌కు తప్పిన ప్రమాదం**

ప్రజాభూమిప్రతినిధి – పెళ్లకూరు



పెళ్లకూరు మండలాల పరిధిలోని గ్రామాలైన దొమ్మరమిట్ట, పునబాక కండ్రిగ, పునబాకు రైస్ మిల్, ఆర్లపాడు, అర్ధమాల మీదుగా పుతేరి గ్రామానికి చేరుకునేటువంటి ఆర్టిసి బస్సు బుదువారం ఉదయం పునగాకు కండ్రిగ దగ్గర ప్రమాదానికి గురైంది. ఎదురుగా అధిక లోడుతో వస్తున్నా లారీకి దారి ఇవ్వబోయి ఆర్టీసి బస్ డ్రైవర్ కాస్త పక్కకు బస్ ను తిప్పపడంతో ఆ రోడ్డు పెద్దపెద్ద భారీ గుంతలలో పక్కకు బస్ వాలింది.వెంటనే ప్రమాదం గుర్తించిన ఆర్టీసి బస్ డ్రైవర్ చాకచక్యంతో బస్ లో ప్రయాణించేటువంటి దాదాపు 100 మంది ప్రయాణికులు, విద్యార్థినీ విద్యార్థులు బస్సులో నుండి క్రిందకు దిగడంతో ఎవ్వరికి ఏ ప్రమాదం జరగకుండా తృటిలో బయటపడ్డారు. ఇంకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# గంగమ్మ జాతర సందర్భంగా విరూపాక్షి చందు రెడ్డి స్వగృహానికి విచ్చేసిన డాలర్స్ దివాకర్ రెడ్డి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి గంగమ్మ జాతర సందర్బంగా పాతపేట కొత్తూరు వీధికి చెందిన విరూపాక్షి చంద్రశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు చందు రెడ్డి, రూపేష్ రెడ్డి ల ఆహ్వానం మేరకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వారి స్వగృహానికి విచ్చేసి కుటుంబ సభ్యుల ఆతిథ్యాన్ని స్వీకరించారు. కుటుంబ సభ్యులు చైర్మన్‌ను సంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి ఆప్యాయంగా పలకరించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి, ఆతిథ్యాన్ని స్వీకరించినందుకు చందు రెడ్డి కుటుంబ సభ్యులు దివాకర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాభూమి
తిరుపతి, చిత్తూరు
10
గురువారం 04 డిసెంబర్ 2025

# తమిళనాడు కేరళ సరిహద్దుల్లో విషాదం

- శబరిమల నుండి తిరుగు ప్రయాణంలో కారు ప్రమాదం తండ్రీకొడుకులు మృతి
- బుచ్చినాయుడు ఖండ్రిగ మండలానికి చెందిన అయ్యప్ప భక్తులు మృతి

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ







తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ మండలం కారణి గ్రామానికి చెందిన కుటుంబం శబరిమల అయ్యప్ప దర్శనం చేసుకుని ఆనందంగా స్వగ్రామానికి బయలుదేరిన నలుగురు సభ్యుల కుటుంబం ప్రయాణించే కారు తమిళనాడు-కేరళ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. సాధారణ ప్రయాణం ఒక్క క్షణంలోనే మృత్యుయాత్రగా మారి గ్రామమంతా శోకసంద్రంగా మారిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారులో వేణయ్య ఆయన కుమారుడు నరేష్ నరేష్ చిన్న కుమార్తె, అలాగే డ్రైవర్ తేజ ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. వాహనం తమిళనాడు కేరళ జాతీయ రహదారిపై దూసుకెళ్తుండగా మలుపు వద్ద అకస్మాత్తుగా అదుపుతప్పి మధ్య డివైడర్‌ను బలంగా ఢీకొట్టి పక్కనే ఉన్న కాలువలో పడింది ఢీకొన్న తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి, అందులో ఉన్నవారు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గురజాల వేణయ్య,(47) గురజాల నరేష్ (30)మృతి చెందగా, నరేష్ కుమార్తె చాతుర్య (9)స్వల్ప గాయాలతో బయటపడినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ తేజకు రెండు కాళ్లు విరిగిపోవడంతో అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగానే ఉన్నప్పటికీ, చికిత్స అందజేస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు అని సమాచారం. ప్రమాదవార్త తెలిసిన వెంటనే గ్రామస్థులు విచారంతో కుమిలిపోయారు. శబరిమల దర్శనం చేసి కుటుంబం సుఖంగా తిరిగి వస్తోందని భావించిన బంధువులు, వారి మృతదేహాలు ఇంటి బాట పడుతున్నాయన్న విషయాన్ని నమ్మలేకపోతున్నారు. గ్రామంలో విషాద వాతావరణం అలుముకుంది. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాన్ని పోలీసులు విశ్లేషిస్తున్నారు. మండలంలోని కారణి గ్రామంలో ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

# రైతన్న మీకోసం వర్క్‌షాప్ చంద్రగిరి గ్రామ రైతు సేవ కేంద్రంలో నిర్వహణ

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి.



చంద్రగిరి గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి రైతన్న మీకోసం'' కార్యక్రమంలో భాగంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతి రైతు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించడం, రైతుల నుండి అవసరమైన డేటాను సేకరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అందులో భాగంగా చంద్రగిరి గ్రామ రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ, అత్యాధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు ముఖ్యమంత్రి సూచించిన నీటి భద్రత, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, డిమాండ్ ఆధారిత పంటలకు ప్రభుత్వ మద్దతు ఇలాంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో పంటల ప్రణాళిక మరియు పెంపుదల గురించి కూడా రైతులతో చర్చించారు. సేంద్రీయ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున, రైతులు తమ వద్ద ఉన్న భూమిలో కనీసం కొంత విస్తీర్ణం అయినా సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చీనీ నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు రైతులు అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలు ఇచ్చారు. అలాగే ఉద్యాన కళాశాల విద్యార్థులు లో భాగంగా ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సందర్శించి, ఇక్కడ రైతులకు అందుతున్న సౌకర్యాలు మరియు పథకాల గురించి తెలుసుకున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పీ.జీ. విద్యార్థులు కూడా వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, ఏడీఏ ధనుంజయ రెడ్డి, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, చీనీ నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, కె.వి.కె.శాస్త్రవేత్త సుధాకర్, ఉద్యాన అధికారీ శైలజ, ఏఈఓ లు భరత్, మురళీధర్, ప్రజ్ఞ, అమీర్, ఈశ్వరి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న హేమాంబరధరరావు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



ఆనవాయితీగా జరిగే చంద్రగిరి నాలుగు గంగమ్మల జాతర అత్యుత్సాహంగా అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రగిరి పాతపేట దిగువ వీధిలోని గంగమ్మ తల్లి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కోడూరు అబ్జర్వర్ హేమాంభరదర రావు బుధవారం ఉదయం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు ఆయనను సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా హేమేంబరధర రావు జాతర ఉత్సవ కమిటీకి 5000 రూపాయలను విరాళం అందించారు. నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలు కలిగి ఉండేలా దీవించాలని ఆయన గంగమ్మను వేడుకున్నారు. దిగువ వీధి గంగమ్మను దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతమని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ రామిరెడ్డి పల్లె పంచాయతీ నాగయ్య గారి పల్లి యూనిట్ ఇంచార్జ్ నాగరాజ నాయుడు, హెచ్ పి గ్యాస్ బాలాజి, దిగవ వీధి గంగమ్మ బలి పినపెద్ద పాకాల సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

# గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది పంపిణి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీలోని లక్ష్మక్కకండ్రగా గ్రామంలో గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది పంపిణి చేశారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కే జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, కోట మండలం బిసి సెల్ అధ్యక్షులు పురిని.శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాధ్యత కుటుం బానికి బాధిత కుటుంబానికి చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఆనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యేని సహాయం అడిగితే..అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మాకు ఆర్థిక సహాయం అందజేశారు. వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోలేమని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కి, జలీల్ అహ్మద్ కి, మధు యాదవ్ కి, పురిని శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలియజేశారు...

# పన్నూరులో రైతన్న మీకోసం వర్క్ షాప్

ప్రజాభూమి ప్రతినిధి విజయపురం



మండలంలోని పన్నూరు, ఆలపాకం రైతు భరోసా కార్యాలయంలో ఏవో రజినీకుమారి రైతులకు బుధ వారం వర్క్ షాప్ ని ర్వహించారు. ఈ సందర్భగా ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా వినిపించారు. రైతులు నూతన పద్దతిలో సాగుచేయు విధానాలను, లాభసాటిగా చేయు విధానాలను వివరించారు. కార్యక్రమంలో సాగునీటి సంఘ అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, మాజీఎంపీపీ శివలింగం,నాయకులు బాబు, మహిళా రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల/హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణు దేవ్ వర్మ ను హైదరాబాద్ గవర్నర్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్ ను స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. ఈ సందర్భంగా టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు. గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు.

# కార్మికుల పక్షాన సిపిఐ గళం...

- భారీ వర్షాల ప్రభావంతో పనిలేక అల్లాడుతున్న కార్మికుల్ని ఆదుకోండి
- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి
- సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :





శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కార్మికుల జీవన విధానాన్ని అతలాకుతలం చేశాయి. ఎప్పుడూ కూలీ పనులపై ఆధారపడి బతుకును నెట్టుకొచ్చే కుటుంబాలు, అకస్మాత్తుగా వచ్చిన వర్షాలతో దినసరి ఆదాయం లేక బతుకుదెరువు కోసం అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం విస్మరిస్తోందని సిపిఐ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమల గురవయ్య తీవ్రంగా విమర్శించారు. వివరాలకు వెళ్తే..

**వర్షాల వల్ల పనులు పూర్తిగా నిలిచిపోయాయి...**

గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా నిర్మాణ రంగం, వ్యవసాయం, మిగతా దినసరి పనులు పూర్తిగా ఆగిపోయాయి. రోజుకు పనిచేస్తేనే రోజుకు తిండి దొరికే ఈ కార్మిక వర్గాలు, ఇప్పుడు ఇంట్లోనే ఖాళీగా ఉన్న పరిస్థితి నెలకొంది. పిల్లలకి పాలు, మందులు, కుటుంబ సభ్యులకి తిండి అన్నీ కష్టంగా మారాయని స్థానికులు చెబుతున్నారు.

**కనీసం తిండికీ తిప్పలేక పరిస్థితి దారుణం : సిపిఐ గురవయ్య**

ఈ నేపథ్యంలో సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య మాట్లాడుతూ కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కనీసం తిండికీ తిప్పలేక వున్న కుటుంబాలు వందల్లో ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే ముందుకు రాకపోతే పరిస్థితి మరింత విషమమవుతుంది అని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే రంగంలోకి దిగకపోవడం, ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ, కులం, రాజకీయాలు పక్కన బెట్టి కార్మికులను ఆదుకోవాలి. ఇలాంటి సమయంలో ప్రభుత్వ ప్రతినిధులు కనిపించకపోవడం దురదృష్టకరం అని గురవయ్య మండిపడ్డారు. ప్రభుత్వానికి సిపిఐ డిమాండ్లు ఇలా... సంక్షోభ పరిస్థితుల్లో కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేస్తూ సిపిఐ డిమాండ్లు చేశారు. అత్యవసర ఆహార భద్రత చర్యలు చేపట్టాలి. దినసరి కార్మికులకు వెంటనే నష్టపరిహారం ప్రకటించాలి. ప్రభావిత గ్రామాల్లో తాత్కాలిక ఉపాధి అవకాశాలు కల్పించాలి. వర్షాల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో రైతు కూలీ కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందించాలి. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ తీవ్ర ఉద్యమానికి సిద్ధంగా ఉందని గురవయ్య హెచ్చరించారు. ప్రజల కోసం, కార్మికుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం అని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

## – రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా..ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి







తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. నియోజకవర్గం పరిధిలోని తిరుపతి, పాకాల, రామచంద్రాపురం, చంద్రగిరి, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 37 లక్షల 40వేల 528 రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తేలిపిన లబ్ధిదారులు. కూటమి ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 37 లక్షల 40 వేల 528 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కళియంబాకంలో మోటారుకు కేబుల్ కట్చేసిన దొంగలు

## -దొంగలు బాబోయ్ దొంగలు

ప్రజాభూమి ప్రతినిధి విజయపురం



దొంగలు బాబోయ్. దొంగలు అంటూ మండలంలో రైతులు భయభ్రాంతులకు గురౌతున్నారు. మండలంలో ఏడాది కా -లంలో దొంగతనాలు పెరుగుతూనే వస్తున్నదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిట్లుబాటు కాని వ్యవసాయం చేస్తుంటే మూలిగే నక్కపై తాడిపండు పడిన ట్టు దొంగలు రైతులపై పడి దొంగతనాలు చేస్తున్నారు. నెల రోజుల్లో రెండు పర్యాయాలు కేబుల్ మార్చామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని క -ళియంబాకం, బూచివానత్తం, పన్నూరు సబ్జెస్టేషన్, ఇళ్ళత్తూరు ప్రాంతాలలో తరచూ వ్యవసాయ మోటారు వైర్లు, స్టాటర్లు దొంగలించడం ఆనవాయితీగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆలపాక కండ్రిగలో గ్రామానికి తాగునీరు సరఫరా చేయు మోటారులో రెండు నెలల కాలంలో మూడు పర్యా -యాలు కేబుల్ చోరీకి గురైనదని సర్పంచ్ బాబు వాపోయారు. మండలంలోని ఇళ్ళత్తూరులో ట్రాన్స్ఫార్మర్లో కాపర్ దొంగలించడం రైతులు ఇబ్బంది పడడం సర్వ సాధారణంగా మారిందని వాపోతున్నారు. చిన్న చిన్న దొంగతనాలు పోయి ఏకంగా పన్నూరు స్టేట్బ్యాంకులోనే చోరీకి ప్రయత్నం చేసి విఫలం కావడం దుమారం లే పుతుంది. దొంగలు మద్యం, గంజాయి మత్తుకు బానిసై ఇలా వ్యవహరిస్తున్నారని మండల వాసులు ఆరోపిస్తున్నారు.

# మా పూర్వీకుల స్థలంపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి



నాగలాపురం మండల కేంద్రంలోని స్థానిక సన్నిది వీదిలో గ్రామీణ బ్యాంకు వెనుక ఉన్న సర్వే నెం.969/45/బి లో పూరా విస్తీర్ణం 50-40 సెంట్లు ఖాళీ జాగా ఉంది. నాగలాపురం నడిబొడ్డున మా పూర్వీకులు సంపాదించి మాకు ఇచ్చిన స్థలాన్ని తిరుమల తిరుపతి దేవస్థానమునకు సంబందించినదని కొందరు ఆక్షేపిస్తున్నారు. మా పూర్వీకులు మాకు పరిశీలించి మాకు న్యాయం చేయాలని వీకేఎం వీదిలోని స్థానికులు బుధవారం తహశీల్దార్ హనుమాన్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అర్జీదారులు మాట్లాడుతూ సుమారు 120 సంవత్సరాలుగా 20 కుటుంబాలు వారు సదరు జాగా నందు ముందు వైపు ఇల్లు నిర్మించుకుని వెనుక వైపు చింత చెట్లను పెంచుకుని అనుభవిస్తున్నట్లు వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ భూములకు సంబంధించి టీటీడీకి సంబంధించిన భూములుగా చెప్పడానికి గాని, రెవెన్యూ వారికి చెందినదిగా చెప్పడానికి వీలులేదని వారు అన్నారు. ఈ భూములకు సంబంధించిన అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయని 20 కుటుంబాల వారుమా వద్ద ఉన్నాయని 20 కుటుంబాల వారు తాసిల్దారుకు వివరించారు. సదరు స్థలమును అక్రమించామని స్థానిక బజారు వీధికి చెందిన వెంకటేశులు శెట్టి కుమారుడు జె.శ్రీనివాసులు, మేమందరం కలిసి దేవస్థానమునకు సంబందించిన స్థలాన్ని ఆక్రమించామని నాలుగు రోజుల క్రితం తిరుపతి పెస్ క్లబ్లో మీడియాకు తప్పుడు సమాచారం ఇచ్చాడు. ఇదే విదంగా గతంలో అతను ఇచ్చిన తప్పుడు పిర్యాదుపై టిటిడి ఎస్టేట్ అధికారులు విచారించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ స్థలానికి టిటిడి దేవస్థానమునకు ఎటువంటి సంబందం లేదని నిగ్గు తేల్చారు. ఆ భూములు రెవెన్యూ వారికి చెందినట్లుగా ఎక్కడ అధికారులు లేవని అధికారులు అన్నారు. ప్రశాంతంగా ఉన్న మా పై తప్పుడు ప్రచారం చేసిన

# కోట మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సుడిగాలి పర్యటన

## తిరుపతి జిల్లా కోట మండలంలో దేవాల దిబ్బ, ఉత్తమ నెల్లూరు

ఉచ్చువారి పాలెం, కుక్కపాడు,

తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు ప్రజలను పరామర్శించారు. కోట పంచాయతీలోని శ్రీలక్ష్మి గిరిజన కాలనీలో కట్ట చివర నిర్మించికున్న పూరి ఇల్లు వర్షాలకు పడిపోయాయి. అవి చూసి గిరిజనుల అవస్థలు చూసి ఎమ్మెల్యే చలించి పోయారు. కోట పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న కల్వర్టు పూర్తిగా దెబ్బతిని రాకపోకలను ఇబ్బందులను గమనించిన ఆయన వెంటనే మరమ్మతులు చేయవలసిందిగా అధికారులు ఆదేశించారు.







శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ వాసుల ఇబ్బందులను స్థానిక నాయకులతో కలిసి అధికారులు పర్యవేక్షించాలని ప్రస్తుతం మరమ్మత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. వారికి పక్కా గృహాలు ఇంటి స్థలాలు లేని వారికి త్వరలో కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంటి స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ దాతృత్వంతో గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, కోట మండలం ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, కోట మండలం బిసి సెల్ అధ్యక్షులు పురిని శ్రీనివాసులు, కత్తి భాస్కర్, శంషుద్దీన్, పారా.సురేష్, సిద్దపరెడ్డి పోలమ్మ, మస్తాన్ భాషా, మీజూరు మధుబాబు, అక్బర్ బాషా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు...

# రుయా హాస్పిటల్ హె.డి.ఎస్ మెంబర్ గా జనసేన నేత మునస్వామి

## ఎమ్మెల్యే ఆరణి.శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రొసీడింగ్ ఆర్డర్ అందుకున్న మునస్వామి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి టౌన్



తిరుపతి జిల్లా తిరుపతిలోని రుయా హాస్పిటల్ హె.డి.ఎస్ మెంబర్ గా మునస్వామి నియమితులైన సందర్భంగా బుదవారం ప్రొసీడింగ్ ఆర్డర్ ను బుధవారం తిరుపతి శాసన సభ్యులు ఆరణి.శ్రీనివాసులు చేతుల మీదుగా మునస్వామి అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జనసేన నాయకులతో కలిసి మునస్వామిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. క్రమ శిక్షణతో కూడిన రాజకీయ పార్టీ జనసేన పార్టీ అని జనసేన ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకున్న వారికి జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తగిన ప్రాధాన్యతను కల్పిస్తారని పార్టీలో ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో నడుచుకోవాలని ఎమ్మెల్యే ఆరణి.శ్రీనివాసులు తెలియజేశారు. తిరుపతి జనసేన పార్టీ తరపున రుయా హాస్పిటల్ హె.డి.ఎస్ మెంబర్ గా మా పార్టీ సీనియర్ నాయకుడు మునస్వామి ఎన్నిక అవ్వడం చాలా సంతోషం గా ఉందని నగర అధ్యక్షుడు రాజారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం కష్టపడిన మరికొందరు నేతలకు గుర్తింపు దక్కుతుందని స్పష్టం చేశారు. నా పై నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చిన మా పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, తిరుపతి శాసన సభ్యులు ఆరణి.శ్రీనివాసులుకి మునస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. నా వంతు నేను రుయా హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..జనసేన పార్టీ నేతలు బాబ్జి, హరి శంకర్, సుభాషిని, సుమన్ బాబు, రాజమోహన్, మధు బాబు, రాజేష్ ఆచారి, కిషోర్, లక్ష్మి, మధులత, శిరీష, రాధా, బాలాజీ, పురుషోత్తం, శ్రావణ్, ఆది, రమేష్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, పవన్ కుమార్, సుజిత్, రమేష్ అతిథులు పాల్గొన్నారు...

# ప్రధాన మంత్రి స్వనిది పథకం కింద విరివిగా రుణాలు మంజూరు చేయాలి

## బ్యాంకర్లకు కేటాయించిన రుణాలను లక్ష్యం మేరకు మంజూరు చేయాలి

## ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి- తిరుపతి కలెక్టరేట్:




బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ రాజేష్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ ఆర్ ఎం పరమేశ్వర్ నాయక్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్ డి ఎం రవి కుమార్ లతో కలసి డి సి సి, డి ఎల్ ఆర్ సి 2 వ త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఎస్ హెచ్ జి లు రుణాలు మరియు వ్యవసాయ, పాడి రైతులకు రుణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. ప్రైవేట్ బ్యాంకర్లు అందరు విద్యా రుణాలను మంజూరు చేసి పురోగతి సాదించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా క్రాప్ ఇన్సురన్సు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. క్రాప్ లోన్స్ కు అర్హత కలిగిన లబ్దిదారులకు క్రాప్ ఇన్సురెన్స్ కవర్ అయ్యేలా చూడాలని తెలిపారు. బి.సి., ఎస్.సి, మైనారిటీ కార్పోరేషన్ రుణాలు అందరు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. పిఎంఈజిపి, ముద్ర, స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్ ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయా పథకాల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్ సంబందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా వ్యవసాయ, హార్టి కల్చర్, పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రసాద్, దాశరథ రామి రెడ్డి, రవి కుమార్, మెప్మా పిడి ఇఫ్రైన్, మేనేజర్లు, బ్యాంకర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 100 సంవత్సర శత జయంతి ఉత్సవం.

**మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్. కళ్యాణ మండపం నందు చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



మదనపల్లి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 100 సంవత్సర శత జయంతి ఉత్సవం ఎన్.వి.ఆర్. కళ్యాణ మండపం నందు చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శత జయంతి ఉత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు షాజహాన్ భాష, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, మురళీమోహన్, ఎమ్మెల్సీ కంచర్ల.శ్రీకాంత్ సహచరులతో కలసి పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..1924 లో గంగారపు.పెద్దారెడ్డి స్థాపించబడిన మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని మధ్య పేద తరగతి వారికి లోన్ల రూపంలో సహాయ సహకారాలు అందించడంలో ముందు వరుసలో ఉందని ఈ బ్యాంక్ 100 కోట్ల డిపాజిట్ 175 కోట్ల టర్నోవర్ తో రాష్ట్రంలోనే అగ్రగామిగా ముందుకు సాగుతుందన్నారు అని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళలకు స్వయం సహాయక సంఘాలు, ఉపాధి, భద్రతా, మహిళలకు నైపుణ్యత కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది అని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో ది - మదనపల్లి కోపరేటివ్ బ్యాంక్ వ్యవస్థాపకులు, చైర్మన్ అధ్యక్షులు, సిబ్బంది కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఆరూరు గ్రామ చెరువు వద్ద ముందస్తు చర్యలు

## ప్రజల సంరక్షనే ధ్యేయంగా ఆరూరు గ్రామ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



ఆరూరు పంచాయతీ పరిధిలోని చెంగాళమ్మ గుడి దగ్గర తుఫాన్ కారణంగా చెరువు నీరు భారీగా పెరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా సూచనలతో పంచాయతీ సెక్రటరీ జనార్ధన్ ఆధ్వర్యంలో చెరువు కట్ట తెగకుండా మట్టి అడ్డుకట్ట వేయటం, ప్రమాదాన్ని నివారించేందుకు పాలకులు ముందడుగు వేశారు.టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తురాజ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కాకి చెంగమ్మ భర్త ఏడుకొండలు, బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి నాయుడు, టిడిపి యువ నాయకులు రాకాతి సాయికిరణ్, నీటి సంఘం అధ్యక్షులు ఉక్కు నారాయణ ఉపాధ్యక్షులు గంగిశెట్టి రూపేష్, తదితరులు తుఫాన్ సమయంలో గ్రామ ప్రజల సురక్షకు రాత్రిపూట పగలపూట పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.పంచాయతీ లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకొని, ప్రజల ఇబ్బందులు ముందు,జాగ్రత్తలతో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు సమన్వయం సాయంతో తుఫాను ప్రభావనీ, పరిస్థితిని అదుపులో ఉంచారు.ప్రజలు సంక్షేమ సేవ కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉండే పాలకులు, అధికారి వర్గాలు తుఫాన్ ప్రభావాలకు తగినట్లుగా స్వగ్రామంలో హాట్‌లైన్ నిర్వహిస్తున్నారు. ఎలాంటి ఎమర్జెన్సీ పరిస్థితులకు వెంటనే స్పందిస్తూ భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆరూరు గ్రామంలో ప్రజల సురక్షిత జీవనానికి పంచాయతీ, టిడిపి నాయకుల పూర్తి సహకారం నిజమైన ఆదర్శంగా నిలుస్తోంది. కావలసిన సేవలు తక్షణంగా అందిస్తూ, ప్రజల విశ్వాసం పెంచుతున్నారు అని తెలియజేసారు.

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి..!

## తహసిల్దార్ సీతా మహాలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన జలదంకి మండల టిడిపి నేతలు

ప్రజాభూమి ప్రతినిధి - జలదంకి



నెల్లూరు జిల్లా జలదంకి మండలం లో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ సీతా మహాలక్ష్మిని జలదంకి మండల టిడిపి నేతలు కోరారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సీతా మహాలక్ష్మిని మర్యాద పూర్వకంగా మండల టిడిపి నేతలు కలిసి శాలువా పూల బోకెలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చేవూరు.జనార్ధన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, సొసెటి చైర్మన్ కరియావుల.అప్పలనాయుడు, చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చైర్మన్ పూనూరు.భాస్కర్ రెడ్డి, కంచర్ల.వినోద్ నాయుడు, మేకల శ్రీనివాసులు, గద్దె బ్రహ్మయ్య యాదవ్, కొండ్రాజు.బాలకృష్ణ యాదవ్, జాజుల.శివరామయ్య యాదవ్, మందపల్లి.మదన్ యాదవ్, సురే.మదన్ మోహన్ రెడ్డి, ఉన్నం.రవి కుమార్, కడియాల వినోద్ కుమార్, నక్క.మాధవ రావు, గుర్రం.ప్రవీణ్, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, వింత.సుబ్బారెడ్డి, చెరుకూరి.శ్రీనివాసులు, స్వర్ణ కొండపనాయుడు, కరియావుల శ్రీనివాసులు నాయుడు, ఉప్పుటూరి.సుధీర్ బాబు, గిరిబాబు, పాల్గొన్నారు...

# మానవతా దృక్పథంతో స్పందించిన అంబేద్కర్ సేవా సమితి యూత్

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం శ్యామ సుంద్రపురంలోని ద్విత్వ తుఫాన్ కారణంగా మంగళవారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా దంచి కొడుతున్న వర్షాలు నేపథ్యంలో కోట మండల కార్యాలయం సముదాయానికి అతి దగ్గర్లో ఉన్న దళిత ఉద్యమ నాయకుడు దాసరి.సుందరం ఇల్లు వరద దాటికి మూడు అడుగుల మేర నీటిలో మునిగిపోయింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచురణ చేయగా వందల మంది చదివి చూశారు కానీ బాధ్యత గల అధికారులు ప్రజా ప్రతినిదులు నాయకులు ఎవరూ స్పందించక పోవడంతో మానవతా దృక్పథంతో చిట్టమూరు మండలం గునపాడు గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి యువకులు స్పందించి బుధవారం దాసరి సుందరం ఇంటి చుట్టూ చేరిన వర్షపు నీరుని బయటకు పంపేందుకు వారి వంతు సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి అండగా మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. బాధ్యత గల అధికారులు నాయకులు తలదించుకునేలా సేవా భావంతో అంబేద్కర్ సేవాసమితి యువకులు ముందుకు రావడంతో దాసరి సుందరం కుటుంబం వారికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం.శివ ప్రసాద్, న్యాయవాది అశోక్ కాంబ్లే, మీజూరు.మురళి, పరందమయ్య, పత్రి.వెంకట రమణయ్య, తూపిలి రంజిత్, వినోద్, రాజశేఖర్, శ్రీహరి, శ్రీనాథ్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు...

# డిసెంబర్ 4న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం

## కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

# విద్యాహక్కు, నైపుణ్య అభివృద్ధి, బాల్యవివాహాలపై అవగాహన



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

విద్యాహక్కు, నైపుణ్య అభివృద్ధి, బాల్యవివాహాలపై అవగాహన సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి కేంద్రాలు తనిఖీ జరిగింది. వినోబా నగర్ అంగన్వాడి కేంద్రం నందు విద్యాహక్కు, నైపుణ్య అభివృద్ధి, బాల్యవివాహాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీలో పిల్లలకు సేవలు సక్రమంగా చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కాలంజేరి, కృష్ణాపురం, వినోబా నగర్, బి.కే బేడు, నందనం అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పాల్గొన్నారు.

# నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు టౌన్



నెల్లూరు జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు వెంకటగిరి నియో జకవర్గ వైసీపీ ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రెడ్డిని నెల్లూరు లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసిన మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపే ప్రక్రియ పై చర్చించారు. ఈ సమావేశంలో.. చిల్లకూరు మండల కన్వీనర్ మధురెడ్డి, మల్లు.విజయ్ కుమార్ రెడ్డి, చిట్టమూరు. రాజారెడ్డి, పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, వీరి.చలపతిరావు, కొండూరు.అనీల్ బాబు, నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి, కలువ.బాల శంకర్ రెడ్డి, చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# సహస్ర ద్వీపాలంకరణ- పూలంగి సేవ - ఫల పుష్పఅలంకరణలో శ్రీ మల్లేశ్వర స్వామి.!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డు నందు గల శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో కార్తిక దీపోత్సవం సందర్భంగాఉదయం స్వామివారికి సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం గావించి ఫల పుష్పఅలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు.సాయంత్రం ఆలయ ప్రధాన అర్చకులు డా"ఆర్. శివకుమార్ శర్మ శివపార్వతుల ఉత్సవమూర్తులకుఅభిషేకం నిర్వహించి,పూలంగి సేవ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అనంతరం ఆలయ ఆవరణంలో కార్తిక దీపోత్సవం సందర్భంగా సహస్ర దీపాలంకరణ నిర్వహించిరి. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా మొక్కల వెంకటరమణారెడ్డి,మొక్కల కుమార్ రాజా రెడ్డి,రేవతి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొని ఆలయంలో దీపాలు వెలిగించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంతోపాటు రూరల్ మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప బుధవారం తెలిపారు. స్వామి వివేకానంద ప్రాథమిక పాఠశాలలో ఎస్. జి, ఇందిరాగాంధీ ఉర్దూ పాఠశాలలో, పోర్ట్ ఎమ్.పి. ఎల్ ఉర్దూ పాఠశాల, మోడల్ కాలనీలో ఉర్దూ పాఠశాలలో ఎస్.జి. పి ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు, రవీంద్రనాథ్ ఠాగూర్ ఉన్నత పాఠశాల, మదర్ థెరిసా ప్రాథమిక పాఠశాలలో తెలుగు విభాగంలో ఎస్.జి. టి ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే జాకీర్ హుస్సేన్ ఉన్నత పాఠశాల, రవీంద్రనాథ్ ఠాగూర్ ఉన్నత పాఠశాల, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉన్నత పాఠశాలల్లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అజీజియా ఉన్నత పాఠశాల, రవీంద్రనాథ్ ఠాగూర్ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్, ఆర్టీసీ కాలనీలో ఉన్నత పాఠశాలలో గణిత బోధించడానికి స్కూల్ అసిస్టెంట్, పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మద్దాల కుటుంబం ఆర్థిక సహకారం

ప్రజా భూమి, లేపాక్షి :



మండల పరిధిలోని కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దాల మారుతి ప్రసాద్ తన భార్య లేట్ మద్దాల సునీతమ్మ జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయలను అయ్యప్ప స్వాములకు అందజేశారు. దాతల సహకారంతో కొండూరులో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాన్ని అయ్యప్ప మాల ధారులు చేపట్టారు. ఆలయం పనులు శరవేగంగా సాగుతున్నాయి. దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

## జిల్లా కేంద్రంగా ప్రకటించేవరకు ఆందోళనలు

-ఎంఐఎం నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అన్ని విధాలా అభివృద్ధి చెందిన హిందూపురం కేంద్రంగా శ్రీసత్య సాయి జిల్లాను ప్రకటించాలని ఎంఐఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఇమ్రాన్, మున్నాలు మాట్లాడుతూ, హిందూపురం పట్టణం బ్రిటీష్ పరిపాలన కాలంలో పురపాలక సంఘంగా ఏర్పడిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెందడంతో పాటు అటు వ్యాపారం రంగంలో ఇటు పారిశ్రామిక రంగంలో సైతం అభివృద్ధి చెందిందని తెలిపారు. దీంతో పాటు టిడిపికి ఓటమి ఎరుగని కోటగా నిలుస్తోందని, జిల్లా విభజన సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సైతం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేయడంతో పాటు నిరసన కార్యక్రమాలు సైతం చేశారని తెలిపారు. దీంతో జిల్లా కేంద్రం కోసం కృషి చేయాలని బాలకృష్ణకు ఇప్పటికే పలు మార్లు విన్నవించామన్నారు. ఇప్పటికైనా బాలకృష్ణ జిల్లా కేంద్రం కోసం ముఖ్యమంతితో చర్చించాలన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం ఆధ్వర్యంలో అందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు అజాద్ భాషా, నూర్ అహ్మద్, షఫీ, షారుక్, నయజ్, షేక్ రిజ్వాన్, తౌఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమానంగా చూస్తారు: చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ,ధర్మవరం



ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సమానంగా చూస్తారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొంతమంది తెలంగాణ నాయకులు కోనసీమ గూర్చి అసభ్యంగా మాట్లాడడం అనేది అవాస్తవమని, పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని తెలిపారు. తెలంగాణ ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడలేదని వారు స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాల అన్నదే పవన్ లక్ష్యం అని తెలిపారు.. అంతేకాకుండా పనిగట్టుకొని బురద జల్లడం ఇకనైనా తెలంగాణ రాజకీయ నాయకులు మానుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో పేర్ని నాని లాంటివారు పవన్ కళ్యాణ్ పై అనవసరమైన విమర్శలు చేయడం మానుకోవాలని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రజలు 11 సీట్లకే పరిమితం చేయడం మరిచిపోయారా, వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ దాఖలాలు ఉండవని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి ఏపీలో ఎన్నో అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని, ప్రతిపక్షాలు అభివృద్ధిని ఓర్వలేకనే విమర్శలు చేయడం, బురద జల్లడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు.

## కొండూరు ఉన్నత పాఠశాలలో మేజర్ ధ్యాన్చంద్ వర్ధంతి

ప్రజాభూమి, లేపాక్షి :

మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు ఆధ్వర్యంలో భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ధ్యాన్చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో లక్ష్యసాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మన పాఠశాల నుండి 8 మంది రాష్ట్రస్థాయికి వివిధ క్రీడల్లో ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో పి డి



శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత మెరుగు పడాలి

**గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్థరహితంగా పరిష్కరించరాదు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు**

**రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని మరింత మెరుగు పరచాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కోసం తీసుకుంటున్న చర్యలు, వచ్చిన అర్జీల వివరాలు, పరిష్కారం చేసిన అర్జీలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా వివరించారు. పీజీఆర్ఎ స్ కు వచ్చిన అర్జీదారుడి అర్జీని కంప్యూటర్ పెట్టుకొని వారు ఏ సమస్య మీద వచ్చారు అనేది వివరించి, అనంతరం గ్రీవెన్స్ నమోదు చేసుకుని అర్జీలు తీసుకుంటున్నామని, పిజిఆర్ఎస్ కోసం కలెక్టరేట్ లో కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరిస్తున్నామని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యాదృచ్ఛికంగా పలు పీజిఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని మంత్రి పయ్యావుల కేశవ్ తనిఖీ చేసి ఫోన్ ద్వారా అర్జీదారులతో మాట్లాడారు. మీ అర్జీకి సరైన పరిష్కారం చూపారా, మీరు సంతృప్తిగా ఉన్నారా అంటూ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుందన్నారు. గ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్థరహితంగా పరిష్కరించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ సిస్టం) కార్యక్రమం గురించి అందరికీ అర్థం కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అర్జీదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రతి వారం సమీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన గ్రీవెన్స్ పరిష్కారం కాకపోతే చెడ్డ పేరు వస్తుందని, కింది వారికి అర్జీల పరిష్కారంలో ఉన్న సీరియస్ నెస్ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. ప్రభుత్వంపై నమ్మకం పోకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా జరగాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాక ఆడిట్ చేయాలని, ఆడిట్





అయిపోయినవి కూడా యాదృచ్ఛికంగా మంత్రి తనిఖీ చేశారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలని, పరిధిలో పరిష్కా రంపై ప్రత్యేక డ్రైవ్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కారం చేశారు, ఎన్ని పెండింగ్ ఉన్నాయి, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఇప్పటివరకు దాదాపు 50,000 పైగా అర్జీలు రాగా అందులో 35,000 దాకా పరిష్కారం చేసాం ప్రెస్ మీట్ లో మంత్రి ప య్యావుల కేశవ్ అధికారులతో సమీక్ష అనంత రం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సంబంధిత అధికారులకు, జిల్లా యంత్రాంగానికి, రాజకీయ వ్యవస్థకు వస్తున్నటువంటి ఫిర్యాదుల మీద, ఫిర్యాదులని పరిష్కారం చేయడానికి ఏ రకమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు అనే దాని మీద ఈరోజు సుదీర్ఘంగా అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికని సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పి ప్రజల్ని కోరడం జరిగిందని, దాని మీద ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వివిధ స్థాయిల్లో అర్జీలు, దరఖాస్తులు ఇవ్వడం జరుగుతోందన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో ఏ రకంగా పరిష్కారం చేస్తున్నారు అనేదానిపై సమీక్ష ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు పిజిఆర్ఎస్ ద్వారా దాదాపు 50,000 పైగా అర్జీలు రావడం జరిగిందని, అందులో 35,000 దాకా ఇప్పటికీ పరిష్కారం చేశామన్నారు. ఈ వ్యవస్థలో ఇంకా ఇంప్రూవ్ చేయాల్సింది చాలా ఉందని, కొన్ని పరిష్కారం అయినవి, పరిష్కారం కానటువంటివి కూడా అయినట్టుగా చూపించడం లాంటివి జరుగుతా ఉంటే, ముఖ్యమంత్రి మూడు అంచెల వ్యవస్థని, నాలుగు అంచెల వ్యవస్థని ఏర్పాటు చేద్దాం అనే దానిపై ఇప్పటికీ చెక్ పెట్టారన్నారు. ఏదైనా ఒక అధికారి, తనకు వచ్చినటువంటి ఫిర్యాదుని పరిష్కరించబడిందని కారణాలు చెప్పి క్లోజ్ చేస్తే, జిల్లాలో ఉన్నటువంటి ప్రీ ఆడిట్ టీం దగ్గర నుంచి, కాల్ సెంటర్ దగ్గర నుంచి ప్రతి ఫిర్యాదు మీద ఫిర్యాదుదారుడికి ఫోన్ వెళ్తుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడిందా లేదా అనేటువంటిది కనుక్కోవడం జరుగుతుందని, ఆ సమస్య పరిష్కారం చేయబడలేదని అంటే, దాన్ని తిరిగి అదే పరిష్కారాన్ని ఓపెన్ చేసి ఆ అధికారికి కూడా దాన్ని ఫార్వర్డ్ చేయడం జరుగుతుందన్నారు. అర్థరహితంగా పరిష్కరించిన అధికారుల మీద చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నా కూడా, ఒకేసారి ఇట్లా చేయడం కన్నా ఒకటికి రెండుసార్లు చెప్పి పని చేయించాలనేటువంటి ఉద్దేశంతో దాని మీద ఒత్తిడి పెట్టి డ్రైవ్ చేయడం జరుగుతోందన్నారు. ఈరోజు సమీక్ష చేసినప్పుడు కొన్ని కొన్ని లోపాలు కూడా గుర్తించామన్నారు. ఒక స్థాయిలో ఇచ్చిన అర్జీ, అతని స్థాయి ఉన్నంత మేరకు పరిష్కారం చేసి అతను క్లోజ్ చేసినప్పుడు సమస్య పరిష్కారం కాలేదు కానీ అతని బాధ్యత తీరిపోయిందని చెబుతున్నారన్నారు. మనకున్నటువంటి సాఫ్ట్వేర్ లో ఇప్పటిదాకా దాన్ని అక్కడికే క్లోజర్ చూపించి, మీరు పై అధికారిని కలవండి అని చెప్పేసేవారని, అలా కాకుండా మార్పులు చేయాలని చెప్పామన్నారు. ఒక ఫిర్యాదుదారుడికి ఖచ్చితంగా ఒక రెస్పాన్సిబుల్ పర్సన్ ఇప్పుడు ఫిక్స్ అవుతాడన్నారు. సాధ్యమైనంత మేరకు సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ఎక్కువగా సమస్యలు రెవెన్యూ, పోలీస్ మీద వస్తున్నాయని, 50 శాతం దాకా ఈ రెండు వ్యవస్థల్లోనూ అర్జీలు వస్తున్నాయని, మరింత లోతుగా అవగాహన చేసుకోవడం కోసం సమీక్ష నిర్వహించామని, దీనిపై జిల్లా కలెక్టర్ ని సమీక్ష చేయమని చెప్పామని, మేము కూడా ఎప్పుడు అవకాశం కుదిరితే అప్పుడు దాని మీద రివ్యూలు చేసి, గ్రీవెన్స్ పరిష్కారాన్ని పెంచాలనుకుంటున్నామన్నారు. గ్రీవెన్స్ పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, వాటి పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో టాప్ ప్రయారిటీ గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం మీద కూడా దృష్టి పెట్టడం జరుగుతుందని, ప్రతి అర్జీని కూడా ప్రత్యేక అర్జీగానే భావించి ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రభుత్వంపై నమ్మకంతోనే అర్జీలు వస్తున్నాయని, ప్రతి అర్జీకి పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, కేఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, మహిళా పిఎస్ డిఎస్పీ మహబూబ్ భాష, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జడ్పి డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, డిపిఓ నాగరాజునాయుడు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అనుమతి లేకుండా భూములు సేకరిస్తే ప్రతిఘటిస్తాం

-ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. రామ్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభివృద్ధి పేరుతో రైతుల అనుమతులు లేకుండా భూములను సేకరిస్తే రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.రామ్ కుమార్ పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలంతో పాటు లేపాక్షి, సోమందేపల్లి మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రభుత్వ భూసేకరణతో వ్యవసాయ భూములను తీసుకుంటున్న విషయమై బుధవారం హిందూపురం మండలంలోని రాచపల్లి, చలివెందుల, మలుగూరు, చెర్లోపల్లి, బాలంపల్లి కొండూరు తదితర గ్రామాలలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పర్యటించి భూములు కోల్పోతున్న రైతులను కలిసి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, తమకు ఇష్టం లేకున్నా ప్రభుత్వం బలవంతంగా భూమిని తీసుకొంటోందని నాయకుల ముందు వాపోయారు. ఇది చాలదన్నట్లు గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకుల మాట్లాడుతూ, స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి 90 శాతం మంది రైతులు నిరాకరిస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం బలవంతంగా భూసే కరణ చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని, ప్రభుత్వం ప్రజాభిప్రాయాలకు భిన్నంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. గత 15, 20 సంవత్సరాల క్రితం పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మడకశిర, పరిగి లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం, ఓడిసి ప్రాంతాలలో వేలాది ఎకరాలు భూ సేకరణ పేరుతో రైతుల నుంచి భూములను లాక్కోవడం జరిగిందన్నారు. సేకరించిన భూముల్లో ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను సైతం ప్రభుత్వాలు తీసుకురాలేదన్నారు. సేకరించిన భూములను తిరిగి అ రైతులకే ఇస్తూ వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వాలు ఇప్పటి వరకు స్థాపించిన పరిశ్రమల్లో స్థానికులకు ఎంత మందికి ఉపాధి కల్పించారు, ఆయా ప్రాంతాలను ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. చిలమత్తూరు వద్ద ఇదే టీడీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో రాగ మయూరి అనే సంస్థకు కేటాయించిన భూముల్లో ప్రస్తుతం వెంచర్లు వేసి భూమిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కొంత మంది పారిశ్రామికవేత్తలు కారుచౌకగా భూమిని ప్రభుత్వం నుండి తీసుకుని, అదే భూమిని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి వందల కోట్లు రుణాలు తీసుకుంటున్నారన్నారు. సేకరించిన భూముల్లో పరిశ్రమలు రాక ఆ భూములన్నీ బీడు భూములుగా మారిపోవడంతో పాటు రియల్ ఎస్టేట్, మనీ లాండరింగ్ సాధనంగా భూములు మారుతున్నాయన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఆ పార్టీ వారు రైతులను, రైతుల భూములను కామధేనువు లాగా మార్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విమర్శలు చేసి అధికారంలోకి రాగానే అదే విధానాలను అమలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం వీరికి అండగా ఉందన్నారు. అభివృద్ధికి రైతు సంఘం వ్యతిరేకం కాదని, అభివృద్ధి పేరుతో పంటలు పండే భూములను చిన్న, సన్నకారు,మధ్యతరగతి రైతుల భూములను లాక్కోవడం తగదన్నారు. రైతుల అనుమతి లేకుండా భూములను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చైతన్య గంగిరెడ్డి, పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి, ఓ.పి.డి.ఆర్ శ్రీనివాసులు, ఎన్.యు. సి.ఐ నాయకులు గిరి, రంగనాయకులు, రైతు సంఘం నాయకులు కాసీం, కార్మిక నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు భూమి పూజ

- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి గుంతకల్లు:



మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో దాదాపు రూ.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతులమీదుగా బుధవారం భూమి పూజ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ముందుగా ఎమ్మెల్యే తన సోదరులు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులుతో కలసి నెట్టికంటి ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వ హయాంలో కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపడుతుండడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇందుకు ముఖ్యంగా కసాపురం గ్రామస్తుల భాగస్వామ్యం, సహకారం ఉండటం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిపల్లి విజయరాజు మాట్లాడుతూ నవోదయ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ రాజేందర్ రెడ్డి (రాయచూరు) దాతృత్వంతో రూ. 2, కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో రాతితో విమాన గోపురం, గర్భాలయం, అర్ధ మండపం నిర్మాణాలు చేపడతామన్నారు.

అలాగే హైదరా బాద్ కు చెందిన చల్లా అంజన్ ప్రసాద్, వింధ్యా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ దాతృతంతో రూ.2 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో దేవస్థానముఖ మండపం నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే వి. మంజునాథ్ (బెంగళూరు) దాతృ తంతో రూ. 2 కోట్ల వ్యయంతో దేవాలయ శిఖ రానికి ఒక కేజీ బంగారంతో కలశం, రాతి ధ్వజస్తంభం ఏర్పాటు చేయనున్నమన్నారు.

స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుల దాతృత్వంతో రూ. ఒక కోటి 50 లక్షల వ్యయంతో రాతితో దేవాలయ యాగశాల, హోమశాల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. రూ.35 లక్షల వ్యయంతో దేవస్థానం నిధులతో లడ్డు, పులిహోర ప్రసాదాల తయారీ, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు.

అలాగే రూ.20 లక్షల వ్యయంతో దేవస్థానం నిధులతో దేవస్థానం పరిపాలన కార్యాలయం, ఆర్జితసేవల బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. భక్తుల దాతృత్వంతో శివాలయం వద్ద రూ.14 కోట్ల 96 లక్షల అంచనా వ్యయం తో వసతి గదుల నిర్మాణం చేపట్టనున్నమన్నారు.

ఈ కార్యక్ర మంలో దేవస్థాన అనువం శిక ధర్మకర్త కే సుగు ణమ్మ, ఆలయ ఏఈఓ ఓంకారం వెంకటేశ్వర్లు, అర్చ కులు, వేద పండి తులు, ఆలయ సిబ్బంది, భక్తు లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్, ఆర్వోబీలను త్వరగా పూర్తి చేయండి

- రైల్వే మంత్రికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.
- కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఏలూరు ఎంపీ.
- భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ పనులు త్వరగా మొదలుపెట్టాలని విజ్ఞప్తి.
- 100 శాతం రైల్వే నిధులు కేటాయించాలని కోరిన ఎంపీ.
- 11 ఆర్వోబీ లకు అనుమతులు వచ్చినా పనుల మొదలుకాని విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

హైదరాబాద్, విశాఖ మధ్య దాదాపు 150 కిలోమీటర్ల దూరం తగ్గించి, నాలుగు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలు, మూడు ఎస్టి అసెంబ్లీ నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ వెళ్లే అత్యంత ముఖ్యమైన భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ పనులను త్వరగా చేపట్టాల్సిందిగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ, భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ కు సంబంధించి డీపీఆర్ సిద్ధమైందని అధికారులు చెబుతున్నారని, దానిపై త్వరగానే నిర్ణయం తీసుకొని పనులు వెంటనే మొదలుపెట్టే విధంగా రైల్వే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఒక లేఖను కేంద్ర మంత్రికి అందించారు. ఈ రైల్వే లైన్ కోసం అవసరమైన భూమిని ఉచితంగా అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పిన ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఆర్థిక వనరులు తక్కువగా ఉన్న కారణంగా 100 శాతం రైల్వే నిధులతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని గతంలోనే కోరిన విషయాన్ని కూడా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన లేఖలో గుర్తుచేశారు.

అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే మంజూరైన 11 ఆర్వోబీ/ ఆర్యూబీల పనులను కూడా త్వరగా మొదలు పెట్టాలని కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మరో లేఖ అందించారు. ఎంపీ కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో.. భీమడోలు (ఎల్ సి 361), కైకరం( ఎల్ సి 364), (ఎల్ సి 365), ఉంగుటూరు ( ఎల్ సి 366), ఏలూరు పవర్ పేట (ఎల్ సి 347), పంగిడిగూడెం ( ఎల్ సి 352, 354), (ఎల్ సి 355), పూళ్ల ( ఎల్ సి 363 బి) బాదంపూడి (ఎల్ సి 369) ఉన్నాయి. ఈ రైల్వే గేట్ల వద్ద ఆర్వోబీలతో పాటు, వట్లూరు గేట్ సమీపంలో అండర్ పాస్ లేకపోవటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వట్లూరు, సౌరిపురం, హౌసింగ్ బోర్డు కాలనీల ప్రజలు, సమీప కాలేజీల విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఆర్యూబీ నిర్మాణం కూడా త్వరగా చేపట్టాలని ఎంపీ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్వోబీల విషయాన్ని గతంలో అనేకసార్లు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని కూడా ఎంపీ తన లేఖలో గుర్తు చేశారు. చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఈ ఆర్వోబీలకు సంబంధించి స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలలో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో, రైల్వే అధికారులతో సంయుక్త సమావేశాలు కూడా జరిగాయని, ఇటీవల క్షేత్ర స్థాయి పరిశీలన కూడా జరిగిందని ఎంపీ వెల్లడించారు. అయినప్పటికీ పనులు మొదలు పెట్టడం ఆలస్యం అవుతున్న కారణంగా మరోసారి ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రాధాన్యత ప్రాతిపదికన ఈ ఆర్వోబీల పనులను త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాల్సిందిగా తన లేఖలలో కేంద్ర రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.



## ఏలూరు ఎంపీ కార్యాలయంలో దివ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులను సన్మానించి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, టిడిపి నేత ముమ్మడి చింతయ్య పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజా భూమిప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో ఇటీవల పమ్మి రాము ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి బుధవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ 10,000 రూపాయల నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని వడ్డిగూడెం, శ్రీరామగిరి, ములకలపల్లి, కుందులూరు పంచాయతీలకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు లేక ఆయా పంచాయతీల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఉన్నత అధికారులు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిలను నియమించాలని టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ప్రాజెక్టు ఆఫీసర్ శుభం నొక్వాల్ కు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు లేని నాలుగు పంచాయతీలకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులు లను నియమించాలని కోరుతూ టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ వినతి పత్రాన్ని అందించారు.

## నాటుసారా రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించాలి

### నాటుసారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యేక ఉపాధి..

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



నాటుసారా రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం నాటుసారా తయారీని విడిచిపెట్టిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి (మార్పు) కార్యక్రమాల పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాను నాటుసారాను పూర్తిగా నిర్మూలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీదారు లు నాటుసారా జోలికి వెళ్లకుండా గౌరప్రదమైన మార్గాన్ని ఎంపికచేసుకునేలా వారిలో మార్పు తీసుకురావాలన్నారు. నాటుసారా విడిచిన కుటుంబాలను ఆదుకునేందుకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా సర్వే నిర్వహించి వారికి పెన్షన్లు, గృహాలు మంజూరు, స్వయం ఉపాధి రుణాలు మంజూరు వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మంజూరు చేసేందుకు నాటుసారా ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అవసరమైన అనువైన ఉపాధికార్యక్రమాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా తయారీ ని వదిలి ని కుటుంబాలకు గతంలో నవోదయం ద్వారా చాలా కుటుంబాలకు ఉపాధికి వివిధ శాఖల ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. వారు తిరిగి నాటుసారా తయారీ జోలికి వెళితే కఠిన చర్యలు ఉంటాయని తెలియజేయాలన్నారు. సమావేశంలో ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ఏ . సి.ప్రభుకుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఏ . ఆవులయ్య, డీఆర్డీఏ పీడీ ఆర్. విజయరాజు, ఎక్సయిజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమల యాత్రికులకు ప్రత్యేక రైళ్లు

- ఏలూరు ఎంపీకి రైల్వే మంత్రి సమాధానం
- ఈ సీజన్లో శబరిమలకు 200 ప్రత్యేక ట్రిప్పులు నడుపుతున్న రైల్వే శాఖ.
- విశాఖపట్నం నుంచి 20, కాకినాడ నుంచి 18 ప్రత్యేక రైళ్లు.
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానం.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



మండల - మకరవిళక్కు సీజన్ సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని శబరిమలకు ఏపీ నుంచి సాధారణ, ప్రత్యేక రైళ్ల ద్వారా మొత్తంగా 200 ట్రిప్పులు నడుపుతున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ ఏడాది మండల - మకరవిళక్కు సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ నుండి, ముఖ్యంగా విశాఖపట్నం, కాకినాడల నుంచి శబరిమల వెళ్ళే అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేశారా, చేస్తే ఎన్ని రైళ్లు ఏర్పాటు చేశారనే సమాచారం కోరుతూ లోక్ సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.

దాదాపు రెండు నెలలు ఉండే ఈ సీజన్ లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే, తూర్పు కోస్తా రైల్వే ద్వారా శబరిమలకు సాధారణ, ప్రత్యేక రైళ్ల ద్వారా మొత్తంగా 200 ట్రిప్పులు నడుపుతున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో బాగా విశాఖ పట్నం నుంచి 20 ప్రత్యేక రైళ్లు, కాకినాడ నుంచి 18 ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఇచ్చిన సమాధానంలో కేంద్ర మంత్రి వివరించారు.

## మదర్ తెరిసా ఆశ్రమంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుక

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట



రావులపాలెం - మండలంలోని ఊబలంక గ్రామంలోని మదర్ తెరిసా ఆశ్రమంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్సి రూపశిల్పి, విక్టరీ గ్రూప్ అధినేత డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి అలియాస్ విక్టరీ వెంకట్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పిల్లలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, మనోధైర్యం, ఆత్మవిశ్వాసమే వీరి బలం అని సమాజం ప్రేమతో అండగా నిలిస్తే దివ్యాంగులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ఆశ్రమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరులు కొక్కిరిగడ్డ లక్ష్మీ నరసింహమూర్తి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రేమ, ఆప్యాయతతో వ్యవహరించాలన్నారు.

ఆశ్రమం కన్వీనర్ నడింపల్లి సుబ్బరాజు వర్మ, ఆర్గనైజర్ నల్లమిల్లి వీరరాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వహకుడు దిడ్ల ఆశ కిషోర్ ఇటువంటి పిల్లలకు సేవ చేయడం తమ అదృష్టమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మల్లిడి చిట్టి రెడ్డి, సత్తి బాలు రెడ్డి, ఎస్.ఎం.సి. చైర్మన్ మేడపాటి సురేశ్వర రెడ్డి, నల్లమిల్లి సుబ్బిరామిరెడ్డి, నల్లమిల్లి సత్తిరెడ్డి, తమలంపూడి తాతరెడ్డి, షేక్ ఇస్మాయిల్, బోయిడి వెంకన్న బాబు, మేడపాటి చంద్ర సుబ్బారెడ్డి, మేడపాటి కాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలంలో అకాడమిక్ ఇన్స్పెక్టర్ల నియామకానికి ప్రభుత్వ ఉత్తర్వులు

### ఎం ఈ ఓ లు బి. అబ్బాయి, వరలక్ష్మిలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి నుండి విద్యా సంవత్సరం 2025-26 కొరకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకంపై ప్రకటన చేశారని ఎం.ఈ.ఓ లు బి.అబ్బాయి వరలక్ష్మిలు బుధవారం తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులలో తత్కాలిక పద్ధతిలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. ప్రతి పాఠశాలకు కేటాయించిన అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల వివరాలు ఈ దిగువ తెలపబడినట్లు వారు తెలిపారు. ఏలేశ్వరం మండలంలో పోస్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లింగంపర్తి లో స్కూల్ అసిస్టెంట్ సోషల్, స్కూల్ అసిస్టెంట్ హిందీ ఏలేశ్వరం మండలంలో 2 పోస్టులకు అప్లై చేసుకొవచ్చునని చెప్పారు .అలాగే విద్యా అర్హతలు స్కూల్ అసిస్టెంట్ సోషల్ కి డిగ్రీ, బి ఈ డి అలాగే స్కూల్ అసిస్టెంట్ హిందీ డిగ్రీ, హిందీ పండిట్ ట్రైనింగ్. దరఖాస్తుల సమర్పణఅర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను మండల విద్యాశాఖాధికారి (ఎం ఈ ఓ ) ఏలేశ్వరం కార్యాలయం ఈనెల ఐదో తేదీ సాయంత్రం లోపు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో అందిన అన్ని దరఖాస్తులు జిల్లా విద్యా అధికారులకు పంపబడతాయని ఎం ఈ ఓ లు అబ్బాయి, వరలక్ష్మి లు తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నారు. జిల్లా విద్యా అధికారులు అభ్యర్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని మండల విద్యాశాఖ అధికారి బి.అబ్బాయి వరలక్ష్మి లు తెలిపారు. అకాడమిక్, ప్రొఫెషనల్ అర్హతలకు 75 : 25 నిష్పత్తిలో మార్కులు పరిగణనలోకి తీసుకోబడతాయన్నారు. గ్రామం లేక మండలానికి చెందిన స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. గౌరవభృతి 12 వేల ఐదు వందల రూపాయలు ఇవ్వబడుతుందని మండల విద్యాశాఖాధికార్లు బుధవారం తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతో... రైతులకు మేలు


-ఏ ఎం సి చైర్మన్ విజయ్ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



రైతన్నా మీకోసం కార్యక్రమం. రైతన్నా...మీకోసం కార్యక్రమం బుధవారం పాలకొల్లు మండ లంలో గ్రామ గ్రామాన జరిగింది. ఆయా గ్రామాల్లో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సందడి చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న మేలును గుర్తు చేసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులంతా తాము పండించిన ధాన్యాన్ని కూడా అమ్ముకోలేని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు అనుభవించేవా రుమని, నేడు స్వేచ్ఛగా అమ్ముకోవడంతోపాటు 24 గంటల్లో బ్యాంకుల్లో నిధులు జమ అవు తున్నాయని రైతుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ రైతాంగానికి కూటమి ప్రభుత్వంతోపాటు మంత్రి రామానాయుడు మేలు జరిగే అనేక నిర్ణయాలు తీసుకున్నారని, తద్వారా రైతు ప్రభుత్వం గా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏ ఎం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్, సర్పంచ్ లక్ష్మి కుమారి, సర్పంచ్ రాపాక కరుణాకర్, సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, సర్పంచ్ చ సర్పంచ్ చోప్పల రజిని, ఎంపిటిసి నున్నబోయిన సత్యనారాయణ, ఎంపీటీసీ సాగ సత్యనా రాయణ, పాముల రజిని కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, పణుతుల సూర్యచంద్రరావు కామిశెట్టి రంగారావు, కౌరు సందీప్ కుమార్, ఎల్లపు లోకేష్, రాయి ప్రసాద్, ఇంటి శ్రీరాముడు, నెక్కంటి ఆదినారాయణ, నీలం నారాయణమూర్తి మేడిది జాన్ రాజ్ గ్రామ రైతులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడా నేతల అండదండలతో భూ కబ్జాలు
### దొరికిన కాడికి దోచుకుంటున్న స్పందించని అధికారుల తీరుపై మండి పడుతున్నా గ్రామస్తులు




ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

మైసన్నగూడెం లో ప్రభుత్వ భూమి ఆక్రమణల నేపథ్యంలో రెవిన్యూ అధికారులు విచారణ గ్రామంలో రాళ్ళగుట్ట సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి చేసి పొగాకు బ్యారెన్ లు కడుతున్న వైనం దాదాపు నిర్మాణాలు పూర్తి అయ్యే స్థాయికి వచ్చిన కూడా స్పందించని గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడైనా గుడిసెలు వేసుకుంటే క్షణాల్లో వాలిపోయే అధికారులు ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసి పొగాకు బ్యారెన్ లు కడుతుంటే ఏమి చేస్తున్నట్లు ఇదే భూమిని పాఠశాల నిర్మాణానికి అనుమతి అడిగితే పక్కన పడవేసిన అధికారులు భూమి ఆక్రమణల నేపథ్యంలో భారీ మొత్తంలో నగదు చేతులు మారినట్లు గ్రామంలో గుసగుసలు నగదు చేతులు మారడం తోనే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ప్రభుత్వ భూమి ఆక్రమణల నేపథ్యంలో విచారణకు ఆదేశించిన జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ గ్రామంలో తశిల్దార్ స్లీవ జోజీ విచారణ.

## భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి ఇరుముడులు నిర్వహించాలి

-పీఠం గురుస్వామి- నాగరాజు




ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామిని పూజించి పీఠముడులు ఎత్తుకోవాలని గురుస్వామి మామిళ్ళ నాగరాజు అన్నారు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో తాటియకులగూడెం గ్రామ పంచాయతీలో కొలువైయున్న రాముల వారి ఆలయంలో ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు రామాలయంలో 41 రోజులు పాటు పీఠం ఏర్పాటు గురుస్వామి మామిళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు నిర్వహించి, ఇరుముడిలను ధరించి జంగారెడ్డిగూడెం వేయించేసిన మద్ది ఆంజనేయస్వామి, మద్యక్షేత్రానికి మేళ తాళాలతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు , కూరాకుల లక్ష్మణ్, మేకల శ్రీను, మాగంటి బాలకృష్ణ, కూరాకుల ప్రవీణ్, నేరుసు సుబ్బారావు, మామిళ్ళ సీతారామయ్య, ఆలయ కమిటీ యూత్ మెంబర్స్ గురు స్వామి మామిళ్ల నాగరాజు, కుందేటి సురేష్, రాయి పవన్, కూరాకుల నాగరాజు, వేటూరి శివ, కూరాకుల సత్యనారాయణ గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో సాగనంపారు.

## పోలవరం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం



మండలంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో భవిత టీచర్ పి గీత ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఎల్ సత్యనారాయణ పాల్గొని ప్రపంచ దివ్యంగుల దినోత్సవం కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు. అనంతరం ఒక్కో విద్యార్థికి వాటర్ బాటిల్, పెన్సిల్, పెన్, బుక్ కిట్టును ఎంఈఓ చేతుల మీదుగా అందజేసి చిన్నారులకు స్నాక్స్, చాక్లెట్లు పంచిపెట్టినట్లు భవిత టీచర్ పి గీత తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని అన్నారు. అంగవైకల్యం ఉండి కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అందుకున్న వారు ఎందరో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని భవిత విద్యార్థులు అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో బ్లైండ్ ప్రపంచ క్రికెట్ కప్ పోటీలలో భారత మహిళా బ్లైండ్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకోవడం దేశానికి, మహిళలకు, అందులకు ఎంతో గర్వకారణం అన్నారు. కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయాలు సొంతమవుతాయని, ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్ సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు కే లక్ష్మీకాంతం, ఎస్ భవాని, భవిత టీచర్ గీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దత్త నామస్మరణతో మరోమోగిన పిఠాపురం

### మండల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి తో పట్టణం అంతా పాదయాత్రతో - పాదగయకు చేరుకున్న దత్తస్వాములు



ప్రజాభూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంలో శ్రీ రాజు రాజేశ్వరి సమీప ఉమా కుక్కేశ్వర స్వామి వారు అమ్మవారిని పదో శక్తి పీఠం పురోహితిక దేవి అమ్మవారు న్నారు స్వయంభు శ్రీ దత్తాత్రేయ స్వామివారి బుధవారం తెల్లవారు ఝామున నుండి పిఠాపురం పట్టణం ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయ దత్తాత్రేయ ఆలయంలో దత్త దీక్ష పూర్తిచేకున్న దత్త స్వాములు వందల సంఖ్యలో ఇరుముడి ని శిరస్సున ధరించి దత్తనమ స్మరణతో పిఠాపురం పట్టణం అంతా పాదయాత్ర నిర్వహించడంతో పట్టణం అంతా దత్తనమం తో మారుమోగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేకం గా స్వామి వారి పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ పల్లకి సేవలో పాలుపంచుకొనేందుకు పట్టణ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధ లతో కనులవిందు గా స్వామివారి నీ ఊరేగించారు అనంతరం తిరిగి పాదగయ దత్త క్షేత్రం కి చేరుకొని స్వామివారికి ఇరుముడి సమర్పించి భజనలు చేసి ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాటంశెట్టి . జగన్మోహన్ శ్రీనివాస్, సూపర్డెంట్, మరియు ఆలయ సిబ్బంది పురోహితులు పట్టణ దత్త భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పిఠాపురం దత్త ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త ఆధ్వర్యంలో న్యాచురల్ స్టార్ నాని దత్త హెూమం



ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దత్తాత్రేయ ప్రచారకుడు లక్ష్మీనారాయణ దత్త ఆధ్వర్యంలో సినీ హీరో నేచురల్ స్టార్ నాని స్వగృహం హైదరాబాద్ లో దత్తా హెూమం నిర్వహించారు. పిఠాపురం పుణ్యక్షేత్రం మహిమను వివరించి దత్తాత్రేయ మహత్యాన్ని వివరించడం జరిగింది. పిఠాపురం దత్త ఉపాసకులు లక్ష్మీనారాయణ దత్త స్వామి ఈ సందర్భంగా హీరో నాని దత్త ప్రచారకుడు లక్ష్మీనారాయణ దత్త ఆధ్వర్యంలో హెూమం జరిపించడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన ప్రవచనాలు చాలా మందికి భక్తి మార్గంలో నడిచే విధంగా ఆయన ప్రయాణం నిత్యం దత్తుడు తోనే ఉంటుందని అటువంటి మహానుభావుడు మా ఇంటికి రావడం పూజ చేయించడం దత్త హెూమం చేయడం. అంతా దత్త అనుగ్రహం అని నాచురల్ స్టార్ నాని అన్నారు .తొందర్లోనే పిఠాపురం వస్తానని పిఠాపురం అంటే తనకు ఎంతో ఇష్టమని ఆయన తెలిపారు అనంతరం లక్ష్మీనారాయణ దత్త కు సాళువ కప్పి పులమలతో సత్కరించి ఆశీర్వాదం కోరారు.

## రైతన్న మీకోసం వర్క్ షాప్ లో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్ జె వి రామ్మోహన్ రావు



ప్రజా భూమి ప్రతినిధి–ఏటపాక

గన్నవరం రైతు సేవ కేంద్రంలో జరిగిన రైతన్న మీకోసం వర్క్ షాప్ లో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎస్ జె వి రామ్మోహన్ రావు పాల్గొని , రైతుల యొక్క పొలాల వద్దకు వెళ్లి వారి యొక్క పంట ను పరిశీలించి వచ్చే ఖరీఫ్ రబీ సీజన్ లో ఏ పంటలు ఎంచుకోవాలి రైతులకు ఏ పంటలు పండిస్తే మన ఏరియాలో లాభదాయకంగా ఉంటాయో , పంటలు పెంపునకు కావలసిన ప్రోత్సాహకాలు రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు అలాగే ఎరువులు తగ్గించడం వంటి విషయాలను ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీ కంటే రాజు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోళ్ళ పుల్లయ్య , మార్కెట్ కమిటీ మెంబర్ గంధం జయమ్మ , ములిసెట్టి శివాజీ , మండల వ్యవసాయ అధికారి ఎ. దుర్గా రమేష్ , పంచాయతీ సెక్రెటరీ సింగవరపు సురేష్ , సొసైటీ సీఈవో నాగేశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉల్లి ఉదయ్ కిరణ్ , సచివాల సిబ్బంది మరియు గ్రామరైతులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం




ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం లో మెప్మా ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. అనంతరం వారి కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరం వైద్యలు వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమానికి నగర పంచాయతీ 14 వ వార్డు కౌన్సెలర్ టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూది. నారాయణ స్వామి ముఖ్య అతిథి గా హాజరై వికలాంగుల సంక్షేమం ఉద్దేశించి పలు విషయాలు తెలిపారు. టౌన్ విభిన్న ప్రతిభ వంతుల సంఘం ప్రెసిడెంట్ కర్రోతు రమేష్ ని దుశాలువాతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సెలర్లు, కమిషనర్ సూర్య ప్రకాష్ మెప్మా టీఎంసీ ప్రసాద్ సి ఓ నాయుడు డి ఈ ఓ.రమేష్, ఆర్ పి లు లు పాల్గొన్నారు.

### రైతు బాగుంటేనే

## రాష్ట్రం బాగుంటుందనేదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యం

- రైతుల అవగాహన కోసమే వర్క్ షాపులు.
- దేవరపల్లి వర్క్ షాప్ లో యువనేత బందారు సంజీవ్.



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తద్వారా దేశం బాగుపడుతుందనేది కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని యువ నాయకులు బందారు సంజీవ్ అన్నారు. బుధవారం దేవరపల్లి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రబీ, ఖరీఫ్, రబీ వరుసగా మూడు పంట కాలాలను పరిగణనలోకి తీసుకుని పెట్టుబడి, దిగుబడులు, లాభనష్టాల అంచనాకు వ్యవసాయ అధికారులు రానున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకం కలిపి రెండు విడతల్లో రైతులు ఖాతాల్లో రూ. 14వేలను జమ చేయడం జరిగిందన్నారు. త్వరలో మూడో విడతలో మిగిలిన రూ. 6వేలను జమ చేయడం జరుగుతుందన్నారు. కోనసీమలో, మన నియోజకవర్గంలో వరి, అరటి కొబ్బరి ప్రధాన పంటలుగా ఉన్నాయని, వాటికి అనుబంధంగా స్మాల్ స్కేల్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం రాయతీలు ఇస్తుందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు ప్రధానంగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశగా కృషి చేయాలన్నారు. స్థానిక నాయకులు రహదారుల అభివృద్ధి కోసం అడిగారని ఈ అంశాన్ని ఎమ్మెల్యే బందారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లి తప్పకుండా రహదారుల అభివృద్ధి కి సైతం కృషి చేస్తానన్నారు.

## సచివాలయ భవనం మరియు రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు



రాజోలు మండలం మెరకపాలెం గ్రామ పంచాయతిలో రూ 28.50 లక్షలతో నిర్మించిన 3 సి.సి. రోడ్లలో 2 రోడ్లు(1. గిడుగు నారాయణ ప్రసాద్ ఇంటినుండి గిడుగువారిపాలెం వరకు 2. అడబాల సూర్యనారాయణ ఇంటినుండి సోమిశెట్టి సోమశేఖర్ ఫీల్డ్ వరకు) మరియు రూ 40.00 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శాసన సభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి ఉపాధి హామీ పథకంలో భాగంగా అనేక గ్రామీణ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దాదాపు 1000 గ్రామీణ రోడ్లు నియోజకవర్గంలో అవసరం ఉండగా వాటిలో దాదాపు 50% మనం పూర్తి చేసుకున్నాం అని అన్నారు. గతంలో ఈ రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండేది అని దానిని వెడల్పు చేసుకొని నేడు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన సర్పంచ్ని అభినందించారు. అదే విధంగా 40 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిన భవనాన్ని ఉపాధి హామీ నిధులు, దాతల సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. భవనానికి స్థలాన్ని సమకూర్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్థలదాతను, సర్పంచ్ ని, సహకరించిన ఇతర దాతలను దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, మెరకపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రోన్ తో మందులు పిచ్చికారిపై రైతులకు అవగాహన సదస్సు

- మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఆర్ యు కె రైతన్న మీకోసం...
- ప్రోగ్రాం నిమిత్తం ఈరోజు వర్క్ షాప్ లు కండక్ట్ చేయడం జరిగింది



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని కొన్ని గ్రామాలలో ఆ యొక్క వర్క్ షాప్లో రైతులకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు లైవ్ స్ట్రీమింగ్ రైతులకు చూపించడం జరిగింది రైతులకు అవసర మైనటువంటి వర్క్ ప్లాన్ తయారుచేసి పంపించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమంలో రైతులు సంబంధించి వ్యవసాయ యంత్ర పరికరాలు అవసరమని రైతులు కోరడమైనది. వ్యవసాయ యాంత్రికరణకు సంబంధించి ఈ డ్రోన్ యొక్క ఉపయోగం గురించి దాని యొక్క ఆవశ్యకత గురించి రైతులకు సవివరంగా మండల వ్యవసాయ అధికారిని వారు వివరించడం జరిగింది,డ్రోన్ సహాయంతో ఒక ఎకరం పొలం పది నిమిషాలు సమయంలో మనకి స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని తద్వారా రైతులకు సమయం ఆదా అవుతుందని మరియు ఈ స్ప్రేయింగ్ కి ఎకరానికి 400 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఇందులో భాగంగా కూటురు,కొండ్రాజుపేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని వారు వర్క్ షాప్ లకు అటెండ్ అవ్వడం జరిగిందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అభిచెర్ల సర్పంచ్,పాయం సీతారామయ్య, పీసా సభ్యులు కారం కన్నారావు, మెట్టు శ్రీరామ్ మూర్తి, రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జ్ గోపాలకృష్ణారావు



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ వి గోపాలకృష్ణరావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## మా గ్రామాన్ని పోలవరం ముంపు జాబితాలో చేర్చిపరిహారం ఇప్పించండి..



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ మర్రిగూడెం గ్రామం పోలవరం వరద బాధితులు అందరూ కలిసి చింతూరు ఐ టి డి ఏ, పి ఓ సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ కలసి పోలవరం ఆర్ అండ్ ఆర్ హౌస్ స్ట్రక్చర్ వాల్యుయేషన్ గురించి వారిని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వారు మా బాధను విని వారు సానుకూలంగా స్పందించి మీ గ్రామం వచ్చే సంవత్సరం సర్వే జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. మర్రిగూడెం మాజీ సర్పంచ్ చిచ్చుడి మంజుల. పరిటాల వెంకటేశ్వరరావు. (చిన్న) వైయస్సార్సీపి యూత్ నాయకులు. చిలకం లక్ష్మణరావు, కట్ట బోయిన వెంకటేశ్వరరావు,ఆవుల చిన్న సత్యనారాయణ, ధారా లక్ష్మణ, పుప్పాల కిరణ్ కుమార్, శ్రీమంతుల శ్రీనివాసరావు, పడాల సురేషు, వాడపల్లి వీరాస్వామి, గంజి కృష్ణార్జునరావ్, కుకునూరు జగ్గయ్య, ఆవుల సుగుణ, దారా సుజాత, బీరం కామేశ్వరి, కోరుకొండ లక్ష్మి, పడాల పుణ్యవతి, నిర్మల సుశీల, గ్రామస్తులు జరిగింది.

### మంత్రి పవన్ నియోజకవర్గంలో

# రైతులు, కౌలు రైతులు కన్నీరు మున్నీరు

- రైతుల సమస్యలపై 10న పిఠాపురంలో ఆందోళన
- పవన్ బాబు మా పంట వద్దకు రండి
- రైతుల ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఏ రైతును కలిసిన మొంత తుపాన్ సాయం అందలేదని, పండించిన పంట కు గిట్టుబాటు ధర లేదని రైతులు, కౌలు రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు అవేదన వ్యక్తం చేశారు రైతుల సమస్యలు పై సీపీఐ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 10 న పిఠాపురం లో ఆందోళన చేస్తామని మధు తెలిపారు. బుధవారం ఉదయం నుండి పిఠాపురం మండలం లో సీపీఐ , రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని,అందుకు గాను 6 కొట్ల70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని ఆయన అన్నారు. కనీసం గోనె సంచులను రైతాంగానికి అందించడంలో విఫలమైందని తేమ శాతం పేరుతోనూ, ధాన్యం రంగు మారిందని, తాలు, తప్పలు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారని తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతింటాయని తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి, తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కొనుగోలు నిబంధనలు సడలించి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని మధు కోరారు పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పేపర్లకే పరిమితమయ్యారని ఆచరణలో శూన్యమన్నారు. కొనుగోలు కేంద్రం, రైతు సేవ కేంద్రం, రవాణా ఇన్ చార్జిలు,కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ కుమ్మక్కైధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నరన్నారు. క్షేత్ర స్థాయిలో ధాన్య రైతులు ఇబ్బంది పడుతుంటే నాదెండ్ల పర్యటనలకే పరిమితమౌతున్నారని పేర్కొన్నారు. దీంతో 75 కేజీల బస్తాన్ని రూ. 1200 అమ్మకొని బస్తాకు రూ. 400 నుంచి 500 వరకు నష్టపోతున్నారని కొనుగోలులో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని,దోపిడీని నివారించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన రూ. 5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ. 1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందన్నారు. ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టడంతో బీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రబీ నుండైనా ఉచిత పంటల బీమా పథకం అమలు అమలు చేయాలని కోరారు. గత రెండు 18 నెలలగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందన్నారు. ఇంటికి వెళ్లి రైతును రాజును చేస్తామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని,రైతులను రాజును చేయటం ఏమోగానీ రైతులను భికారిని చేయొద్దన్నారు. రైతుల అభివృద్ధికి పంచసూత్రాలను ప్రచారం చేస్తుందని, కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత పంచ పాపాలు చేసి రైతాంగని దగా చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాలను నిలదీయడానికి ,ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 10 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులు ,రైతాంగానికి పిలుపునిచ్చరు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని మొంథా తుపాను, అధిక వర్షాలు,వరదలు మరియు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు,కౌలురైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీని చెల్లించాలిని మధు కోరారు. ఈ పర్యటనలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, పిఠాపురం కార్యదర్శి సాక రామకృష్ణ , ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాస రావు, కె గోవింద్, రైతులు దొరబాబు, టీ ఏసుబాబు, గోవింద్ రాజాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాకలో ఘనంగా అరకు ఎంపీ తనుజారాణి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక

మండలంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మా తనూజ రాణి జన్మదినం సందర్భంగా మండలం కేంద్రంలో ఉన్నటువంటి గ్రేస్ అనాధ వృద్ధాశ్రమంలో తనుజారాణి యొక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వృద్ధులకు మిఠాయిలు , బన్నులు పంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివబాబు, ఎంబడి వినోద్ కుమార్ మరియు వృద్ధాలయ నిర్వహకులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లు మంజూరు చేయాలి ప్రతి గ్రామానికి పోలవరం ప్యాకేజీ ఇవ్వాలి.



ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని కూటూరు గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. పాలక ప్రభుత్వాలు ముంపు లో ఉన్న భూములకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. కూటూరు గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ గ్రామంగా గుర్తించాలని లేకుంటే ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయం లో ధర్నా చేస్తామని హెచ్చరించారు.సంవత్సరాలు గడుస్తున్నా కొత్త పింఛన్ లు ఇవ్వలేదని అన్నారు.మండలంలో ఉన్న అన్ని గ్రామాలని 41 కాంటూరు లో కలిపి న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య రాజు,సోడె శ్రీరాములు, చిచ్చడి రాజయ్య,లక్ష్మయ్య పద్దం రాజు, కాపుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు మండలం సమిశ్ర గూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- 58 మంది బాధితులకు రూ.31.91 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ
- ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 495 మందికి రూ.3.64 కోట్ల లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

ఓ వైపు ప్రజల ఆరోగ్యం, మరోవైపు నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి, ఇంకోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు మండల కేంద్రంలోని సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 58 మంది బాధితులకు రూ.31,91,914 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 54 మందికి రూ.25,66,914 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, నలుగురికి రూ.6.25 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాలను అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని , ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 495 మందికి రూ.3,64,37,367 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడరన్ పూర్వ విద్యార్థి కళ్యాణ్ పడాలకు మద్దతుగా నిలవండి

### మోడరన్ అధినేత జి.వి.రావు




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

బిగ్ బాస్ తొమ్మిదో సీజన్ నందు తన ఆటతీరుతో మాటతీరుతో అందరినీ ఆకట్టుకుంటున్న మోడరన్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థి పడాల పవన్ కళ్యాణ్ కి అందరూ మద్దతుగా నిలిచి కళ్యాణ్ పడాల బిగ్ బాస్ విన్నర్ గా నిలిచేందుకు తోడ్పడాలని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో బ్యానర్ ను జి.వి.రావు విద్యార్థుల స్టాప్ సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం జివి రావు మాట్లాడుతూ... విజయనగరానికి చెందిన పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో మోడరన్ విద్యాసంస్థల హాస్టల్ విద్యార్థిగా ఐదు నుండి పదవ తరగతి వరకు తమ సంస్థలో చదువుకున్నాడని తెలియజేశారు.

అగ్ని పరీక్ష ఎపిసోడ్ తర్వాత మోడరన్ విద్యాసంస్థలకు వచ్చి తనను కలిసిన విషయాన్ని రావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఉభ య తెలుగు రాష్ట్రాల్లో కళ్యాణ్ పడాల అనేక మంది అభిమానులను సంపాదించుకోవడం సంతోషంగా ఉందన్నారు. హాస్టల్ విద్యార్థిగా ఉన్న సమయంలో కూడా పవన్ కళ్యాణ్ మోడ్రన్ విద్యాసంస్థల వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవాడని పేర్కొన్నారు.888 6650 455 నెంబర్ కి మిస్ కాల్ ఇవ్వడం ద్వారా, అలాగే జియో హాట్ స్టార్ లో కళ్యాణ్ పడాలకు మద్దతుగా ఓటు వేయాలని రావు కోరారు.బిగ్ బాస్ కార్యక్రమం అనంతరం కళ్యాణ్ పడాల త్వరలో మోడరన్ విద్యాసంస్థలకు రానున్నట్లు ఈ సందర్భంగా జి.వి. రావు తెలియజేశారు. ఇంటర్ అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, మట్టి పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా మట్టి పాత్రల తయారీని ప్రోత్స హించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి తెలిపారు . బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరి కులస్తులతో సమావేశం నిర్వహించి పర్యావరణ హితమైనమట్టి పాత్రలు తయారీ కై చేపట్టాల్సిన చర్యలు గూర్చి సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి లభించే లంక ప్రాంతాలను గుర్తించి నివేదిక జిల్లా పౌరసరఫరాల అధికారికి అందించాలని సభ్యులకు సూచించారు ఎస్సీ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద సబ్సిడీతో కూడిన ఈ రుణాలు మంజూరుకు ఎల్డిఎం కృషి చేయాలని ఆదేశించారు గ్రామాలలో ఖాళీ స్థలాలను గుర్తించి కుమ్మరి పరిశ్రమకు కేటాయించడం జరుగుతుం దన్నారు. విద్యుత్ సబ్సిడీ కొరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఉద్యాన నర్సరీలలో కుండీలు మట్టి పాత్రతో ప్రోత్సహించేందుకు చర్యలు చేపడతామన్నారు. రైతు బజార్లలో ఒక షాపును మట్టి పాత్రలు అమ్మేందుకు కేటాయిస్తామన్నారు. సంక్రాంతికి మట్టి పాత్రలు ప్రోత్స హించేదిశగా కలెక్టరేట్ నందు ప్రతి ఉద్యోగికి మట్టి పాత్రలు సరఫరా చేస్తామని తెలిపారు.. కుమ్మరి పరిశ్రమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ఉదయ భాస్కర్ మాట్లాడుతూ మట్టి పాత్రలు పర్యావరణానికి అను కూలమైనవని, ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు, ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని మట్టి పాత్ర నివారిస్తాయన్నారు రానున్న జూన్ నాటికి సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ జిల్లాగా మారాలనే ప్రధాన లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు సాగుతున్నాయ న్నారు. .ప్లాస్టిక్ వ్యర్థాలు మట్టిలో వందల సంవత్సరాలు భూమిలో కలవని జలచరాలు, భూమి సారా న్ని దెబ్బతీస్తున్నాయన్నారు.మట్టి పాత్రలు వండిన ఆహారం పోషకా లను అందిస్తుందన్నారు, నూనె వాడకం తగ్గి, జీర్ణక్రియ మెరు గుపడి గ్రామాల్లో కుమ్మరి కులస్తులకు శిక్షణ, ఆర్థిక సహాయం అందించి తయారీని పెంచడానికి చర్యలు గైకొం టున్నట్లు తెలిపారు. గ్రామ సభలు, పబ్లిక్ మీటింగుల ద్వారా ప్రజలకు మట్టి పాత్రల ప్రయోజనాలు తెలియ జేస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్లు, ఆసుపత్రుల్లో మట్టి పాత్రలు తప్పనిసరి చేస్తూ, సబ్సి డీలు, డిస్కౌంట్లు అందిస్తామన్నారు. ఈ చర్యలతో సమాజంలో పర్యావరణ ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుం దన్నారు, ప్లాస్టిక్ వినియోగం పెరిగి పోవడంతో పర్యావరణం తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొం టుందని శాలివాహన కుమ్మరి ప్రతినిధి విజయ కుమారి అన్నారు సముద్రాలు, నదులు, నేల, వాతావర ణంఏదీ ప్లాస్టిక్ ప్రభావం నుండి తప్పించుకోలేక పోతున్నా యన్నారు. ఇలాంటి పరిస్థితిలో మన సంప్రదాయ కళను, పర్యావరణాన్ని రక్షించే దిశగా మట్టి పాత్రల వినియోగం ఎంతో అవసరమని. ముఖ్యంగా కుమ్మరి కుటుంబాలు ఈ కళకు ప్రోత్సాహం ఇచ్చే బాధ్యత సమాజంపై ఉందన్నారు.

మట్టిపాత్రలు ఆరోగ్యపరంగా సురక్షితమైనవని వేడి, చల్లదనం సహజంగా నియంత్రించే లక్షణం మట్టిలో ఉందన్నారు.కుమ్మరి కళ జీవించే కుటుంబాల జీవనాధారమే మట్టని,కానీ మార్కెట్లో ప్లాస్టిక్ ఉత్పత్తులు చౌకగా రావడంతో కుమ్మరి వృత్తి కళ క్రమంగా నశిస్తోందన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కుమ్మరి కళాకారులను ప్రోత్సహించడం ద్వారా సహజమైన ఆరోగ్యకర జీవనశైలినిపర్యావరణ హితమైన భవిష్యత్తును పొందవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఏవో కాశీ విశ్వేశ్వరరావు డి సి హెచ్ ఎస్ కార్తీక్ సాంఘిక సంక్షేమ శాఖ సాధికారత అధికారిని జ్యోతిలక్ష్మి దేవి అదనపు డిఎంహెచ్వో భరత లక్ష్మి కుమ్మరి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశంలో విభిన్న ప్రతిభావంతుల చట్టాలపై అవగాహన సదస్సు.

### ప్యానల్ అడ్వకేట్స్ అవసరాల దేవి బుగత శివ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక భవితా కేంద్రంలో మండల న్యాయ సేవాధికార సంస్థ నేతృత్వంలో బుధవారం విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు అందజేశారు. పిల్లల తయారు చేసిన బొమ్మలు, ఆట వస్తువులను వారు పరిశీలించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఉన్న చట్టాలపై వారికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 2 వరలక్ష్మి, ప్యానల్ అడ్వకేట్స్ బుగత శివ, అవసరాల దేవి, శ్రీలక్ష్మి, దేవి, భవిత కేంద్ర ఉపాధ్యాయురాలు వాణి పద్మ, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మారుతున్న ఆధునిక యుగం లో అంగవైకల్యం లేని సంతతి కలిగే విధంగా వైద్య సేవలు కూడా మారాలని, అంగవైకల్యం ను లేక్క చెయ్యకుండా ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకుని విద్యను అభ్యసించి ఉన్నతి స్థితి కి చేరాలని పలువురు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ప్రపంచ దివ్యఅంగులు దినోత్సవం సందర్బం గా వేగేశ్వరపురం భవిత సెంటర్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా విజేతలకు బహుమతులు అంధ చేశారు. విశాల, ఎం.ఈ.ఓ బాలామణి, రెండవ ఎం.ఈ.ఓ నెహ్రూజి, సంస్థ కు చెందిన , ఉపాధ్యాయలు రమేష్ బాబు, ఇంచార్జి ప్రిన్సిపాల్ గౌరినాథ్,హృదయాలయ స్కూల్ ఫౌండర్ విశాలాక్షి, ఐ.ఈ. ఆర్.పి టీచర్లు వెంకతరత్నం, రత్నాబాయి, క్రాంతికుమార్, ఫిజియో తెరఫీస్ట్ వినోదకుమార్ తదితరులు పాల్గోన్నారు. అంగవైకల్యం ఉన్నదాని వెనుకబాటు తనం వద్దని చదువుకోవాలని పిలుపునిచ్చారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి-మామిడికుదురు

మామిడికుదురు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో జి. భవాని అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో కొలుసాకల అధికారులు పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశంలో పలు అభివృద్ధి పనులు కోసం చర్చించడం జరిగినది. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభ్యున్నతకై కృషి చేస్తాదని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి కె. అంజిబాబు స్థానిక సమస్యలపై మాట్లాడడం జరిగినది. మరియు కొలుసాకల అధికారులు అభివృద్ధి పనులపై వివరణ ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో మామిడికుదురు మండలానికి చెందిన సర్పంచులు మరియు ఎంపీటీసీలు పాల్గొనడం జరిగినది.



## రైతన్న మీకోసం వర్క్ షాప్ లో పాల్గొన్న కోలంక రైతులు.

### -కోలంక పిఏసిఏస్ నందు వర్క్ షాపు నిర్వహణ.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రైతన్న మీకోసం వర్క్ షాప్‌లో భాగంగా కోలంక పిఏసిఏస్ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు పాల్గొని స్థానిక రైతులతో పాటు వీక్షించారు. ఈ మేరకు బుధవారం కాజులూరు మండలం కోలంక పిఏసిఏస్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సొసైటీ చైర్ పర్సన్ నరసింహనాయుడు రైతులతో మాట్లాడుతూ రైతులు ఏ పంటలు పండిస్తే ఈ ఏరియాలో లాభదాయకంగా ఉంటాయో, పంటలు పెంపునకు కావలసిన ప్రోత్సాహకాలు రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు అలాగే ఎరువులు తగ్గించడం వంటి విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు బుచ్చిబాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,జనసేన నాయకులు బొండా దొరబాబు, రైతులు నెల్లూరి నాగేశ్వరరావు,అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న,కోలంక వెటర్నరీ డాక్టర్ రామ కోటేశ్వర రావు తదితర గ్రామరైతులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబుని పరామర్శించిన బీఎస్పీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామానికి చెందిన ఏబీజె రెడ్డి బాబు హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబు విషయం తెలుసుకున్న బహుజన సమాజ్ పార్టీ ( బి.ఎస్.పి )అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరు మోహన్ బాబు, మరియు సరిపల్లి సర్పంచ్ గెద్దం సురేష్ బాబు ఆసుపత్రిని సందర్శించి సీనియర్ పాత్రికేయుడును పరామర్శించి. ఆయన తొందరగా కోలుకోవాలని, వేడుకుంటూ ఆయనకు ధైర్యం చెప్పారు. వీరు వెంట జల్లి రామ దుర్గా ప్రసాద్ సవరపు మీరా సాహెబ్ తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్గా కంచర్ల భవాని శంకర్ ప్రమాణ స్వీకారం



ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో స్థానిక జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో పిఠాపురం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన కంచర్ల భవాని శంకర్ ప్రమాణ స్వీకారం ఈరోజు విజయవాడ గొల్లపూడి రాష్ట్ర బిసి సంక్షేమ భవనంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ గా పొన్నూరు రత్నాజీ మరికొందరు డైరెక్టర్లుతో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ డి.ఉమాదేవి అధ్యక్షతన స్వీకారం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఠాపురం నుండి జనసేన పార్టీ నాయకులు జోగా వెంకట రమణ, భమిడిపాటి శ్రీనివాస్ శర్మ,కోన లోవరాజు,మొగలి రాజా,తలారి శ్రీనివాస్,బొజ్జ రామ్ ప్రసాద్, పల్నాటి మధుబాబు, మరియు పిఠాపురం పట్టణ దాసరి కుల సంఘ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తా.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం




దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తానని, వారికోసం త్వరలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కూడా సహకరిస్తానని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలో ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల్లో అపారమైన శక్తి సామర్థ్యం, ఆత్మస్థైర్యం ఉంటుందని వాటిని ఎప్పుడూ కాపాడుకోవాలన్నారు.అవకాశాలు ఇస్తే ప్రతి ఒక్కరు అద్భుతాలు సృష్టించగలరని, దివ్యాంగులు పలుమార్లు నిరూపించారన్నారు. దివ్యాంగుల పట్ల సమాజం సానుకూలంగా ఉండి ప్రోత్సహించాలి అన్నారు. దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనబరుస్తూ రాణిస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ద్వారా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ, మాగాపు అమ్మిరాజు, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపూజి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, ప్రజాసేన అధ్యక్షులు కాటే సుబ్రహ్మణ్యం, కంచుమర్తి బాబురావు తదితరులు మాట్లాడుతూ సమానత్వం, ఆదరణ ప్రతి దివ్యాంగునికి అందాల్సిన అవసరం ఉందన్నారు. అవకాశాలు కల్పిస్తే దివ్యాంగుల కూడా వారి జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దుతారన్నారు.వారికి కావాల్సింది దయ కాదని, గౌరవం సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం లక్ష్యసాధనకు అడ్డుకారాదు

**-దివ్యాంగులను ఆదరాభిమానులతో ఆదరించాలి**
**-ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**





జాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుత సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తుం డడం ఎంతో గర్వించదగ్గ విషయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. అంగ వైకల్యం లక్ష్యసాధనకు ఏమాత్రం అడ్డుకారాదని సూచించారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా పట్టణంలోని ఎంజీఎం ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉన్న భవిత కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు ఎంఈఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగుల పట్ల అందరూ ప్రేమాభిమానాలతో మెలగాలన్నారు. దివ్యాంగుల పట్ల జాలితో కాకుండా వారిలో ఉన్న నైపుణ్యం పెంపొం దించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎంతో మంది దివ్యాంగులు తమ తమ రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. అంధుడైన బ్రెయిలీ తన నైపుణ్యంతో ప్రత్యేక లిపిని అవిష్కరించడం ఎంతో గర్వకారణమన్నారు.

ముఖ్యంగా దివ్యాంగుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతాయుతంగా మెలుగుతూ జాగ్రత్తగా ఆరోగ్యం, చదువుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా స్థానిక భవిత కేంద్రంలో శిక్షకులు అంగవైకల్యం, బుద్ధిమాంద్యం కలిగిన దివ్యాంగులను తీర్చిదిద్దడం పట్ల అభినందించారు.

అనంతరం భవిత కేంద్రం శాశ్వత దాత రాంప్రసాద్ పిల్లలకు పెన్సిళ్లు, క్రయాన్స్, విద్యకు సంబంధించిన వస్తువులు అందించడంతోపాటు భోజన సౌకర్యాం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పాఠశాల ప్రధా నో పాధ్యాయులు రంగనాయకులు, దుర్గా బాయి దేశ్ ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణతో పాటు భవిత ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో. .... మున్సిపల్ కార్యాల యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వాన్ని మునిసిపల్ కమిషనర్ వి.మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకల్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రోత్సహించడం, వైకల్యాలున్న వ్యక్తుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం మద్దతును సమీకరించడం ఈ దినోత్సవం ఉద్దేశమన్నారు. సవాళ్ల ను అధిగమించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అనంత రం వికలాంగుల సంఘాలకు మంజూరైన రుణాలకు సంబంధించిన ప్రతిపాదనలు అం దిం చారు. అదే విధంగా పలువురు వికలాంగులకు పి.యం.స్వనిధి ఋణాలు, వ్యక్తిగత ఋణాల మంజూరు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్.గంగులయ్య, సి.ఓ.లు నాగేంద్ర, తౌసిఫ్, సదానంద, వరలక్ష్మి, గంగరత్న పట్టణ సమాఖ్య ఓ.వి.లు సరస్వతి, శివ జ్యోతి, శంకరమ్మ, పట్టణ సమాఖ్య అర్.పి.లు, వికలాంగులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం వద్ద రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వాములు రామ్మోహన్ స్వామి, కొండయ్య స్వామి, శీను స్వామి, వెంకట సుబ్బయ్య స్వామి, నాగార్జున స్వామి, బాబు స్వామి తదితర గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ అగ్ని హోమం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామి కి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులతో పాటు జీవి. రమణ, శ్రీ లక్ష్మీ వృషబాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి, పోతిరెడ్డి చంద్రాయుడు, ఆర్వి రమేష్, జయశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

అయ్యప్ప స్వామి గ్రామోత స్వ ంలో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసి రెడ్డి పాల్గొన్నారు. బుధవారం వేంపల్లెలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా, భక్తి ప్రపత్తులతో జరిగింది. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్ని ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నట్లు తెలిపారు. ఈ నైపథ్యంలో అయ్యప్ప స్వామి భజన, దీక్ష, మండల పూజా, గ్రామోత్సవం, శబరిమల యాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. అయ్యప్ప స్వాములు ఎంతో నిష్టతో గ్రామోత్సవం నిర్వహించడం హర్షణీయం అన్నారు. వీరి శబరిమల యాత్ర ఫలప్రదం, జయప్రదం, శుభప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, కొండయ్య, రామాంజనేయరెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, రాము, రామ్మోహన్ రెడ్డి, రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్వాంటం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్**
**- క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ప్రారంభం**



ప్రజాభూమి, వేంపల్లె

వివిధ ప్రొఫెసర్లు, ఐబిఎం సైంటిస్ట్ లు, ఇండస్ట్రీ ఎక్స్పర్ట్ లతో కూడిన క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ద్వారా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్, విద్యార్థులను సూచించారు.

బుధవారం ట్రిపుల్ ఐటీలో క్వాంటం కంప్యూటర్ వర్క్ షాప్ ప్రారంభ మైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లా డుతూ భవిషత్ తరాల అవసరాలకు అనుగుణంగా క్వాంటం కంప్యూటర్ తీసుకురావాలన్న ఉద్దేశంతో వివిధ సంస్థలైన ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్ క్వాంటం కంప్యూటర్ లను తయారు చేయడానికి కావాల్సిన ఉద్యోగాలు కల్పించేందుకు ఈ వర్క్ షాప్ ఉపయోగ పడుతుందన్నారు. అలాగే ప్రొఫెసర్ అశ్విత్ బాబు క్వాంటం ఫిజిక్స్, క్వాంటం కంప్యూటర్ లపై పరిచయం అంశంపై అవగాహన కల్పించారు.
డా.జ్ఞాన్ యల్లా విద్యార్థులకు రీసెర్చ్ స్కాలర్ లకు, అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, రత్నకుమారి, సుధాకర్ రెడ్డి, భాస్కరయ్య, అరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి అంబులం పూజ

**- అంగరంగ వైభవంగా గ్రామోత్సవం**

ప్రజాభూమి, వేంపల్లె



అయ్యప్ప స్వామి అంబులం పూజా కన్నుల పండుగగా జరిగింది. బుధవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదేవుడైన పరమేశ్వరుడి కుటుంబ సభ్యుల వేషధారణలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




# ప్రతి కార్యకర్త సైనికుడులా పనిచేయాలి

**కమిటీ సభ్యులే వైకాపాకు ఒక పెద్ద సైన్యం**
**వైఎస్ఆర్సిపి జెండా ప్రతి పేదవాడికి అండదండ**
**కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి అన్యాయం**
**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల

కమిటీ సభ్యులే వైకాపాకు ఒక పెద్ద సైన్యం అని, వైయస్సార్ జెండా ప్రతి ఒక్కరికి అండదండగా ఉంటుందని, గలాటలు చేసే వారికి కూటమి ప్రభు త్వం గన్మెన్లను ఇస్తుందనిఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలో ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో గ్రామ, వార్డు కమిటీల నియామ క అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళల కు ఏడాదికి 18 వేలు వంటి పథక పథకాలను అటకెక్కించారు. పులివెందులలో మెడికల్ కాలేజీ 50 సీట్లను వెనక్కు పంపిన నీచమైన ప్రభుత్వం ఇది. పులివెందుల ప్రాంతంలో అరటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.వైఎస్ జగన్ హయాంలో నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజ్‌ని ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి టీడీపీ నాయకులకు లేదు. అందుకే ఆ పార్టీ నాయకులు క్రైంను నమ్ముకున్నారు.ఏడు మండలాలలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను మాత్రమే కమిటీల్లోకి తీసు కోవాలని తెలిపారు. ఇప్పటి దాకా పార్టీ ప్రజల్లో ఉందంటే అందుకు దివంగత నేత వైఎస్ రాజశేఖ ర్ రెడ్డి ఆశీస్సులు, ప్రజల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఉన్న తిరుగులేని అభిమానం, కార్యకర్తల రెక్కల కష్టమే కారణాలని తెలిపారు. కమిటీల ఏర్పాటు ఈనెల 19 కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యమైన నాయకులు షెడ్యూలు చేసుకుని గ్రామాల్లో తిరిగి రచ్చబండ పెట్టి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి కార్య కర్త ఒక సైనికుల పనిచేయాలన్నారు. కూటమి నాయకులు దద్దమ్మల్ల పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవడం అది ఒక గెలుపేనా అన్నారు. జరగబోయే ఎన్నికల్లో మనం ఏమిటో మన పార్టీ అంటే ఏమిటో ఈ కూటమి నాయకులకు చూపిం చాల్సిన అవసరం ఆసన్నమైంది అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కార్యకర్తలు ముందు పెట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని అని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 21వ తేదీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నాటికి కమిటీలు అన్ని పూర్తి కావాలన్నారు. కూటమి నాయకులు ఎన్ని కుట్రలు పండిన వచ్చే ఎన్నికల్లో మన సత్తా ఏమిటో చూపాల్సిన అవసరం ఆసన్న మైందన్నా రు. జడ్పిటిసి ఎన్నికల్లో గుండాలను, పోలీసులను, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని గెలవడం జరిగింద న్నారు. జరగబోయే ఎన్నికల్లో ఇలాంటివన్నీటిని తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజ్ కట్టించి వాటిలో ఐదు పూర్తి చేయడం జరిగిందన్నారు. పులివెందుల లో మెడికల్ కాలేజ్ లోని పరికరాలను ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు.కూటమి పాలన కాదు కుట్రల పాలన రాష్ట్రంలో దద్దమ్మ పాలన జరుగుతుందిరాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైయస్ వైయస్ జగన్ దేరాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కూటమిపాలనలో కుట్రలు జరుగుతున్నాయని, వైకాపా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, రాష్ట్రంలో దద్దమ్మ పాలన సాగుతోందని, రాష్ట్రంలో అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దే అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక పథకాలకు మంగళం పడింద న్నారు. విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీని ఎత్తివేయడం జరిగిందన్నారు. 18 నెలల పాలనలో ఒక్క రూపాయి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి అనేక పథకాలను అమలు చేశారని ఆయన అన్నారు. రైతు భరోసా, చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికి రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.5వేలు, రూ.10వేలుతో సరే పెట్టి రైతులను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆధారపడి నిర్లక్ష్యం గా ఉండవద్దని కార్యకర్తలకు తెలిపారు. ఇతర దేశాలలో ఉన్న వారిని కమిటీల వేయండి వైకాపా అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుండే ప్రతి ఒక్కరూ కష్టపడాలి మూడు అంచల వ్యవస్థ రాష్ట్ర పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి ఇతర దేశాలలో ఉన్న వారిని కూడా కమిటీ సభ్యులుగా వేయాలని, కమిటీ సభ్యులే సైన్యంగా మారాల్సిన పరిస్థితి ఆసన్నమైందని వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. జగన్మో హన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమం త్రి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కార్యకర్త లకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అరాచకాలు చేసిన వైకాపా కార్యకర్తలు సైనికుల్లా ముందుకు వెళ్లి మన సత్తా చాటాలన్నారు. ప్రతి ఒక్కరికి జగన్ ఫోటో ఉండే గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకుముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వారు పూలమాల వేసి వైయస్సార్ అమర్ రహే అం టూ నినాదాలు చేస్తూ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, కన్వీన ర్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వైకాపా నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







## ఆస్తి పన్ను తగ్గించాలని వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను ను మున్సిపల్ అధికారులు విపరీతంగా పెంచారని, దీనివల్ల పన్ను చెల్లింపు దారులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నట్లు పన్ను చెల్లింపు దారుల సంఘం కార్యదర్శి దాసా సందేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కౌన్సిలర్ రాఘవేంద్ర తో కలిసి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు విపరీతంగా పెంచిన ఆస్తి పనులకు సంబంధించి నోటీసులు జారీచేసి చెల్లించాలని ఒత్తిళ్లు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని ఆస్తి పన్ను తగ్గించేలా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పన్ను చెల్లింపుదారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్, హాజరుకానున్న సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల కేంద్రంలోని పుట్లూరు గ్రామం నందు గురువారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అలివేలమ్మతెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ చేత ప్రజాదర్బార్ కార్యక్రమం ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది మండల నాయకులు మరియు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

## మహిళా మార్ట్ ద్వారా లాభాల చెక్కుల పంపిణీలో టిడిపి బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జీస్ రితీష్ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మహిళా మార్ట్ ద్వారా లాభాల పంపిణీ కార్య క్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా మహిళలకు చెక్కులు పంపించేశారు. మొత్తం 1,095 ఎస్ హెచ్ జి లకు చెందిన 10,959 మంది సభ్యులకు ₹7,45,172/- విలువైన మెగా చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి డీపీఎం రఘునాథ్ రెడ్డి, ఏపీఎం వీరాంజనేయులు, సీసీలు, వివోఏలు, ఎమ్మెస్-ఓబిలు, మార్ట్-ఓబిలు, ఎస్ హెచ్ జి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న , మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, పోరుమా మిళ్ల మండల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, కొండ రామకృష్ణారెడ్డి, సీతా వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ శెట్టెం ప్రతాప్, పుల్లపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ కుటుంబం దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రాంతానికి వైఎస్ కుటుంబం ఎనలేని సేవలు అందించి ప్రజల గుండెల్లో గూడుకట్టుకు న్నారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాకరాపుంలోని విజేత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయదివ్యాంగు ల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పులివెందుల ప్రాంతంలో మానసిక దివ్యాం గులపట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకొనేందుకు విజేత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలను ఏర్పాటు చేసి ఉచితం గా సేవలందించడం ఎంతో గొప్పవిషయమన్నారు. వైఎస్ భారతి రెడ్డి ని గొప్ప మనస్సున్న మనిషిగా కొనియాడారు. ఇక్కడి వచ్చాక ఆమె మీద ఉన్న గౌరవం మరింత పెరిగిందన్నారు. ఆమె గురించి మాట్లాడే వారు ఒక్కసారి ఇక్కడి వచ్చి ఆమె చేసే సేవా కార్యక్రమాలు గురించి తెలుసుకుంటే ఆమె గొప్పతనం అర్థమవుతుందన్నారు. ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు, వారిపై తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయం అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతుల ను అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణం లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంలో శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థిని ప్రథమ స్థానం

**- కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి హర్షం**



ప్రజాభూమి, వేంపల్లె రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినికీ ప్రథమ స్థానం లభించింది. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శివ దర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాల నుంచి హిమసాయి స్నిగ్ధ అత్యుత్తమ ప్రతిభతో మొదటి స్థానం దక్కిందన్నారు. అలాగే ఆ ట్రస్ట్ తరుపున రూ. 10 వేలు నగదు, గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం, జ్ఞాపిక ప్రదానం చేశారన్నారు. ఈ ప్రతిభ తమ పాఠశాలకే గర్వ కారణం అని, పాఠశాల తరుపున నగదు, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందజేశామన్నారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

హనుమజ్జయంతి సందర్భన్గా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో గల భక్తాంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రాజీవ్ కృష్ణ ఆలయాన్ని దర్శించారు. అర్చకులు ఆయనను శాలువా తో సత్కరించారు. ఆంజనేయ దీక్ష తీసుకున్న అల్లూరి విక్రమాదిత్య తో పాటు ఆలయ కమిటీ గాంధీ, విశ్వనాథం లు నాయకులు రాజీవ్ కృష్ణ ను సాదరంగా అహ్వానించారు. అర్చకులు శ్యామ్ ప్రత్యేక పూజలు చేశారు.

## 14 వ వార్డులో కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

### కౌన్సిలర్ నాగారపు వి.ఆర్



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అమలాపురం మున్సిపాలిటీ 14 వ వార్డు కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు ములపర్తి వెంకటేశ్వరరావు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గూటం సాయి మాకే సిద్దు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన సతీష్



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉప్పలగుప్తం మండలం వైఎస్ఆర్ సిపి నాయకుడు సలాది సతీష్ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై చేస్తున్న కక్ష సాధింపు చర్యలను జగన్ కు వివరించానని ఆయన తెలిపారు. కష్ట కాలంలో పార్టీకి తోడున్న ప్రతీ కార్యకర్తను అధికారం చేపట్టాక ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని జగన్ తెలిపారన్నారు. అరాచకాలు చేస్తున్న కూటమి కార్యకర్తలు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జగన్ భరోసా ఇచ్చారన్నారు.

## బూత్ వ్యవస్థ పటిష్టత కార్యచరణ విధానం

### ఎస్ ఓ పి పూరి మిట్ల కుమారి



ప్రజాభూమి ప్రతినిధి– కేవీబీ పురం

సత్యవేడు నియోజకవర్గం కో ఆర్డినేటర్ శంకరరెడ్డి ఆదేశాల మేరకు నారాయణవనం మండల అధ్యక్షులు గిరి ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా, పూరిమిట్ల కుమారి పోలింగ్ బూత్ వ్యవస్థ పటిష్టత కు కార్యాచరణ విధానంలో భాగంగా నారాయణవనం మండల జంగాల పల్లె,పర్యటన చేయడం జరిగింది,129వ బూత్ ఇంచార్జి, పాల్గొన్నారు,నాయకులు, బూత్ లోని ప్రతి ఓటర్ సమస్యలు తెలుసుకొని ,అందరూ కలిసి పార్టీ నీ ముందుకు తీసుకు వెళ్లాలని, పార్టీ చేస్తున్న అభివృధి గురించి వివరించి గ్రామ ప్రజలు అందరూ కలిసి అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ పథకాలు ను అందరు వినియోగించుకొని,అభివృధి సాధించి బూత్ లో అత్యధిక మెజారిటీ చూపించాలని, కోరడం జరిగింది,,ఈ సమావేశం లో కుమార్ మండల జనరల్ సెక్రటరీ,సత్యవేడు నియోజకవర్గం యస్సీ సెల్ అధ్యక్షుడు వి సాధు ,కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ,కుమార్, మాజీ సర్పంచ్ మునిచెంద్ర,రామ్మూర్తి, మరియు ప్రజలు. నాయకులు, పాల్గొన్నారు భాగస్వాములు అవడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

### జాయింట్ కలెక్టర్ టీ.నిశాంతి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి అధికారులు ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించి అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.. ధాన్యాన్ని విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకోవాలన్నారు. రైతులు మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయిం చుకోవాలని దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని ఎక్కడా గోనె సంచుల కొరత అనే మాట రాకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రైతు సేవా కేంద్రాలను అన్నదా తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గోనె సంచులకు కొరత లేకుండా పటిష్ట ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు రైతు సేవ కేంద్రం వద్ద అన్ని రిజిస్టర్ల నిర్వహ ఇ.ఓపెన్ మార్కెట్ అమ్మ కాలను నమోదు చేసుకోవాలన్నారు. కనీస గిట్టు బాటు ధర అమలును నిర్ధారించాలన్నారు. టార్పాలిన్లు సిద్ధంగా ఉంచబడిన ఏకైక జిల్లా కోనసీమ జిల్లా అని రైతులు దీనిని ఉపయో గించుకోవాలన్నారు 100% సేకరణ పూర్తయిన టార్పాలిన్లను అవసరమైన ఇతర మండలాలకు తరలించాలన్నా రు.ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ డేటాపై దిద్దు బాటు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకో వాలన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా పౌరసరఫ రాల అధికారి ఏ ఉదయ భాస్కర్ జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ పి.శ్రీనివాస్ తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ విశ్వేశ్వరరావు, మార్కెటింగ్ ఎడి విశాలాక్షి, వ్యవసాయ అధికారి బోసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ లో ఉచిత శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురంలో గల రాజారత్న హెల్త్ కేర్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆర్థిక సౌజన్యంతో, రూరల్ ఎంప్లాయ్మెంట్ హబ్ ద్వారా పూర్వపు ఉభయగోదావరి జిల్లా యువతకు ఉచితంగా 15 రోజుల పాటు సైబర్ సెక్యూరిటీ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు కిడ్స్ కాలేజీ మేనేజింగ్ పార్ట్నర్ ఎస్ హెచ్ సాయికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు ఈ విషయాన్ని బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు.ఆఫ్ లైన్ ద్వారా క్లాసులు వారంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కిట్స్ కాలేజీ క్యాంపస్, అగ్రహారం.జరగనున్నట్లు తెలియజేసారు.టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ పూర్తి చేసిన వారికి ఎంఎస్.ఎన్.సి. ల లో ఉద్యోగాలకు రికమెండేషన్ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతాదని పేర్కొన్నారు. కోర్సు మెటీరియల్ డైరెక్టర్ ఎం. శ్రీకాంత్ ఎంఎస్. టెక్ సైబర్ సెక్యూరిటీ, జేఎన్టీయూ కాకినాడ వారు అందజేస్తారని పేర్కొన్నారు.మొదటి బ్యాచ్ లో 30 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 25 వతేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను (రెజ్యూమ్) కింద ఇవ్వబడిన మెయిల్ ఐడికి పంపి రిజిస్టర్ చేసుకోవచ్చునని తెలియజేశారు.ruralemploymenthub@gmail.comపూర్తి వివరాలు కావలసినచో ఈ ఫోన్ నంబర్ 9908511257 కు కాల్ చేసి తెలుసుకోవచ్చునని ఈసందర్భంగా పేర్కొన్నారు.

# హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

- పెంచలయ్య కుటుంబానికి 50 లక్షల ఎగ్జ్రేషియా ప్రకటించాలి
- కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాంది అరుణాచలం




ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు

గంజాయి, మత్తుమందులను అడ్డుకుని నెల్లూరులో ప్రజలకు అండగా నిలిచిన కె.పెంచలయ్యను హత్య చేసిన, వారికి అండదండలిచ్చి ప్రోత్సహించిన వారందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలుగా భోరోసా ఇచ్చి ఆదుకోవాలని కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం ఒక ప్రకటన లో డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెల్లూరులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య తన కళారూపాలతో, చైతన్యపరుస్తూ గంజాయి, మత్తుమందులతో కుటుంబాలు నాశనం కారాదని పట్టుదలతో పోలీసులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గంజాయి అంతం చేయాలని చురుకుగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో గంజాయి ముఠా కక్షగట్టి ఆయనను వెంటాడి, వేటాడి అత్యంత దారుణంగా, క్రూరంగా, కన్నబిడ్డల ముందే కత్తులతో నరికి చంపడం రాష్ట్రంలో తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. హంతకులు కత్తులు, రాడ్లు, మారణాయుధాలతో స్వైరవిహారం చేసి, బైక్‌పై వెళ్తున్న అతడిని తరిమి తరిమి చంపడం వెనుక గంజాయి మాఫియా ఉందనేది స్పష్టమని తెలిపారు. కొంతకాలంగా గంజాయి ముఠాను నడుపుతూ వారితో చోరీలు, నేరాలు, గంజాయి, మత్తుమందుల అమ్మకాలు చేయిస్తున్న ఒక మహిళ కారణమని పోలీసులు ఇప్పటికే ప్రకటించారని, ఆమెను తక్షణం అరెస్టు చేయాలని, ఎవరు అధికారంలో ఉంటే వారి అండదండలు ఆమెకు పుష్కలంగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. గంజాయి మీద ఉక్కుపాదం మోపుతున్నట్లు మీరు పదే పదే ప్రకటిస్తూ వచ్చారని, కానీ గంజాయి ముఠా చేసిన ఈ హత్యపై హోంమంత్రిగా కనీసం స్పందించలేదని వివరించారు. మాటమాత్రంగానూ ఖండించలేదని, ఇలా అయితే గంజాయిపై పోరాడే వారికి మీరు ఎలా భరోసా ఇవ్వగలరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ గంజాయి మాఫియాకు బలైన యువకుడి కుటుంబాన్ని సందర్శించి, భరోసా కల్పించాలని కోరారు. పెంచలయ్య భార్య దుర్గకు రూ.50 లక్షల సాయం, ఆరు ఎకరాల భూమి, ఉద్యోగం ఇవ్వాలి. పెంచలయ్యది అత్యంత నిరుపేద దళిత కుటుంబమని, పెంచలయ్య భార్యతో పాటు ఇద్దరు చదువుకుంటున్న పిల్లలున్నారని వివరించారు. ఆ కుటుంబానికి కనీసం రూ.50 లక్షల సహాయం, ఆరు ఎకరాల భూమి, ఒక ఇల్లు శాంక్షన్ చేయాలని కోరారు. ఆయన భార్య దుర్గకు ఉద్యోగం కల్పించాలని, ఇద్దరు పిల్లల చదువుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మద్యం, మత్తు పదార్థాల అక్రమ అమ్మకాల మాఫియాను అరికట్టేందుకు మరింత స్పష్టమైన, సమగ్రమైన చర్యలు చేపట్టాలని ఈ దారుణ ఘటన హెచ్చరిస్తుందని వివరించారు. ఈ మాఫియా ముఠాలు రాష్ట్రంలో ఎక్కడున్నా అధికార యంత్రాంగంతో అంటకాగి రక్షణ పొందుతున్నారని, ఇలాంటి శక్తులను ప్రోత్సహించేవారు. ఏ పార్టీలో ఉన్నా, అధికార యంత్రాంగంలో ఏ స్థానంలో ఉన్నా అలాంటి శక్తులపట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా వలన సత్యవేడు మండలం లోని మండల కేంద్రం లోని కోటమిట్ట. గంగమిట్ట. బీసీ కాలనీ గాంధీ బోమ్మ సెంటర్ మరియు మదనంబేడు పుదుకుప్పం గ్రామ దేవాలయం లో హుండీలో డబ్బులు దేవుడి నగలు దొంగ తనానికి కారణం గంజాయి బేచ్ అన్ని ప్రజలు అనుమానం వేక్తం చేసున్నారు. సత్యవేడు పోలీస్ వారు అప్రమత్తం గా వుండాలన్నారు.

# వరద ఉద్రిక్తత రోడ్డుపై కన్నా కాలవ ఉగ్రరూపం

- పూలతోట సమీపంలో కోట సూళ్లూరుపేట రాకపోకలకు అంతరాయం
- ముందు జాగ్రత్తగా అధికారులు అప్రమత్తం
- రోడ్డుకు అడ్డంగా ముళ్ళకంపలు వేసి కాపలా కాస్తున్న దొరవారిసత్రం యంత్రాంగం
- భారీ వర్షం లో కూడా మండలంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్న అధికారులు బృందం
- పర్యవేక్షణలో ఎల్లవేళలా అందుబాటులో తహసీల్దారు శైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

దిత్వా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు దృష్ట్యా దొరవారిసత్రం మండలంలో అధికార యంత్రాంగం మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఒక బృందంగా ఏర్పడి ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వెంటనే చేరుకొని ప్రజలను అప్రమత్తం చేస్తూ భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందు కలగకుండా ముందుస్థ చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని పూలతోట గ్రామ సమీపంలో కన్నా కాలువ ఉగ్రరూపం దాల్చి కోట సూళ్లూరుపేట రహదారిలో వాహనాలు రాకపోకలు జరగకుండా రోడ్డుపై ప్రమాదకరంగా నీటి ప్రవాహం జరుగుతుంది. విషయం తెలుసుకున్న మండల తాసిల్దార్ సైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్ తమ సిబ్బందిచే ఎప్పటికప్పుడు పరిస్థితి అంచనా వేస్తూ ఒక వీఆర్వో అధ్వర్యంలో ఒక తలారిని అక్కడే కాపలా ఉంచి పరిస్థితిని గంట గంటకు తెలుసుకుంటూ ఉన్నారు. అందులో భాగంగా నీటి ప్రవాహం ప్రమాదాలు సంభవించే విధంగా ప్రవహిస్తుంది అని సమాచారం అందుకని వెంటనే స్పందించిన తాసిల్దార్ శైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్ మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని అధికారి యంత్రాంగం పూలతోట సచివాలయం సిబ్బంది ద్వారా రొడ్డుకు అడ్డుగా ముళ్ళ కంపలు వేసి ఒక అధికారిని కాపలా ఉంచి ఎటువంటి వాహనాలు రాకపోకలు సాగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకుంటున్నారు. పూలతోటలోనే కాకుండా తనియాలి సమీపంలోని కాళంగి నది వంతెన, మండలంలోని అతిపెద్ద చెరువు అయినా వేణంబాకు చెరువును అధికారుల బృందం పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో దొరవారిసత్రం మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ చంద్రశేఖర్, మండల తాసిల్దార్ సైలాకుమారి, ఎస్సై అజయ్ కుమార్, ఎంపీడీవో గోవర్ధన్, వీఆర్వో నాగలాపురం భార్గవ్(అయ్యప్ప), పూలతోట సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది ,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ పలువురికి ఆర్థిక సహాయం




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4లో భాగంగా, ఎఫ్రాయిమ్ గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, దైవ సేవకులు బిషప్ డా.విలియమ్స్ బుధవారం నాడు ప్రజాసేవకే సుడిగాలి పర్యటన చేసి, తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలువురికి సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం క్రిస్టియన్ పేటలో అగ్ని ప్రమాదంలో ఆటో కాలిపోయిన బాధితుడికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గోపాలపురం నియోజకవర్గం వాదాలగుంట గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మల్లిపూడి దుర్గారావు కి మందులు ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు వారి చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందించారు. అదే విధంగా పోలవరం నియోజకవర్గంలో కొయ్యలగూడెం మండలం, అచ్చియపాలెంలో ఒక నిరుపేద గిరిజన కుటుంబానికి నివసించడానికి ఇంటి నిర్మాణాన్ని వారి ట్రస్ట్ ద్వారా చేపట్టారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన కటకంశెట్టి ఆదిత్య కుమార్.



ప్రజాభూమి ప్రతినిధి–మామిడికుదురు

మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామానికి చెందిన కటకంశెట్టి ఆదిత్య కుమార్ (విజ్జిబాబు) వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ వి. గోపాలకృష్ణారావు



ప్రజాభూమి ప్రతినిధి–సఖినేటిపల్లి,

సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ జస్టిస్ .గోపాల కృష్ణ రావు కుటుంబ సమేతముగా దర్శించుకొనియున్నారు. వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతంపలికి , శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదాశిర్వచనం మరియు ప్రసాదం అందించినారు. ఈ కార్యక్రమములో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ పి. విజయ సారధి , రెవెన్యూ , పోలీస్ , కోర్టు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజుని కలిసిన కోనసీమ బిజెపి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు నీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముమ్మిడి వరం నియోజకవర్గ సమస్యలపై అయన కు వివరించడం జరిగింది. ముఖ్యంగా కుండలేశ్వరం రేవు నది స్థానాల విషయమై భక్తులకు చాలా ఇబ్బంది కలుగుచున్నది కావున నది స్థానం చేయుటకు రేవుని అభివృద్ధి చేయవలసిందిగా కోరడమైనది. వీర్రాజుని కలిసిన వారిలో ముమ్మిడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు మట్ట సూరిబాబు ఇళ్ల తాతారావు శీలం కృష్ణ కలిసి విన్నవించడమైనది